ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM



అమెరికాలో బియ్యం కొరత
అల్లాడుతున్న భారతీయులు 5లో

చెరువులో పడిన బస్సు:
17 మంది దుర్మరణం



తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

23-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 173, పేజీలు : 10+4 వెల : 8.00


## తల నరికారు..
# మొండెం వేలాడదీశారు

### మణిపూర్‌లో మరో ఘోరం-ఆలస్యంగా వెలుగు చూసిన విడియో

### గ్రామంలో భారీబందోబస్తు ఉన్నా ఆగని విధ్వంసాలు, గృహ దహనాలు

### రెండు తెగలమధ్య ఇంకా సంకుల సమరం

### మహిళల వివస్త్ర ఘటన కేసులో ఐదో వ్యక్తి అరెస్టు



**ఇంఫాల్,జులై 22:** మణిపూర్‌లో గత మేనెల 4వ తేదీ జరిగిన మహిళల నగ్నపెరేడ్‌కు సంబంధించి ఐదో నిందితుడిని పోలీసులు అరెస్టుచేసారు. 19 ఏళ్లయువకుడిని మరొకడిని ఈ సందర్భంగా అదుపులోకి తీసుకుని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. అంతకుముందు నలుగురిని అరెస్టుచేసిన పోలీసులు తాజాగా శనివారం ఐదోవ్యక్తిని కూడా అరెస్టుచేసారు. వీరిని కోర్టుకు హాజరుపరచగా 11 రోజులు రిమాండ్ విధిం చారు. మేనెలలోనే మరికొన్ని మహిళలపై లైంగిక హింసజరిగినట్లు వెల్లడి అయింది. ముగ్గురు మహిళలను కిడ్నాప్‌చేసి ఇద్దరిని నగ్నంగా ఊరేగించినసంఘటన తర్వాత మణిపూర్ లోని తౌబాల్ జిల్లాలో 45 ఏళ్ల మహిళను కూడా ≫2

బెంగాల్‌లోనూ మణిపూర్ తరహా నగ్న పెరేడ్ 2లో

# రాష్ట్రంలో తగ్గుతున్న పేదరికం

### ● నాలుగేళ్లలో 11.7% నుంచి 7.71%కి తగ్గుదల ● సంక్షేమ పథకాలే అందుకు కారణం
### ● జగనన్న సురక్షకు మంచి స్పందన ● 1,26,06,648 గృహాల సర్వేపూర్తి: సిఎం జగన్



**విజయవాడ, జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో గత నాలుగేళ్లలో పేదరికం శాతం గణనీయంగా తగ్గినట్లు ఏపీ అధికార యంత్రాంగం స్పష్టం చేసింది.ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ అధికార సంస్థ నీతి ఆయోగ్ వెల్లడించింది.నీతి ఆయోగ్ తెలిపిన వివరాలను అనుసరించి అయిదేళ్ల కితం పేదరికం 11.77శాతం ఉంది.ఇప్పుడు 07.71శాతానికి తగ్గింది.అంటే సగానికిపైగా పేదరికం నిర్మూలనం జరిగింది నీతి ఆయోగ్ వివరించింది. సిఎం జగన్ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను పేదరిక నిర్మూలన దిశ లోనే చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆ పథకాలు కార్యచరణలోకి తీసుకుని వచ్చే సందర్భంలో వెల్లడించారు.ట్విటరు ఖాతా ఆధారంగా నీతి ఆయోగ్ సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులను అభినందించారు.ప్రతి వర్గానికి కుటుంబానికి మంచి జరగాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మనంఆశిస్తున్నాం, ఆదిశలో మనం ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఇందుకు నీతి ఆయోగ్ సమాచారాన్ని వెల్లడిస్తుందన్నారు. గత నాలుగేళ్లకు పైగా మనం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షే పథకాల అమలుతో పేద నిర్మూలన సాధ్యమైందన్నారు. ఈ విషయంలో మనం దూరదృష్టితో తీసు కుంటున్న నిర్ణయాలు కారణమన్నారు.మనం సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన ఏ లబ్దిదారునికి సంక్షేమం అందలేదనే మాట రాకూడదనే లక్ష్యంతో గడప, గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుంది.

ప్రజా ప్రతినిధులే నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్తున్నారు.ఇదే సందర్భంలో ప్రజలకు మరింతగా మెరుగైన రీతిలో సంక్షేమాన్ని అందించాలని జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టాం.ఈ కార్యక్రమానికి జగనన్న సురక్షను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.ఈ క్రమంలోనే ఈపథకానికి అనుసరణగా గ్రామ/వార్డు సచివాలయాల దగ్గర ప్రత్యేక జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తూ అవసరమైన ధృవ పత్రాలు అందిస్తున్నామన్నారు.సంక్షేమ పథకాలు అందని వారికి వాటిని అందించేందుకు తీసుకుంటున్న చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమన్నారు. జగనన్న సురక్షతో, ప్రజలకు అవసరమైన పథకాలు,ఉపయుక్తమైన సర్టిఫికేట్లకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు ఈ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1,26,06 648 గృహాలు పూర్తి చేయబడ్డాయన్నారు. ఫలితంగా 71,03,658 ధృవీకరణ పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా పొందారు. సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సచివాలయంలోను ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోంది.

ఈ శిబిరాలు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒకవేదికగా పనిచేస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 15,000 శిబిరాలను నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 12,486 క్యాంపులను విజయవంతంగా నిర్వహించారు.ఒకే రోజు ఈ శిబిరాల ద్వారా 3,71,876 సేవలను అందించిన పరిస్థితి ఉంది.జగనన్న సురక్ష ద్వారా ఇవన్ని మనం సాధిస్తున్న విజయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. జగనన్న ≫2

# 'యువగళం'తో జగన్‌కు చలిజ్వరం

### బాబాయిని చంపి గుండె పోటుగా చిత్రీకరించిన ఘనుడు జగన్

### పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా

### పొదిలి బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



శనివారం పొదిలి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** యువగళం పాదయాత్ర దెబ్బకు సైకో జగన్‌మోహన్‌రెడ్డికి జ్వరం వచ్చిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో దర్శి రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సొంత బాబాయిని హతమార్చి గుండెపోటుగా చిత్రీకరించిన ఘనుడు జగన్ అని విమర్శించారు.బాబాయి ఆత్మ జగ్‌ను వెంటాడుతుందని చెప్పారు. అమ్మను, చెల్లెలను బయటకు నెట్టిన నీచుడు తన గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు.

అప్పుడెప్పుడో 20 సంవతసరాల క్రితం స్నేహితులతో కలిసి స్విమ్మింగ్ పోతే అదేదో తప్పు అయినట్లు జగన్ మాట్లాడుతున్నారన్నారు. స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ చేయకుండా సినిమా చూస్తారా అని వ్యంగంగా విమర్శించారు. నాపై పర్సనల్ ఎటాక్ చేయాలనుకుంటే నేను రెడి. జగన్ నువ్వు రెడీనా అంటూ ఛాలెంజ్ విసిరారు. జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు.నాలుగేళ్లలో కరెంట్ చార్జీలు 9 సార్లు,బస్సు చార్జీలు మూడు సార్లు పెంచి సామాన్యుల నడ్డి విరిచారన్నారు.పెట్రోల్,డీజల్,గ్యాస్ ధరలుసామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. ఇంటి పన్ను,చెత్త పన్ను,వాటర్ బాటల్‌పై పన్ను వేస్తూ ప్రజలను బాదుతున్నాడని విమర్శించారు. రాబోవు రోజుల్లో గాలిపై కూడా పన్ను వేస్తాడని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళకే 6లక్షల పించన్లు తొలగించారన్నారు. భారదేశ చరిత్రలో 100 సంక్షేమ పథకాలను కట్ చేసిన ఘనత సైకో జగన్‌కే దక్కుతుందన్నారు. యువత ఉద్యోగ, ఉపాది అవకా ≫2

## ఆర్టీసి బస్సును ఢీకొన్న లారీ

### కడప-రేణిగుంట జాతీయ రహదారిపై దుర్ఘటన

### నలుగురు దుర్మరణం, 21 మందికి గాయాలు



ప్రమాద దృశ్యం

**రాజంపేట అర్బన్, జులై 22 ప్రభాతవార్త :** కడప - రేణిగుంట జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. ప్రమాదంలో బస్సు ఒకవైపు పూర్తిగా దెబ్బతినగా సిమెంట్ తీసుకెళుతున్న కంటైనర్ జాతీయ రహదారిపై బోల్తాపడడంతో 2 గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడుకు సమీపంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో తిరుపతి ≫2



"నాడు,నేడు","క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకాల ప్రదర్శనలను అభినందిస్తున్న ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

## నాడు, నేడు - క్లీన్ ఆంధ్రకు
# అంతర్జాతీయ ప్రశంసలు

### ఐక్యరాజ్యసమితి పరిధిలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల మెప్పుదల

**విజయవాడ,జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "నాడు,నేడు" కార్యక్రమానికి అంతర్జాతీయ ప్రశంసలు లభించాయి. పురపాలక శాఖ ఆధ్వర్యంలో నాడు,నేడు పరిధిలో జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అద్భుతంగా ఉందని ఐక్యరాజ్యసమితి పరిధిలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యాలయం న్యూయార్క్‌లో జరుగుతున్న హైలెవల్ పొలిటికల్ ఫోరంలో ఐక్యరాజ్యసమితి స్పెషల్ కన్సల్టెటివ్ స్టేటస్ మెంబరు ఉన్నవ షకీన్‌కుమార్ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ≫2



ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద నీరు

## తెరుచుకున్న
# 'ప్రకాశం' గేట్లు

### ఎగువనుంచి భారీగా చేరుతున్న వరద

**విజయవాడ.జులై 22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజ్ ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు క్రమంగా వచ్చి చేరుతుంది. దీంతో 10వరకు బ్యారేజీ గేట్లను ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు.ఆనకట్టకు భారీగా నీరు వస్తోన్నందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్నవానలకు వరద వచ్చి ప్రకాశం బ్యారేజీకి చేరుతుంది.ఈ దశలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇరిగేషన్ అధికారులు ఆనకట్ట గేట్లు కొన్ని ఎత్తివేసారు. బంగాళాఖాతంలో అల్ప పీడన ప్రభావంతో వానలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణ ఉపనదులు పాలేరు, మున్నేరు, వైరా, కట్టలేరులకు భారీగా వరద చేరుతుంది.దీంతో ఆ నీరు కృష్ణానదికి చేరుతుంది. ప్రస్తుతం ఒక మోస్తరుగా వరద నీరు వచ్చి చేరుతుంది. నది తీర ప్రాంతాల వారిని, లోతట్టు ప్రాంత నివాశితులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ≫2

## ఆలయ నిర్వహణలో
# టిటిడి దిక్సూచి

### స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాల తరహాలో తిరుమలలో పారిశుధ్యం

### వారణాసిలో అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తులకు దేవాలయాలు పవిత్రంగా ఉండాలని... చక్కటి పరిశుభ్రత పాటించాలని.. భక్తులకు మంచి దర్శనం వసతులు కల్పించడంపై ఆలయాల నిర్వాహకులు మరింత దృష్టి సారించాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో పారిశుధ్యం నిర్వహణ ప్రపంచంలోనే స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాల తరహాలో ఉందన్నారు. ఆలయ నిర్వహణకు సంబంధించి హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానాలు ప్రపంచానికే దిక్సూచిగా నిలుస్తోందని ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడురోజుల పాటు అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనం శనివారం ప్రారంభమైంది. 30దేశాలకు చెందిన వివిధ హిందూ దేవాలయాల నిర్వాహకులు హాజరైన ఈ సదస్సుకు టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయనిర్వాహకుల ధృడ నిశ్చయం, లక్ష్యం, చిత్తశుద్ధి, భక్తిదేవాలయాల పరిపాలన, అభివృద్ధికి ఖచ్చితంగా ఉపయోగపడతాయని అన్నారు.కోట్లాదిమంది భక్తుల హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చు లక్షలాదిమంది భక్తులకు టిటిడి కల్పిస్తున్న వసతులు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు,ఆలయ నిర్వహణకు సంబంధించిన పాలనా వ్యవస్థపై ఇఒ ధర్మారెడ్డి చేసిన అర్ధగంట సమయం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వాహకుల దృష్టిని ఆకర్షించింది.

**భక్తుల సేవలో ప్రపంచంలోనే టిటిడి మొదటిస్థానం:** దేశవిదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న యాత్రికులకు స్వామిదర్శనం, వసతి, తలనీలాలు, లడ్డూల తయారీ తదితర అంశాల్లో టిటిడి ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తోందన్నారు. సమర్థ నిర్వహణ వల్లనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఆలయం పవిత్రంగా ఉండాలని,భక్తులకు మంచి దర్శనం, చక్కటి వసతి కల్పించాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్య, వైద్యం, అన్నదానం, వేదసంస్కృతి పరిరక్షణ చేపట్టాలన్నారు.

టిటిడి ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని వివరించారు. పురాతన ఆలయాల పునరుద్ధరణకు, మత మార్పి డిలను అరికట్టేందుకు ఎస్సీ,ఎస్టీ, బిసి ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రారంభించామని ఇఒ తెలిపారు. ఇప్పటి వరకు 170 పురాతన ఆలయాల పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందించామని, 300 ఆలయాల నిర్మాణం పూర్తయిందన్నారు. భక్తులు దాదాపు 900 కోట్ల రూపాయలు శ్రీవాణి ట్రస్టుకు విరాళాలందజేశారన్నారు. ఇప్పటివరకు 330కోట్ల రూపాయలు ఖర్చుచేశామని ఇఒ వివరించారు. తిరుపతిలో పద్మావతి చిన్న పిల్లల హృదయాలయం ప్రారంభించి, ఇప్పటివరకు 1,600కుపైగా గుండె శస్త్రచికిత్సలు విజయ వంతంగా నిర్వహించామన్నారు. ≫2


సుదీర్ఘకాలం పనిచేసిన
మూడో సిఎంగా నవీన్ పట్నాయక్ 5లో


## అజారుద్దీన్‌కు
# కోర్టుధిక్కరణ నోటీసులు

### సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ

**హైదరాబాద్, జులై 22 ప్రభాతవార్త :** టీమ్ ఇండియా టెస్ట్ క్రికెట్ మాజీ కెప్టెన్ మహ్మద్ అజహరుద్దిన్‌కు సుప్రీంకోర్టులో శనివారం ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు జారీచేసిన కోర్టు ధిక్కరణ నోటీసులు సవాల్ చేస్తూ అజహరుద్దిన్ దాఖలు చేసిన పిటీషన్ విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఇది కేవలం ధిక్కరణ నోటిసును వ్యతిరేకిస్తూ చేసిన అభ్యర్థన మాత్రమేనని, ఈ దశలో తాము పిటీషన్ విచారణకు స్వీకరించలేమని స్పష్టంచేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే లీగ్ మ్యాచ్‌లో పాల్గొనేందుకు తమను అనుమతించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేన్ 2021లో తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై అప్పట్లో విచారణ జరిపిన న్యాయస్థానం 2021-22 లీగ్ మ్యాచ్‌లకు నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎన్‌డిసిఏ మరో పిటిషన్ దాఖలు చేసింది. హెచ్‌సిఏకు అనుబంధంగా జట్టుగా ఉన్న తమను భవిష్యత్‌లో అన్ని సమావేశాలకు మ్యాచ్‌లకు టోర్నమెంట్‌లకు అనుమతించేలా హెచ్‌సిఏతో పాటు అప్పటి అధ్యక్షుడు అజహరుద్దీన్ బిసిసిఐకి ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించింది. దీనిపై గత ఏడాది విచారణ జరిపిన న్యాయస్థానం నల్లగొండ క్రికెట్ అసో ≫2



శనివారం న్యూఢిల్లీలో రోజ్‌గార్ మేళా కింద అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

# రాష్ట్రంలో తగ్గుతున్న పేదరికం

≫సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు(కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్స్‌క్షన్(భూకొనుగోలు అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధ్రువీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు.సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ పునరుద్ఘాటించారు..ఈ క్యాంపుల ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు..ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష గురించి అవగాహన కల్పిస్తారన్నారు. సచివాలయాల వద్ద క్యాంపుల నిర్వహణకు గ్రామ సచివాలయానికి రూ.15వేల చొప్పున పట్టణ ప్రాంతాల్లో క్యాంపులు జరిగేవార్డు చవివాలయానికి రూ.25వేల చొప్పున కలెక్టర్లు విడుదల చేసారు.ఈ నిధులను గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసిందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చిన విషయాన్ని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ఉద్యోగులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందాలన్నారు.



శనివారం సిమ్లాలో భారీ వర్షాలకు వరద బురదలో చిక్కుకున్న వాహనాలు

# తెలంగాణలో ఆరోగ్య మహిళకు విశేష స్పందన

## 20 వారాల్లో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్

## ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. 20 వారాల్లో రాష్ట్రంలో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలోనే లక్షణాల ఆధారంగా వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గడచిన 20 మంగళవారాల్లో మొత్తం 1,85,492 మంది మహిళలు స్క్రీనింగ్ పూర్తి చేసుకొని సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేయడం జరిగిందన్నారు.

వారానికి సగటు ఓపీ 65 నమోదుకాగా.. క్లినిక్‌కు వచ్చిన 25 శాతం మంది మహిళలకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవం అయిన మార్చి 8న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్స్ ప్రారంభించగా, జూన్ 14 నుంచి మిగతా 9 జిల్లాల్లోని 172 కేంద్రాల్లో ప్రారంభమైంది. మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 272 ఆరోగ్య మహిళా క్లినిక్స్ సేవలందిస్తున్నాయి. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన క్లినిక్స్‌లో పూర్తిగా మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది ఉండి సేవలు అందిస్తారు. 8 రకాల వైద్య పరీక్షలను అందించడం జరుగుతుంది. వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేయడం, వైద్యం అందించడం జరుగుతంది. వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేయడం, వైద్యం అందించడంతోపాటు ఉన్నతస్థాయి వైద్యం అవసరం ఉన్న వారిని సమీపంలోని రిఫెరల్ సెంటర్ అయిన పెద్దాసుపత్రికి తీసుకెళ్లి వైద్యం, సేవలు అందేలా చూస్తున్నారు. మమ్మోగ్రాం, ఆల్ట్రాసౌండ్, కొలనోస్కోపీ, క్రియోథెరపీ, పాప్ స్మీమర్, బయాప్సీ వంటి పరీక్షలు అవసరమైన వారికి చేస్తున్నారు.

మహిళల సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మహిళ క్లినిక్స్ ప్రారంభించామని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్య బారిన పడుతుంటారని అన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకొని ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు చెప్పుకోవడం, ఇష్టం లేక కొందరు వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరు, వ్యయ ప్రయాసలు ఓర్చే పరిస్థితి లేక మరికొందరు ఇబ్బంది పడుతుంటారని అన్నారు.

ఇప్పుడు అలాంటి వారు ఆరోగ్య మహిళా కేంద్రాలలకు వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పొందుతున్నారని మంత్రి తెలిపారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని.. మహిళలందరూ ఆరోగ్య మహిళా క్లినిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు.

# 'ప్రకాశం' గేట్లు

≫అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎక్కడికి అక్కడ వరద ప్రభావంపడే ప్రాంతనివాశితులకు ప్రత్యామ్నయ సహాయకచర్యలను అధికారులు చేపట్టారు. ఇప్పటికైతే పరిస్థితి స్థిరంగా ఉంది.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సామాన్య వానల నుంచి మోస్తరు,భారీ వర్షాలు కురుస్తున్నాయి.విజయవాడతో సహా ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు,ప్రకాశం,ఏలూరు జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. పలు చోట్ల జల్లు వానలే అధికంగా కురుస్తున్నాయి.పలు జిల్లాల్లో అనేక చోట్ల వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షాల వల్ల పంటలకు ఎంతో మేలు జరగుతుందని రైతాంగం భావిస్తోంది.

# నోటీసులు

≫ సియేషన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో 2023 ప్రారంభంలో నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ హైకోర్టులో ధిక్కరణ పిటీషన్ దాఖలుచేసింది. దీంతో ఈ యేడాది ఏప్రిల్‌లో తెలంగాణ హైకోర్టు అజహ రుద్దీన్‌కు కోర్టుధిక్కరణ నోటిసులు జారీచేసింది. దీనిపై జూన్ 23న కోర్టుకు హాజరై తన స్పందన తెలియజేశారు. కోర్టు ఆదేశాలపై తానొక్కడే ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేనని తెలిపారు. సంతృప్తిచెందని హైకోర్టు ఆగస్టు4న మరోసారి కోర్టుకు హాజరు కావాలని నోటిసులుజారీచేసింది.

# అంతర్జాతీయ ప్రశంసలు

≫ప్రభుత్వ మున్సిపల్ శాఖ చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ చెత్త సేకరణ కోసం ఈ ఆటోస్ ఫోటోల ప్రదర్శనను పలువురు సందర్శించి "ఈ ఆటోస్" ద్వారా చెత్త సేకరించడం అందులో తడి చెత్త, పోడి చెత్తను వేరు చేస్తూ సేకరించడాన్ని వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు అభినందించారు. వైఎస్ జగన్మోహన రెడ్డి మహిళల ఉపాధి కోసం ఈ ఆటోలను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఒక్క రుపాయికే పేదలకు ఇల్లు కాన్సెప్ట్ బాగా నచ్చిందన్నారు. పర్మనెంట్ డిప్లమాటిక్ అకాడమిక్ రిప్రజెంటేటివ్ టు ద యునైటెడ్ నేషన్స్ న్యూయార్క్ బిల్ గ్రహం ఈ అంశంపై అభినందనలు తెలుపుతూ ఎపిలో చెత్త సేకరణతో పాటు మహిళలకు ఉపాధి కల్పించడం ఎంతో బాగుందన్నారు.ఈఆటోల విధానానికి జర్మన్ గవర్నమెంట్ కౌన్సిల్ ఫర్ సెస్టైనబుల్ డెవలప్మెంట్ ప్రతినిధులు చెత్త సేకరణ పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు."క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకం వల్ల ప్రజలకు మెరుగైన పరిశుభ్రత వాతావరణాన్ని అందిస్తున్నందుకు అభినందించారు.

# ఢీకొన్న లారీ

≫ నుంచి కడపకు వస్తున్న ఆర్‌టిసి బస్సును తిరుపతి వైపు వెళుతున్న సిమెంట్ లారీ ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే రాజంపేట మండలం వెంకటరాజంపేటకు చెందిన కె.శేషాద్రి శేఖర్ (55), ఓబులవారిపల్లె మండలం చిన్నఓరం పాడుకు చెందిన గుండ్రాళ్ల శ్రీనివాసులు(56), కడపకు చెందిన కమాల్‌బాషా(60), చిట్వేలి మండలం దొగ్గలపాడుకు చెందిన అమర్‌నాథ్‌లు మరణించారు. అమర్‌నాథ్ తీవ్ర గాయాలకు గురి కావడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు.

మృతదేహాలను రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అనంతరం సీరియస్‌గా ఉన్న వారిని కడప రిమ్స్, తిరుపతి రుయాకు తరలిం చినట్లు రాజంపేట అర్బన్ ఎస్ఐలు వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు తెలిపారు.

# టిటిడి దిక్సూచి

≫ **గొప్ప ధార్మికసంస్థ టిటిడి:**
టిటిడి ఆధ్వర్యంలో 71 ఆలయాలు, 11ట్రస్టులు, 14 ఆస్పత్రులు, 35 విద్యాసంస్థలు, 9 వేద పాఠశాలలు, నాలుగుగోశాలలు, 300 కల్యాణ మండపాలు ,10 ధార్మికసంస్థలు, నాలుగుభాషల్లో ఎస్వీబిసి, అనాథ పిల్లలకోసం బాలమందిరం, రెండు మ్యూజియంలు ఉన్నాయన్నారు. 2000లో శ్రీవారి సేవ ప్రారంభించారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగత్,సమ్మేళనం ఛైర్మన్ ప్రసాద్ మినేష్‌లాడ్, టెంపుల్స్ కనెక్ట్ వ్యవస్థాపకుడు గిరీష్‌కులకర్ణి, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి,ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

చివరగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగత్ కూడా శ్రీవాణి ట్రస్టు నిర్వహణపై టిటిడి ఇఒ ధర్మారెడ్డిని అభినందించారు.

# బెంగాల్‌లోను మణిపూర్ తరహా నగ్న పెరేడ్

**కోల్‌కత్తా, జులై 22:** మణిపూర్ తరహాలోనే ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి చెప్పులతో కొడుతున్న విడియో ఇపుడు బెంగాల్‌ను కుదిపేస్తోంది. ఈ విడియో బిజెపి ఐటిసెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ ట్వీట్‌చేస్తూ ప్రభుత్వంపై విమర్శలుచేసారు. అయితే అధికార టిఎంసి ప్రభుత్వం తిప్పికొట్టింది. ప్రజల దృష్టి మరల్చేందుకే బిజెపి కొత్త నాటకానికి తెరతీసిందని ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లో హింస కొనసాగుతోందని,మాల్దాలో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి దారుణంగా హింసించారని ఆరోపించారు. అక్కడే ఉన్న పోలీసులు చేష్టలుడిగి చూసారే తప్ప కనీసం అడ్డుకోలేదు. జులై 19న ఈ ఘటన జరిగిందని అమిత్ మాలవీయ ట్వీట్‌చేసారు. ఈ ఘటన తన రాష్ట్రంలో జరిగింది కాబట్టే మమతా బెనర్జీ స్పందించలేదని అన్నారు.అమిత్ మాలవీయ ఆరోపణలను రాష్ట్ర మంత్రి శశి పంజా ఖండించారు. మార్కెట్‌లో దొంగతనంచేసారన్న ఆరోపణలపై ఇద్దరుమహిళలపై స్థానికులు దాడిచేసారని చెప్పారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకోవడంతో వారు అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. బిజెపి కావాలనే ఈఘటనపై రాజకీయం చేస్తోందన్నారు. మాల్దాలోని బమన్‌గోలా మార్కెట్‌లో ఈఘటన చోటుచేసుకుంది. దొంగతనంచేసారన్న సాకుతో వారిపై ఈ దాడిజరిగిందని తెలిపారు. ఈఘటనను సుమోటోగా స్వీకరించి దర్యాప్తుచేస్తున్నామని ఈకేసులో ఇప్పటికే ఐదుగురినిఅదుపులోకి తీసుకున్నామనిచెప్పారు. దర్యాప్తుజరుగుతోందని త్వరలో అన్ని అంశాలు వెల్లడిస్తామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆధిర్‌రంజన్‌చౌదరి తీవ్రంగా ఖండాఇంచారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన బిజెపి అభ్యర్థినిని సైతం మణిపూర్‌తరహాలో దుస్తులు విప్పి ఊరేగించారంటూ బిజెపి ఎంపి లాకెట్‌ఛటర్జీ మీడియా మీట్‌లో కన్నీటిపర్యంతం అయ్యారు. ఆమరుసటిరోజే బెంగాల్‌లో ఈసంఘటన జరిగింది.

# మొండెం వేలాడదీశారు

≫వివస్త్రనుచేసి సజీవదహనంచేసినట్లు తేలింది. సోషల్‌మీడియాలో కాలిపోయిన మహిళ మృతదేహం వైరల్ అయింది. మే3వ తేదీనుంచి హింస బయలుదేరిన తర్వాత భారీ ఎత్తున మహిళలపై హింసజరిగినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన నిందితుల్లోప్రధాన నిందితుడుగా భావిస్తున్న దుండగుడి ఇంటిని స్థానికులు దగ్ధంచేసారు.గుజరాత్, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాల్లో మహిళా సంఘాలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలునిర్వహించాయి. ఇదిలా ఉంటే మణిపూర్‌లోనే మరొక వ్యక్తి తలను నరికి మొండెంను వెదరుతో చేసిన కంచెకు వేలాడదీసిన విడియో వెలుగులోకి వచ్చింది. దీనితో ఆప్రాంత స్థానికులు కోపోద్రిక్తులయి ప్రత్యర్థుల ఇళ్లను తగులబెట్టారు. భారీ ఎత్తున పోలీసు బలగాలున్నప్పటికీ తెగలమధ్య నలుగుతున్న వైరం ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. ప్రతిపక్ష నాయకుడు రాజ్యసభ సభ్యుడు కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్ మాట్లాడుతూ మణిపూర్‌ముఖ్యమంత్రిని తొలగించి రాష్ట్రపతి పాలన విధించడం ఒక్కటే మార్గమని వెల్లడించారు. కేరళ సిఎం పినరయి విజయన్ మాట్లాడుతూ మతశక్తుల విద్వేషపూరిత చర్యలే ఈ ఘాతుకానికి తెగబడుతున్నాయని ఆరోపించారు. మణిపూర్‌లో క్రైస్తవులే దాడులకు లోనవుతున్నారని, వారంతా ఇపుడు భయంతో ఇతరప్రాంతాలకు వలసపోతున్నారని పేర్కొన్నారు.

# 'యువగళం'తో జగన్‌కు చలిజ్వరం

≫శాలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కల్తీ విత్తనాలు, పురుగు మందులు,ఎరువుల వల్ల రైతులు ఏటా నష్ట పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజల కన్నీరు తుడిచే భాధ్యత తెలుగుదేశం తీసుకుందన్నారు.మార్కాపురం మాజీ ఎమ్మెల్యే తన ఆరోగ్యం బాగా లేకున్నా మొక్కవోని దీక్షతో యువగళం పాదయాత్రను జయప్రదం చేశారని కొనియాడారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1500 కోట్లతో నారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యే అయిన కేపి నాగార్జునరెడ్డి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తెచ్చేందు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలుగొండ ప్రాజక్టును పూర్తి చేసి త్రాగు,సాగు నీటి వసతి కల్పిస్తామని హామీనిచ్చారు.

**నయ్యుం గ్యాంగ్ లీడర్ ఎమ్మెల్యే కేపి...**

మార్కాపురంలో దొంగలు పడ్డారని,ఆ దొంగల గ్యాంగ్ పేరు చోటా నయూం గ్యాంగ్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.ఛోటా నయుం గ్యాంగ్ హెడ్ మార్కాపురం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డని తమ్ముడు క్రిష్ణమోహన్‌రెడ్డి,మామ ఉడుముల శ్రీనివాసరెడ్డి,బావమర్ధి ఉడుముల అశోక్‌రెడ్డి, పాండురంగారెడ్డిలు గ్యాంగ్ సభ్యులని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్ రాష్ట్రంలోనే అతి పెద్ద భూకుంభకోణానికి పాల్పడిందన్నారు.

మార్కాపురం మెడికల్ కాలేజి చుట్టు ప్రక్కల 378 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేశారన్నారు.దాని విలువ అక్షరాల 800 కోట్లని చెప్పారు.ఈ స్కామ్‌లో జగన్‌కు కూడా వాటా ఉందన్నారు.మెడికల్ కాలేజి అక్కడే వస్తుందని ముందు చోటా నయూం గ్యాంకు ఎలా ఈకైందని ప్రశ్నించారు.దీంతో పాటు రామచంరదాపురంలో 5 ఎకరాలు,పెద్ద యాచవరంలో 45 ఎకరాలు, రాజు పాలెంలో 6 ఎకరాలు, మార్కాపురం పట్టణంలో 11 ఎకరాలు, చింతకుంటలో 105 ఎకరాలు,గజ్జలకొండలో 19 ఎకరాల భూమిని ఈ గ్యాంగ్ కొట్టేసిందన్నారు.ఆఖరికి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన భూమిని కాజేశారని విమర్శించారు. మార్కాపురంలో ప్రజలు, వ్యాపారులు జిఎస్టీతో పాటు కుందురు,ఉడుముల ట్యాక్స్ కట్టాలని పేర్కొన్నారు. పొదిలిలో చర్చికి సంబంధించిన స్థలంలో ఉడుముల శ్రీనివాసరెడ్డి ఏకంగా ఆసుపత్రి కట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ జరిపించి ఆ భూమిని పేదలకు పంచుతామని లోకేష్ ప్రకటించారు.

## వారం - వర్జ్యం

**23-7-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పంచమి ఉ.07-32; ఉత్తర సా.04-42
వర్జ్యం తె.01-44 ల 03-27
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు అధికం.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. సహనం అవసరం.

**సింహం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**తుల:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**మకరం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**మీనం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. అకారణంగా ఆందోళన చెందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/07/23

**DAY - SINGAM SERIES Dr No:196**
1st Prize Rs.100000/- 984152
2nd Prize Rs.7000/- 22462
3rd Prize Rs.3500/-
01519 43217 52165 59764 59820
76590 79812 83627 90288 91064
4th Prize Rs.200/-
1931 3056 3153 3994 4037 4428 6767
8249 8701 9445
5th Prize Rs.100/-
2171 3461 3505 3761 5645 6945 7424
7850 8285 9827
6th Prize Rs.50/-
0199 1802 2503 3884 6001 7225 8303
0239 1820 2545 3944 6284 7307 8440
0395 1872 2660 4076 6323 7339 8523
0452 1892 2718 4113 6569 7366 9037
0486 1985 2723 4182 6594 7396 9072
0520 2077 3168 4267 6634 7463 9083
0727 2104 3199 4268 6747 7580 9102
1026 2108 3236 4307 6760 7641 9431
1027 2119 3286 4529 6765 7696 9900
1050 2164 3317 4574 6832 7720 9972
1286 2193 3350 4724 6843 7998
1479 2277 3533 5267 7018 8004
1511 2308 3735 5579 7142 8142
1658 2329 3762 5949 7158 8194
1704 2366 3786 5953 7182 8273

**DAY - KUIL SERIES Dr No:196**
1st Prize Rs.100000/- 445399
2nd Prize Rs.7000/- 54593
3rd Prize Rs.3500/-
00527 05148 07346 44594 45466
50892 53234 62743 82853 95852
4th Prize Rs.200/-
1397 2000 2421 3571 4021 4363 6600
7241 8763 9997
5th Prize Rs.100/-
1390 1973 2946 3620 6380 7840 8124
8917 9214 9809
6th Prize Rs.50/-
0112 0853 1964 3847 5662 7177 9048
0136 0870 2070 3916 5748 7270 9073
0143 0983 2236 3997 5822 7400 9158
0220 1188 2291 4074 6289 7639 9186
0346 1231 2543 4142 6424 7660 9248
0360 1264 2977 4573 6425 7791 9400
0395 1382 3053 4609 6519 7964 9529
0421 1452 3265 4796 6583 8002 9860
0477 1557 3287 4811 6603 8029 9865
0482 1599 3417 4951 6739 8152 9885
0553 1714 3427 5060 6817 8186
0581 1718 3442 5313 6989 8454
0591 1802 3483 5368 7042 8843
0685 1803 3561 5556 7062 8897
0728 1805 3636 5605 7095 9047

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/07/23

**DAY - ROSA SERIES Dr No:196**
1st Prize Rs.100000/- 815285
2nd Prize Rs.7000/- 71540
3rd Prize Rs.3500/-
05689 16824 19353 21367 41857
52265 57650 85250 90456 94101
4th Prize Rs.200/-
0325 0783 2424 5736 6020 6977 7549
7713 8206 8543
5th Prize Rs.100/-
2862 3436 4678 4894 5014 5157 5670
7832 7880 9602
6th Prize Rs.50/-
0037 1145 2961 4033 5489 7308 9155
0342 1294 3003 4168 5577 7396 9289
0410 1305 3038 4196 5767 7747 9442
0584 1374 3140 4359 5846 7922 9495
0741 1487 3176 4539 5991 8021 9580
0749 1595 3477 4673 6542 8085 9721
0758 1879 3492 4689 6554 8368 9838
0788 2059 3699 4751 6555 8392 9875
0948 2075 3703 4852 6691 8402 9910
1000 2282 3754 4914 6743 8429 9962
1035 2386 3819 4983 6763 8516
1042 2583 3835 4992 6780 8631
1090 2585 3858 5228 6899 8797
1116 2656 3910 5256 6939 8923
1127 2681 3991 5354 6940 8971

**DAY - DEAR SERIES Dr No:196**
1st Prize Rs.100000/- 132427
2nd Prize Rs.7000/- 18258
3rd Prize Rs.3500/-
07006 15286 16980 20014 23738
45078 49155 78596 84650 89312
4th Prize Rs.200/-
0865 1539 1693 2677 3579 4849 4975
6229 8569 9824
5th Prize Rs.100/-
0627 2393 2527 2687 3180 3248 4357
5514 8048 8936
6th Prize Rs.50/-
0092 2523 4064 5328 6291 7486 8960
0150 2706 4084 5358 6473 7726 9002
0203 2770 4398 5360 6585 7946 9055
0284 2839 4406 5476 6594 7985 9385
0313 3100 4781 5544 6600 8036 9444
0347 3205 4909 5570 6612 8119 9492
0395 3235 4921 5599 6774 8165 9627
0416 3310 4931 5695 6775 8289 9703
1373 3335 4987 5755 6981 8318 9761
1543 3388 5015 5811 7022 8511 9856
1821 3425 5032 5838 7043 8635
1924 3458 5038 5857 7109 8663
2110 3485 5053 6134 7235 8807
2263 3510 5163 6243 7295 8892
2508 3897 5214 6262 7425 8946

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/07/23

**DAY - THANGAM SERIES Dr No:196**
1st Prize Rs.100000/- 582256
2nd Prize Rs.7000/- 92974
3rd Prize Rs.3500/-
20632 23934 48431 49621 62180
62730 64909 65562 67256 82085
4th Prize Rs.200/-
0931 1823 2302 2787 4651 4683 4859
8576 9082 9371
5th Prize Rs.100/-
1419 2612 3904 4036 4721 5034 5769
6693 7391 8419
6th Prize Rs.50/-
0046 1837 3617 5285 6198 7911 9010
0270 2010 3639 5300 6221 7981 9034
0403 2018 3742 5319 6383 8050 9100
0496 2161 3922 5329 7028 8074 9222
0527 2402 4092 5331 7036 8191 9249
0604 2466 4169 5358 7265 8253 9341
0731 2674 4188 5417 7274 8336 9375
0774 2733 4296 5688 7293 8380 9377
0791 2735 4331 5689 7330 8659 9683
1032 2800 4384 5751 7408 8716 9903
1202 2935 4396 5871 7477 8732
1382 3007 4489 5944 7494 8891
1391 3187 5010 6151 7528 8951
1713 3313 5036 6165 7835 8986
1821 3337 5220 6181 7854 8993

**DAY - VAIRAM SERIES Dr No:55**
1st Prize Rs.50000/- 356214
2nd Prize Rs.7000/- 90961
3rd Prize Rs.3500/-
01419 10820 15899 21821 45180
47816 50991 67745 73664 94389
4th Prize Rs.200/-
0430 2186 2680 3585 3751 3807 3854
4262 6399 9341
5th Prize Rs.100/-
0120 1341 1943 3072 3486 3583 3592
4302 7381 8457
6th Prize Rs.50/-
0047 1785 2814 4168 6030 6998 8658
0370 1798 2846 4486 6056 7075 8675
0394 1811 2893 4611 6228 7081 8831
0472 1864 3061 4672 6307 7245 8975
0585 1865 3122 4826 6367 7357 9239
0780 1912 3152 5029 6376 7459 9240
0996 2053 3182 5110 6426 7466 9508
1111 2212 3358 5197 6445 7502 9636
1125 2259 3446 5384 6600 7511 9775
1128 2355 3532 5565 6740 7636 9908
1379 2358 3620 5737 6763 8056
1383 2415 3801 5740 6883 8084
1550 2418 3815 5838 6919 8314
1552 2627 3887 5958 6920 8368
1696 2634 4038 6029 6966 8502

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/07/23

**DAY - NALLANERAM SERIES Dr No:196**
1st Prize Rs.50000/- 999183
2nd Prize Rs.7000/- 36515
3rd Prize Rs.3500/-
18155 30372 35532 58505 72077
74984 84483 90004 90641 93939
4th Prize Rs.200/-
2128 3443 3668 3779 3832 6100 6666
6989 7094 8823
5th Prize Rs.100/-
0508 0900 1000 1349 2202 2716 3203
3487 6902 7407
6th Prize Rs.50/-
0064 1217 3177 4309 5814 7199 9178
0149 1374 3280 4329 5830 7341 9244
0177 1455 3360 4330 5862 7564 9277
0187 1569 3467 4551 6510 7830 9286
0307 1585 3598 4661 6533 7919 9326
0356 1715 3726 4688 6606 7925 9342
0390 1787 3778 4732 6608 8331 9512
0428 1826 3871 4769 6636 8353 9613
0562 1847 3894 5067 6652 8367 9916
0738 2097 3944 5167 6661 8403 9997
0754 2196 4181 5268 6774 8640
0836 2506 4189 5306 6987 8646
0879 2518 4254 5347 7050 9069
1068 2773 4295 5676 7123 9089
1211 2929 4308 5749 7145 9124

**DAY - MANI SERIES Dr No:55**
1st Prize Rs.50000/- 781977
2nd Prize Rs.7000/- 96900
3rd Prize Rs.3500/-
04195 18877 19345 34010 51991
55975 60890 70489 86609 96687
4th Prize Rs.200/-
0471 2649 2959 3125 4268 4310 4830
5007 5779 7613
5th Prize Rs.100/-
1334 1764 2008 2414 3909 5627 7067
8229 9712 9908
6th Prize Rs.50/-
0020 1716 3668 5106 6335 7717 8779
0276 1737 3735 5151 6357 7735 9320
0282 1768 3819 5174 6556 7845 9478
0291 1933 3832 5232 6831 7856 9543
0699 2112 3846 5241 7019 7931 9598
0749 2194 3897 5295 7124 8057 9650
0811 2638 3984 5652 7405 8090 9790
0875 2821 4013 5764 7437 8182 9836
1031 2879 4204 5784 7486 8203 9862
1089 2971 4308 5789 7495 8357 9922
1149 3072 4462 5920 7498 8360
1347 3227 4546 6039 7595 8490
1437 3382 4721 6041 7626 8643
1602 3469 4825 6086 7695 8705
1678 3517 4902 6328 7700 8741

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/07/23

**DAY - KUMARAN SERIES Dr No:196**
1st Prize Rs.50000/- 237435
2nd Prize Rs.7000/- 26594
3rd Prize Rs.3500/-
02218 16642 19857 25283 29701
46859 50444 51067 52003 82748
4th Prize Rs.200/-
0633 2036 3136 3152 3498 4292 5050
8529 8679 9429
5th Prize Rs.100/-
0170 1227 2859 4238 5828 5873 6412
7163 8257 8907
6th Prize Rs.50/-
0185 1758 2983 4327 6352 7433 8943
0214 1957 2996 4419 6356 7570 8952
0258 2033 3195 4621 6410 7632 9156
0276 2064 3287 4738 6718 7660 9158
0358 2074 3462 4775 6730 7667 9185
0576 2120 3500 4817 6756 7856 9222
0641 2227 3544 5018 6863 7861 9314
0648 2293 3583 5038 6949 7896 9431
0652 2318 3732 5230 7135 7958 9698
0766 2363 3747 5343 7154 8028 9788
0781 2428 3777 5613 7274 8118
0938 2477 3894 5618 7297 8296
1034 2506 3945 5950 7304 8448
1098 2806 4142 6000 7345 8694
1579 2964 4242 6325 7366 8915

**DAY - VISHNU SERIES Dr No:196**
1st Prize Rs.50000/- 945594
2nd Prize Rs.7000/- 57215
3rd Prize Rs.3500/-
13658 30441 32286 34262 36730
45077 68706 74398 87552 93406
4th Prize Rs.200/-
2100 2222 2904 3488 4121 4729 6022
7181 8687 8724
5th Prize Rs.100/-
0034 0116 0337 1822 3424 4127 6797
7099 7405 9143
6th Prize Rs.50/-
0013 2304 3263 4769 6056 8073 9182
0093 2346 3472 4785 6255 8126 9231
0505 2375 3492 4792 6334 8258 9239
0592 2406 3532 4795 6387 8265 9343
0865 2451 3567 5219 6396 8390 9484
0902 2468 3673 5230 6498 8448 9519
0972 2483 3685 5236 6751 8601 9590
1203 2510 3770 5271 6904 8608 9728
1260 2554 3989 5294 7251 8624 9742
1490 2665 4049 5533 7366 8649 9879
1639 2674 4065 5563 7427 8760
1643 2797 4228 5643 7729 8791
1756 2810 4297 5826 7892 8912
1772 3155 4319 5899 7928 9134
2011 3224 4737 5976 7939 9153

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/07/23

**SWARNALAXMI SERIES Dr No:196**
1st Prize Rs.50000/- 816340
2nd Prize Rs.7000/- 38944
3rd Prize Rs.3500/-
16979 27414 38640 49807 51805
62433 62691 73239 84585 95707
4th Prize Rs.200/-
1030 2640 2923 5292 6991 7048 7405
7521 9189 9663
5th Prize Rs.100/-
0687 3118 3247 3517 3897 4161 6046
6723 6814 7283
6th Prize Rs.50/-
0044 1192 2730 4406 5398 6642 8794
0095 1242 2775 4464 5402 6748 8869
0221 1450 2794 4493 5428 6752 8904
0250 1609 2857 4511 5460 6822 9002
0327 1844 3082 4651 5761 7389 9064
0361 1880 3157 4935 6084 7399 9256
0448 1906 3178 5035 6180 7431 9406
0557 1971 3321 5045 6294 7483 9768
0570 2000 3644 5058 6295 7520 9808
0647 2045 3689 5110 6345 7708 9875
0760 2153 3781 5116 6366 8071
0851 2347 3865 5195 6405 8200
0890 2427 3881 5262 6538 8368
0984 2449 4188 5265 6596 8571
1121 2633 4221 5396 6612 8594

**DAY - LION SERIES Dr No:55**
1st Prize Rs.50000/- 126823
2nd Prize Rs.7000/- 59969
3rd Prize Rs.3500/-
15216 26227 37476 37872 48688
59351 61615 72493 83120 94558
4th Prize Rs.200/-
0591 0849 0950 2622 4298 5616 6025
6475 9148 9647
5th Prize Rs.100/-
0713 1058 1698 1792 5643 6601 7501
8275 9671 9979
6th Prize Rs.50/-
0059 1479 3061 4645 6325 7278 8784
0174 1493 3099 4759 6350 7664 9121
0247 1503 3131 4876 6359 7716 9290
0314 1540 3248 4986 6483 7756 9407
0328 1707 3502 5006 6499 7808 9536
0415 1757 3507 5075 6503 8143 9576
0486 1930 3599 5283 6508 8330 9680
0497 2287 3609 5527 6512 8361 9751
0538 2296 3668 5553 6543 8387 9757
0776 2306 3767 5634 6636 8430 9996
0814 2308 3900 5683 6693 8455
1041 2329 3940 5763 6729 8501
1140 2332 3983 5884 6802 8512
1337 2404 4436 5946 6819 8541
1423 2423 4557 6306 6841 8565

# కలియుగ దైవానికి శ్రీకాళహస్తి కూరగాయలు

## గోఆధారిత వ్యవసాయం



పూడి గ్రామంలో గోఆధారిత వ్యవసాయంతో పండించిన సొరకాయలు

**తొట్టంబేడు, జులై 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిదివ్యక్షేత్రం వ్యవసాయ క్షేత్రంగా రాణిస్తుంది. ఈ నేపథ్యంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి ఇక్కడ జీవనది స్వర్ణ ముఖి తీరాన గోఆధారితంగా పండించిన కూరగాయలను అందిస్తున్నారు. మూడేళ్లుగా శ్రీకాళహస్తికి సమీపంలోని పూడి గ్రామంలో ఇద్దరు రైతులు జలంగంభాస్కర్‌నాయుడు, జలగంశ్యాంలు తమకున్న 30ఎకరాల్లో పండించిన సొరకాయలు, గుమ్మడి, దోస తదితరులు గోఆధారిత వ్యవసాయం సాగిస్తూ సొరకాయ, దోసకాయ, గుమ్మడికాయలను పండిస్తున్నారు. అయితే వారు పండించిన పంట లను స్థానికంగా విక్రయించుకుంటున్నారు. గో ఆధారిత ఎరువులతో పండించిన పంటలు రుచికరంగా ఉంటున్నాయని బాగా గిరాకి ఉంది.

**కలియుగ దేవుని భక్తులకు కూరగాయలు:**
శ్రీకాళహస్తికి సమీపంలోని తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో పండిస్తున్న గోఆధారిత కూరగా యలను మొదటి సారి తిరుమలేశుని దర్శనానికి వచ్చే భక్తులకు అందిస్తున్న ఉచిత భోజనంలో అందించనున్నారు. తిరుమలేశుని సన్నిధిలో నిర్వ హిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఉపయోగించే కూరగాయలను ప్రస్తుతం సుమారు 300 కిలో మీటర్ల దూరంలోని చెన్నై పరిసరాల్లోంచి తెప్పి స్తున్నారు. ఈ సందర్భంగా 'గోఆధారిత కూరగా యలను పండిస్తున్న'ఇద్దరు రైతులు జలగం భాస్కర్‌నాయుడు, జలగంశ్యాంలు వారి పొలంలో గో ఆధారిత మార్గంలో పండించేందుకు టిటిడి నిర్వాహకులు ఇఓ ధర్మారెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ వైవి సుబ్బారెడ్డిలు చర్చించారు. నెలకు పది టన్నుల కూరగాయలు సరఫరా చేయాలని కోరారు. అందుకు దాతలు సహకరిస్తారని వివరించారు. ఈ నేపథ్యంలో పూడి గ్రామ రైతులు అంగీకరించారు. 30ఎకరాలలో దోస,గుమ్మడి,సొర కాయలను పండించారు.

**మొదటి పంట సమర్పణ:**
టిటిడితో చేసుకున్న ఒప్పందం మేరకు 'గోఆధారిత పంటగా' పండించిన కూరగాయలను రైతులు మొదటి సారి శనివారం వెంకటేశ్వరస్వామికి ఇష్టమైన రోజు తరలించారు. ప్రస్తుతం వాడుతున్న కూరగాయలు ఎరువులు, మందులతో పండించి నవి. కానీ పూడిరైతులు గోఆధారితంతో పండిం చారు. ఇందులోఎలాంటి విషపదార్థాల్లేవు. రాబోవు రోజుల్లో తిరుమలేశుని భక్తులకు అందిస్తున్న భోజనంలో గో ఆదారిత పంటలనే ఉపయోగించా లని ఇందుకు రైతులను ప్రోత్సహించుటకు ప్రణా ళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు సమాచారం. ఇక రైతులకుకూడా వరి,వేరుశెనగ పంటలు పండించి పొందే లాభంకన్నా ఎక్కువగానే వస్తుం దని తెలిసింది. ఈసందర్భంగా రైతులు మాట్లా డుతూ తొలిసారిగా పండించిన కూరగాయాలను దేవదేవుడైన వెంకటేశ్వరునికి పంపిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ రైతులను పలువురు అభినందించారు.

---

### అభివృద్ధిని చూసే తెలంగాణ ప్రజలు
## బిఆర్ఎస్‌కు ఓటేస్తారు
### తెలంగాణ ఎమ్మెల్యే చంద్రపటేల్

**తిరుమల, జులై 22 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు బిఆర్ఎస్‌కు ఓట్లేస్తారని ఎమ్మెల్యే చంద్రపటేల్ తెలిపారు. తెలంగాణా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చా మన్నారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు.

---

### శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి
## జస్టిస్ శ్యామ్‌సుందర్



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. టిటిడి అధికా రులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

---

### అభివృద్ధి పనుల వేగవంతానికి
### అన్ని నియోజకవర్గాల్లో
## సమీక్షలు
### ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు




**విజయనగరం, జులై 22 ప్రభాతవార :** రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అన్ని నియోజకవర్గాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తు న్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవేంతం చేసేందుకు, ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నియోజకవర్గాలపై సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో విజయనగరం నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతున్నా మని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజలు ముంగిటలోకే పాలన అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా ఎమ్మెల్యేల ద్వారా సమస్యలు తెలుసుకుని, వాటిని జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడు తున్నామని తెలిపారు.

---

# శనీశ్వరుని అభిషేకాలతో కిక్కిరిసిన ఆలయం

## ప్రత్యేక అలంకరణలో అభయవెంకటేశ్వరస్వామి



**శ్రీకాళహస్తి, జులై 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆల యంలో ఎటు చూసినా భక్తుల శివనామ స్మరణతో పునీతమైంది. అంతేకాకశనివారం కావటంతో శనీశ్వరుని ఆలయంవద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంక టేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేసారు. శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరా లయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళకళ లాడింది. ఆలయాధి కారులు అందించిన సమాచారం మేరకు శనీశ్వరాభిషేకాలు 89 జరిగినట్లు సమాచారం. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 63 మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 20, రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు జరిగినట్లు ఆలయాధికారులు తెలిపారు. నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి పూజలకు, అభిషేకాలకు విశేష స్పందన వస్తుండగా ఇక్కడకువ స్తున్న భక్తులు దళారుల చేత మోసపోతున్నారు. కార్‌పార్కింగ్ వద్దనే విచ్చల విడిగా వ్యాపారం సాగుతుంది, గేట్ల వద్ద నే దళారులు దోచుకుంటుంటే పట్టించుకునే దిక్కులేదు. ఓ వైపు దళారులు మరో వైపు లాడ్జిల యజమానులు 'ప్యాకేజిలు' ఖరారుచేసుకొని దోచుకుంటుంటే 'మనోడేకదా'అనే విధంగా పాలకులు మారారు. సుమారు ఏడాదిగా శ్రీకాళహస్తీశ్వరాలయం ఇన్‌చార్జి ఇఓ పాలనలో సాగుతుంటే పాలకులు పట్టించుకోవటం లేదంటే ఇందులో ఆంతర్యమేమిటో ముక్కంటీశునికే ఎరుక.

దక్షిణ భారత దేశంలో ఎక్కడా శనీశ్వరునికి విగ్రహం లేదు. కానీ శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శనీశ్వరునికి విగ్రహంఉంది. ఇక్కడ ప్రతి శనివారం శనీశ్వరునికి షోడషాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి శనీశ్వరునికి షోడషాభిషేకాలు జరిపారు. ముఖ్యంగా తైలాభిషేకంను భక్తులు విశేషంగా నిర్వహించుకుంటున్నారు. కాగా ఇక్కడ వెలసిన అభయవెంకటేశ్వరుని ప్రాభవం పెరుగుతుంది. ఇక్కడ పూజారులు నిర్వహిస్తున్న ప్రత్యేక ఆలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. అయితే ఇక్కడ అభిషేకాల సందర్భంగా భక్తులుకూర్చొని తిలకించటానికి తగినంత స్థలం లేదు. ఆలయాధికారులు ఈ అసౌకర్యాన్ని గుర్తించి ప్రత్యామ్నాయం చేపట్టాల్సి ఉంది.

---

# జిల్లా అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

## వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖామంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

**రాయచోటి, జులై 22 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని స్పందన హాలులో శనివారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవ సాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా సమక్షా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదట గత సమావేశంలో వివిధ అంశాల్లో పేర్కొన్న సమస్యలపై శాఖాపరంగా తీసుకొన్న చర్యలు, గృహ నిర్మాణం, నాడు నేడు, ఐసిడిఎస్, వ్యవసాయ అనుబంధశాఖలు, వైద్యఆరోగ్యం, ఆరోగ్యశ్రీ, ఎడ్యుకేషన్, పంచాయ తీరాజ్ గ్రామీణ అభివృద్ధిలో భాగంగా జగనన్న శాశ్వత భూ రక్షా పథకం, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించనున్నారు.

**సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేద్దాం :**
జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ప్రారంభంలో కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో 2022 మే మరియు నవంబరు మాసంలో రెండు సార్లు జిల్లా సమీక్షా సమావేశాలు జరిగాయని, ప్రస్తుతం ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన మూడవ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరుగుతోందన్నారు. జిల్లాలో ఎంపితో పాటు అందరూ శాసనసభ్యులు, ఎమ్మె ల్సీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్ అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సమావేశంలో ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తీసుకున్న చర్యలు కార్యా చరణ నివేదికను సభ్యులకు అందజేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో అందరం కృషి చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి



శనివారం రాయచోటిలో జరిగిన సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత, ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయ కర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పి. ద్వారకానాథ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మేడా మల్లిఖార్జున రెడ్డి, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, భాస్కర్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

---

# రూ.28 కోట్లు విలువైన కాఫీ పిక్కలు కొనుగోలు

## జిసిసి ఛైర్మన్ శోభ స్వాతిరాణి



జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ శోభస్వాతిరాణి

**రాజవొమ్మంగి, జులై 22, ప్రభాతవార్త:** ఈఏడాది జిసిసి ద్వారా రూ.28 కోట్లు విలువైన వెయ్యి టన్నుల కాఫీ పిక్కలను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని జిసిసి ఛైర్మన్ శోభస్వాతిరాణి అన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే నిర్మించనున్న జిసిసి పెట్రోల్ బంక్ స్థలాన్ని ఆమె పరిశీలించారు. మండల వైఎస్సార్సీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతిలు చైర్మన్ స్వాతిరాణి, సొసైటీ డైరక్టర్ తెల్లం చిన్నాలరావులను శాలువాలు కప్పి సత్కరించారు. ఈప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధికి విశేషకృషి చేస్తున్నారని, మంత్రి, చైర్మన్ ఇలా గిరిజనులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చారన్నారు. మండల లెవిల్ సివిల్ సప్లయిస్ స్టాక్ గోడౌన్‌కు భవనం, రాజవొమ్మంగిలో గ్యాస్ గోడౌన్‌ను ఏర్పాటు చేయించాలని కోరారు. అనంతరం రాజవొమ్మంగిలో జిసిసి సూపర్‌బజార్‌ను పరిశీలించారు. జిసిసి ఉత్పత్తుల బోర్డు ఏర్పాటు, జిసిసి వస్తువులుల్లో కెమికల్ వినియోగించరని అవగాహన కల్పించాలని సేల్స్‌ఉమెన్ మాతయ్యమ్మకు సూచించారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈప్రభుత్వంలో 500 మంది జిసిసి ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. 200 మందికి కారుణ్యనియామకాలు ద్వారా భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాఫీ పిక్కలు కిలో రూ.180లు ఉండగా ప్రస్తుతం కిలో రూ.285లు వంతున కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ సేల్స్‌మెన్ల జీతాలు కూడా రూ.12వేలు నుండి రూ.23 వేలకు పెరుగుదల జరిగిందన్నారు. కాఫీ పిక్కలు పౌడర్ చేయడానికి బెంగుళూరు పంపించడం జరిగేదన్నారు. ఇప్పుడు కొయ్యూరు మండలం డౌనూరులో పౌడర్ యూనిట్ ప్రారంబించడానికి రూ.5కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసారన్నారు. విశాఖ బీమిలి సమీపంలో కోల్డ్ స్టోరేజ్ గోడౌన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బుట్టాయిగూడెంలో పెట్రోల్ బంక్, కారం పౌడర్ తయారీ యూనిట్‌ను ప్రారంబించడం జరుగుతుందన్నారు. మారేడుమిల్లి నుండి 10 వేల కొండచీపుర్లును మార్కెట్‌కు జిసిసి ద్వారా తరలించామన్నారు. జిసిసి రూ.500 కోట్లు టర్నోవర్ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిసిసి డైరక్టర్ తెల్లం చిన్నారావు, జిసిసి డియం. పార్వతీశ్వరరావు, మేనేజర్ విజయలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, శింగిరెడ్డి రవి, వీరమళ్ళ చిన్న, జిసిసి ఉద్యోగులు ఆర్.శ్రీనివాసరావు, గౌరమ్మ, కలింకోట బుచ్చిరాజు, మాతయ్యమ్మ, వీరభద్రరావు, జెడ్డంగి ఎస్ఐ సత్తిబాబు పాల్గొన్నారు.

---

### ప్రయోగానికి సిద్ధమైన
# పిఎస్ఎల్‌వి సి-56
### పిఐఎఫ్ నుంచి లాంచ్ ప్యాడ్‌కు తరలిన రాకెట్



**శ్రీహరికోట (తడ), జులై 22 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో మరో రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ నెల 30న ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి సి-56ను ప్రయోగ వేదికకు తరలించారు. షార్‌లో నూతనంగా నిర్మించిన పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) భవనం నుంచి మొదటి ప్రయోగ వేదికకు రాకెట్‌ను తీసుకొచ్చారు. ప్రస్తుతం ఫస్ట్ లాంచ్ ప్యాడ్ మీద నాలుగు దశల పిఎస్ఎల్‌వి సిద్ధంగా ఉంది. దీని పైభాగాన ఏడు సింగపూర్ ఉపగ్రహాలను అమర్చి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇది పక్కా కమర్షియల్ ప్రయోగం. అటు సింగపూర్ శాస్త్రవేత్తలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోటలోనే ఉండి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తు న్నారు. డిఎస్-ఎస్ఎఆర్ ప్రధాన ఉపగ్రహం కాగా, మరో మూడు ఉపగ్రహాలు, ఇంకో మూడు నానో ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోని 535 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. సింగపూర్ దేశానికి సంబంధించిన అంతరిక్ష కక్ష్యను చేరుకోవడానికి అనుకూలమైన సమయం ఉదయం పూట కావడంతో రాకెట్ ప్రయోగాన్ని ఉదయం 6.30 గంటలకు జరపనున్నారు.

---

## సామాన్యభక్తులు మరింతగా తిరుమలకు రండి !
### రానున్న రెండునెలల రూ.300 దర్శన టిక్కెట్లు అదనపు కోటా 25న విడుదల

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతిని ధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేశవిదేశాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజు రోజుకూ అనూహ్యంగా పెరిగిపోతుండటంతో అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సామాన్యభక్తులకు దర్శనం టిక్కెట్లను మరిన్ని విడుదల చేస్తున్నారు. రోజువారీగా 90వేల మంది వరకు భక్తులకు గోవిందుని దర్శనం చేయి స్తుండగా ఇందులో రోజువారీగా 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 30వేలు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు 15వేలు, సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు 25వేలు, ఆర్జిత సేవలు,వర్చువల్ సేవలు, వృద్ధులు, దివ్యాంగులు, విఐపి బ్రేక్ దర్శనాలు మొత్తం మరో పదివేల వరకు టిక్కెట్లు విడుదల చేస్తుండటంతో సామాన్యభక్తులు మరింతమంది ఎలాంటి టోకెన్లు లేకుండా 40వేల మంది వరకు నేరుగా తిరుమలకు చేరుకుని సాధా రణ సర్వదర్శనంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండి దర్శనంచేసుకుంటు న్నారు.

---

**TIRUPATI SMART CITY CORPORATION LIMITED**
TIRUPATI (A.P)

**e-TENDER NOTICE**
Ref. Number: **TSCCL/NIT/65**
Dated: 22-07-2023

**NOTICE INVITING TENDER**

Tirupati Smart City Corporation Limited, Tirupati Invites Online bids from interested and eligible bidders to participatte for e-procure-ment vide IFB No.01/23-24/Smart Ciry/ To Dated: 22-07-2023. Bidders are advised to visit e-procurement market place at https://tender.apeprocurement.gov.in from 27-07-2023 to download the tender document and detailed Instructions. For any assistance regarding participation in the e-tender contact, Superintending Engineer, e-mail: tsccltirupati@gmail.com. The duly completed documents have to submit tender on online and the only be considered.
All other details including any extension, clarifications, amen dments, corrigendum, addendum etc., will be uploaded on the above mentioned website only and shall not be published in any other sources.
The TSCCL reserves the right to accept or reject any or all Tender offeres in part or full without assiging any reasons thereof.

**Sd/- Smt.D.Haritha.,** I.A.S.,
Managing Director, Tirupati Smart City Corporation Limited, Tirupati

---

**భారత ప్రభుత్వం**
**రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మరియు హైవేల మంత్రిత్వశాఖ**
**బహిరంగ ప్రకటన**

Rc.No.G1A/1598/2021 తేదీ:20.07.2023

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (NTR జిల్లా) కి.మీ. 255.414 నుండి కి.మీ. 257.277 వరకు నాగ్‌పూర్-విజయవాడ కారిడార్ క్రింద 163G గ్రీన్‌ఫీల్డ్ ఎలైన్‌మెంట్ యొక్క ఖమ్మం-విజయవాడ సెక్షన్ యొక్క NH చట్టం, 1956 నాలుగు రహదారుల యొక్క సెక్షన్ 3-G క్రింద జారీ చేయబడినది.)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NTR జిల్లాలో (జిల్లా కలెక్టర్ కార్యాలయం, NTR జిల్లా) (ఖమ్మం-విజయవాడ సెక్షన్) కి.మీ. 255.414 నుండి కి.మీ. 257.277 వరకు NH 163G యొక్క (నాలుగు రహదారుల వెడల్పు చేయుట వగైరా నిర్మాణం కొరకు గెజిట్ ఆఫ్ ఇండియా అసాధారణ పార్ట్-II సెక్షన్ 3, సబ్ సెక్షన్- (ii) 29.07.2022 తేదీ, ప్రచురింపబడిన S.O.No.3364 (E) ప్రకటన ప్రకారం నేషనల్ హైవేల చట్టం 1956, యొక్క సెక్షన్ 3D క్రింద అన్ని ఆటంకాలు తొలగి భారత కేంద్ర ప్రభుత్వానికి దాఖలైన కట్టడాలు మరియు చెట్లు వగైరాలతో కలిపి షెడ్యూల్‌లో పేర్కొన్న భూములు.

అటువంటి సదరు భూములపై ఆసక్తి కలిగి వున్న వ్యక్తులందరూ ఒరిజినల్ డాక్యుమెంట్లతో మరియు పట్టాదారు పాస్ పుస్తకాలు/టైటిల్ డీడ్స్ లేదా వారి భూములకు సంబంధించిన ఏ ఇతర డాక్యుమెంట్ల భూసంబంధిత ఆమోదింపబడిన ప్లాన్‌లు, పన్ను అసెస్‌మెంట్‌లు, పన్ను రశీదులు వగైరా జిరాక్స్ కాపీలతో ఏజెంట్ ద్వారా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా లేదా స్వయంగా హాజరుకావలసినదిగా కోరడమైనది. మరియు ఆ భూమిలో ఏమైనా కట్టడాలు వుంటే వాటి స్వభావం, వ్యక్తపరుస్తూ, NTR జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు (భూసేకరణ) అధీకృత అథారిటీ ఎదుట ఆ భూములపై మీ ఆసక్తి వ్యక్తపరుస్తూ దిగువ పేర్కొన్న నం.5, 6,& 7 కాలమ్‌లలో చూపిన తేదీలలో సదరు భూములపై వారి ఆసక్తి స్వభావాన్ని తెలియపరచవలసినదిగా కోరడమైనది..

**షెడ్యూలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NTR జిల్లాలో 255.414 కి.మీ. నుండి 257.277 కి.మీ. వరకు వ్యాప్తి చెందిన భూభాగంలో NH -163G పరిధిలో కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి యొక్క సంక్షిప్త వివరణ

| క్ర. సం. | జిల్లా పేరు | మండలం పేరు | గ్రామం పేరు | ప్రదేశం | తేదీ | సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | NTR | గంపల గూడెం | తునికిపాడు | పింగళి వెంకయ్య మీటింగ్‌హాల్, కలెక్టరేట్ కార్యాలయం, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ | 25.07.2023 | 10:30 AM |

| క్రమ సంఖ్య | సర్వే/ ప్లాట్ నంబర్ | భూమి రకం | భూమి యొక్క స్వభావం | ఏరియా (చదరపు మీటర్లలో) | భూ యజమాని పేరు/ ఆసక్తిగల వ్యక్తులు | కట్టడాల సమాచారం |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1 | 116/1B | పట్టా | మెట్ట | 4208.731 | పాటిబండ్ల కుమారి | సుబాబుల్ పంట వున్న చెట్ల సంఖ్య: 1950 |
| 2 | 116/2A 2 | పట్టా | మెట్ట | 930.777 | పుతుంబాక హనుమంత రావు | సుబాబుల్ పంట వున్న పొలం చెట్ల సంఖ్య: 420 |
| | | | మెట్ట | 849.839 | వినుకొండ హైమావతి | లేవు |
| 3 | 115/2 | పట్టా | మెట్ట | 3399.359 | ముచింతల అనసూర్య | లేవు |
| | | | మెట్ట | 3156.548 | వాసిరెడ్డి అరుణ | లేవు |
| 4 | 119/1B | పట్టా | మెట్ట | 687.965 | ముచింతల కృష్ణ | లేవు |
| | | | మెట్ట | 3116.079 | ముచింతల నరసింహారావు | లేవు |
| | | | మెట్ట | 2063.897 | ధరనికోట నాగేశ్వరరావు | లేవు |
| | | | మెట్ట | 1821.085 | బత్తినేని కృష్ణ | లేవు |
| | | | మెట్ట | 1294.994 | ముచింతల వెంకటేశ్వర్లు | లేవు |
| 5 | 119/3B | పట్టా | మెట్ట | 80.937 | బోగినబోయిన వీరాస్వామి | లేవు |
| 6 | 120/1B | పట్టా | మెట్ట | 242.811 | చంద్రగిరి శ్రీలక్ష్మి | లేవు |
| 7 | 120/2B | పట్టా | మెట్ట | 80.937 | మర్రి శ్రీనివాస్‌రావు | లేవు |
| | | | మెట్ట | 566.559 | అంగదల బసవ నారాయణ | లేవు |
| 8 | 121/2B | పట్టా | మెట్ట | 526.091 | జోనిబోయిన రామకృష్ణ | లేవు |
| 9 | 155/2 | పట్టా | మెట్ట | 242.811 | చిర్ర కుమారి | లేవు |
| | | | మెట్ట | 1618.743 | చిర్ర రామకృష్ణ | లేవు |
| | | | మెట్ట | 1821.085 | చిర్ర రుక్మిణి | వేప చెట్టు-1 |
| | | | మెట్ట | 3237.485 | చిర్ర రామలక్ష్మి | లేవు |
| | | | మెట్ట | 364.217 | చిర్ర రమాదేవి | లేవు |
| 10 | 156/2 | పట్టా | మెట్ట | 283.279 | చిర్ర రుక్మిణి | లేవు |
| | | | మెట్ట | 1294.994 | చిర్ర రామకృష్ణ | లేవు |
| | | | మెట్ట | 566.559 | చిర్ర కుమారి | లేవు |
| 11 | 176/1C 2 | పట్టా | మెట్ట | 283.279 | సూర్యదేవర ద్వారక | లేవు |
| 12 | 176/2B | పట్టా | మెట్ట | 3965.919 | సూర్యదేవర వీరభద్రం | లేవు |
| | మొత్తం: | | | 36704.98 | | |

[F. No. NHAI/PIU-Kmm/K-V/DPA/LA/3a (2)/2019/3D]

రాజేష్ గుప్త
డైరెక్టర్

దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.పలు రాష్ట్రాల్లో నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దేశంలో మూడోవంతు భాగంగా సాధారణ వర్షపాతం ఉండగా,34 ప్రదేశాల్లో తక్కువ వానలు పడ్డాయి.ఇక 32శాతం భూ భాగంలో అసాధారణ స్థాయిలో వర్షపాతం నమోదైంది. మధ్య భారతదేశంలో వచ్చేనాలుగు రోజులు భారీవర్షాలు కురియనుండగా, పశ్చిమ భారతదేశంలోని కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలు, గుజరాత్‌లలో వచ్చే నాలుగు రోజుల్లో భారీనుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి.దక్షిణ భారతదేశం, ఈశాన్య భారతదేశంలో భారీవర్షాలు,తూర్పు భారతదేశంలో భారీనుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. అలాగే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ఉరుములు,మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది.ప్రధానంగా ఆసిఫాబాద్,మంచిర్యాల,భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే వీలుంది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి.ఏపిలోని ఉమ్మడిపశ్చిమగోదావరి,తూర్పుగోదావరి,విజయనగరం,శ్రీకాకుళం,విశాఖపట్నం, కృష్ణా, నెల్లూరు తదితర జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 26వ తేదీవరకూ కొన్నిప్రాంతాల్లో భారీవర్షాలు, మరికొన్ని చోట్ల ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలో నెల రోజుల వర్షం ఒక్క రోజే గురువారం 34.5 మిలీన మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది.మరోపక్క బంగాళాఖాతంలో అల్పపీడనం,నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో కుండపోతగా వర్షాలు పడుతున్నాయి.తెలంగాణలో లోతట్టు ప్రాంతాలు,కాలనీలు,ఇళ్లు జలదిగ్బంధంలోకొట్టుమిట్టాడుతుండగా, పలుచోట్ల ఇళ్లు కూలిపోయాయి. బస్టాండ్లు,దుకాణాలు, పాఠశాలలు, ఆసుపత్రి ఆవరణలు చెరువులను తలపిస్తున్నాయి.

# భారీ వర్షాలతో జల దిగ్బంధం

**సిహెచ్ వి వి రఘుబాబు**

దేశంలో కొన్ని రాష్ట్రాల్లో భారీ వర్షపాతం కొనసాగుతుంటే, మరి కొన్నిచోట్ల అసాధారణ స్థాయిలో పొడి వాతావరణం నెలకొంది. ఉత్తర, నైరుతి ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతుంటే, దక్షిణ ప్రాంతంలో పొడి వాతావరణం నెలకొన్నాయి. తెలంగాణలో పూర్తిగాను, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలతోపాటు, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. తెలంగాణలో జూన్ నెలలో 51 శాతం వర్షపాతం లోటు ఉంటే అది ఈ వారంలో కురిసిన వర్షాలతో సాధారణ వర్షపాతాన్ని మించి ఎక్కువ నమోదైంది. అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం జూన్ నుండి ఇప్పటికీ 24 శాతం లోటుతోనే ఉంది. ఇక రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, త్రిపుర, తదితర రాష్ట్రాలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశాతీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాలోని పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.దీనికి తగినట్లుగా ఈ నెల 24వ తేదీన వాయువ్యం, దానిని ఆనుకునిఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడం ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమార్థ గోళంలో సంభవించే భౌగోళిక పరిణామాలు అతి చురుగ్గా ఉండటం, వాటికి రుతుపవనాలు తోడవ్వడంతో ఉత్తరాదిని భారీవర్షాలు ముంచెత్తుతున్నాయి. ఉత్తర భారత దేశంలో కుండపోత వర్షాలు కొనసాగుతుండటంతో ఇప్పటి వరకూ దాదాపు 120మంది మరణించారు. గతవారం వర్షం ప్రారంభమైనప్పటి నుండి హిమాచల్‌ప్రదేశ్‌లోనే దాదాపు 82 మంది ప్రాణాలు కోల్పోగా, 92మంది గాయపడ్డారు. కుండపోత వర్షాల కారణంగా రాష్ట్రంలో 79 ఇళ్లు ధ్వంసం కాగా, మరో 333ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరదల కారణంగా రాష్ట్రానికి దాదాపు 1,050కోట్ల రూపాయల మేరనష్టం వాటిల్లింది. పంజాబ్, హర్యానాలలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కారణంగా 20 మంది ప్రాణాలుకోల్పోయారు. ఈ రాష్ట్రాలను వర్షాలు అతలాకుతలం చేవాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తీవ్రత తగ్గుముఖం పట్టినా, పలు ప్రాంతాలు ఇంకా వరదలోనే ఉన్నాయి. పొరుగునే ఉన్న ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటంతో 9మంది యాత్రికులు మరణించగా, 13 మంది గాయడ్డారు. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశా తీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాలోని పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది.ఈనెల 24వ తేదీన వాయువ్యం,దానిని ఆనుకుని ఉన్నన పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడం ఏర్పడే అవకాశం ఉంది. ఉత్తర భారత దేశంలో వర్ష బీభత్సం



కొనసాగుతోంది. పలురాష్ట్రాల్లోనభారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగ ఉత్తరాఖండ్ గంగోత్రి-యమునోత్రి నేషనల్ హైవేపై భారీగా కొండచరియలు విరిగి పడుతున్నాయి. దీంతో జాతీయ రహదారి మూతపడింది. మనేరి, మెల్లుగాడ్, సయాంజ్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రమాదరకంగ ఉంది. మరోవైపు యమునానదీ ప్రవాహం నిలకడగా ప్రమాదరకరస్థాయికి ఎగువనే కొనసాగుతోంది.ఢిల్లీలో దాదాపు 26వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఢిల్లీలో యమునానది 205.55 మీటర్ల ప్రమాద స్థాయిని అధిగమించి నదిఒడ్డున ఉన్న పలు లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. నీటి మట్టం ప్రమాదరకంగా 207.49 మీటర్ల మార్కును తాకింది. ఇది 1978లో నమోదైన అత్యధిక రికార్డును అధిగమించింది. మరోవైపు ఆగ్రాలో యమునా నది 45ఏళ్ల తొలిసారి తాజ్‌మహల్ గోడలను తాకింది. ఈ కట్టడం చుట్టుపక్కల ఉన్న తోటలు పూర్తిగా నీట మునిగాయి. ముంబాయిలో వాతావారణ శాఖ ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. మహారాష్ట్ర, కర్ణాటక లోని బెళగావిలో భారీ వర్షాల కారణంగా ఆనకట్టలు వేగంగా నిండుతున్నాయి. ముఖ్యంగా కృష్ణానది, దాని ఉపనదుల్లో భారీగా నీరు చేరుతోంది. కర్ణాటకలోని ఉడిపి, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ జిల్లాల్లో ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. అస్సాంలో పలు నదులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయి.భూటాన్ నుండి ఈ రాష్ట్రంలోని బక్సా, బార్పేట జిల్లాల నుండి ప్రవహించే బెకి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక జూన్ నుండి ఈ నెల రెండో వారం వరకూ 51 శాతం లోటు వర్షపాతం నెలకొన్న తెలంగాణలో వారం రోజుల్లోఎడతెరిపిలేని వర్షాలతో దాన్ని అధికమించి సాధారణం కంటే ఎక్కువనమోదైంది. వర్షాకాలం ప్రారంభమైన జూన్ నుండి ఇప్పటి వరకూ 282.9 మిల్లీమీటర్ల సాధరణ వర్షపాతానికిగాను 20 శాతం ఎక్కువగా 349 మల్లీ మీటర్లు నమోదైంది. అయితే రాష్ట్రంలోని ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం 21 శాతం చొప్పున స్వల్పలోటు నెలకొంది. రాష్ట్రంలోనే సంగారెడ్డి,మెదక్, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే అత్యధికంగా 70నుండి 82 శాతం వర్షపాతం నమోదైంది. కాగా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జన జీవనం అస్తవ్యస్థం అయింది. రాష్ట్ర వ్యాప్తంగా వాగులు, వంకలు ఉరకలెత్తి ప్రవహిస్తుండగా, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో పలు గ్రామాలను వాగులు చుట్టుముట్టాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు, ఛత్తీస్‌గఢ్‌లో పడుతున్న వానలతో రాష్ట్రంలోని ఏజెన్సీ గ్రామాల్లో మారుమూలగా ఉన్న కొండ వాగులు విరుచుకు పడుతున్నాయి. దీంతో గిరిజన ప్రాంతాలు బాహ్య ప్రపంచానికి దూరమయ్యాయి. హైదరాబాద్‌తో సహ వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మురుగు నీటి కాల్వలు సైతం పొంగిపొర్లుతూ జనావాసాలను ముంచెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇక్కట్ల గురవుతున్నారు. వివిధ చోట్ల పలు ఇళ్లు కూలిపోయాయి. వరద తాకిడికి రోడ్లు కల్వర్టులు, వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో పలు జిల్లాల్లోని సాధారణ ప్రాంతాలతో పాటు, ఏజెన్సీ ఏరియాలకు సంబంధాలు కట్ అయ్యాయి. రాష్ట్రంలోని పలు చోట్ల ఇళ్లు కూలాయి. చెట్లు, విద్యుత్ స్థంభాలు పడిపోవడంతో కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక హైదరాబాద్‌లో అయితే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో అన్ని శాఖలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటికే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి. 40 మంది బృందం సిద్ధంగా ఉంచారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 426 మాన్సూన్ ఎమెర్జెన్సీ బృందాలు, 157 స్టాటిక్ టీంలను ఏర్పాటు చేయడంతో పాటు, నగరంలో ఉన్న 339 నీటి నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాల్లో 21.8 నుండి 52.6 శాతం వరకూ లోటు వర్షపాతం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ఇప్పటి వరకూ 207.4 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికిగాను 157.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. ప్రధానంగా రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో 52.6 శాతం, విశాఖపట్నంలో 28.4 శాతం, కాకినాడలో 24.4 శాతం, కోనసీమలో 40.1 శాతం, పశ్చిమ గోదావరిలో 40.7 శాతం, ఎన్టీఆర్‌లో 27.3 శాతం, పల్నాడులో 25.5 శాతం, నెల్లూరులో 47.8 శాతం, కర్నూలులో 21 శాతం, నంద్యాలలో 21.8 శాతం, అనంతపురంలో 24.1 శాతం, సత్యసాయిలో 33.2 శాతం, వైఎస్సార్‌లో 48.5 శాతం, అన్నమయ్యలో 45.4 శాతం, చిత్తూరు జిల్లాలో 23.6 శాతం చొప్పున లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో సాధారణ వర్షపాతం రికార్డయింది. ●

# సిగ్గు..సిగ్గు!

మణిపూర్

**ఎ.వి.వి ప్రసాద్**

తెగల మధ్య రగులుతున్న సెగలు మానవత్వానికే తలవంపులు తెస్తున్నాయి. అటు కుకీ, ఇటు మైతీ. ఈ రెండు తెగల సంకుల సమరంలో మణిపూర్ మండిపోతోంది. అయినా దేశమంతా చోద్యంచూస్తోంది. కొందరు వ్యక్తులు ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడమేమిటి? అసలు పరిస్థితి అంత వరకు రానివ్వడమేమిటి? దాదాపు మూడు నెలలుగా పరిస్థితులు ఎంతో క్షీణించినా, ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నా ఏవో మీడియా ప్రకటనలు చేయడం మినహా ఎవరు పట్టించుకొంటున్నారు? నిజానికి మైతీ తెగవారు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. వారిని గిరిజనుల్లో చేర్చే అంశం పరిశీలించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంతో గత మే నెలలో ఒక్కసారిగా జాతుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. అవి గాలివానలా మారి ఒకరినొకరు చంపుకొనడాలు, ఒకరి ఇల్లు మరొకరు తగలబెట్టడాలు దాకా వెళ్లాయి. అత్యాచారాలు మితిమీరిపోయాయి. మొత్తం రాష్ట్రమంతా అగ్నిగుండంలా మారింది. ఇంతవరకు వచ్చినా, ప్రభుత్వాలు పరిష్కారం కనుగొనలేకపోతున్నాయి. గత బుధవారం (19 జులై) వెలుగులోకి వచ్చిన ఓ విడియో అగ్నిలో మరింత ఆజ్యం పోసింది. ఆ విడియోలో కనిపించిన దృశ్యాలు నిజంగానే అమానుషం.జాతి మొత్తం సిగ్గుపడే దృశ్యాలవి. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పీ అనే జిల్లాలో జరిగిన ఆ సంఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఆలస్యానికి కారణం ప్రజలకి ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడం. ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మూడు నెలలుగా కొనసాగుతున్న జాతుల ఘర్షణలో ఎన్నెన్నో అమానవీయ ఘటనలు. మెజారిటీ మైతీలకు, మైనారిటీలైన కుకీ, నాగా, మరికొన్ని జాతులకు మధ్య అవిచ్ఛిన్నంగా ఘర్షణలు చెలరేగడానికి కారణాలు చాలా ఉన్నా, ప్రధానంగా చెప్పవలసింది ఆ తీర్పునే. హైకోర్టు ఇచ్చిన తీర్పును కొందరు వక్రీకరించడంతో గిరిజన తెగల్లో ఆగ్రహజ్వాలలు పెల్లుబికాయి. కాంగ్‌పోక్పీ జిల్లాలో రెండు తెగల మధ్య మే3వ తేదీన రగిలిన హింస క్రమంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఒక తెగవారు మరోతెగపై నిర్దాక్షిణ్యంగా దాడులు జరిపారు.ముఖ్యంగా మహిళలు, పిల్లలు లక్ష్యంగా ఆ దాడులను కొనసాగించడంతో అది కొద్దిరోజుల్లోనే రాష్ట్రమంతా వ్యాపించింది. బిప.యనోమ్ అనే గ్రామంలోని కొందరు గిరిజనులు వలసపోతుండగా ఓ పెద్దగుంపు ఆ గ్రామంలోకి ప్రవేశించి ఇళ్లను దగ్ధం చేయడం అప్పట్లో తీవ్ర సంచలనం కలిగించింది. కనీసం అప్పుడైనా రాష్ట్రప్రభుత్వం తగినజాగ్రత్తలు తీసుకొని ఉంటే హింసాకాండ ఇంత తీవ్రరూపం దాల్చేది కాదు.ఒకిద్దరు, ముగ్గురు ఆ ఘటనల్లో మరణించారు కూడా. ఒక తెగవారు మరోతెగకు చెందిన కొందరు మహిళలపై అత్యాచారాలు జరిపి ఆ ఊరేగింపు జరపడం అప్పట్లో బయట ప్రపంచానికి తెలియలేదు. ఇంటర్నెట్‌పై విధించిన నిషేధం ఎత్తివేయడంతో ఆ విడియో ఇప్పుడు వెలుగులోకి వచ్చి ఆ దారుణాలను బహిర్గతంచేసింది. ఇది ఒకచిన్నవిడియో మాత్రమే. దాన్నిబట్టి చూస్తే గత మూడు నెలలుగా ఇంకెన్ని ఘోరాలు జరుగుతున్నాయో అర్థమవుతుంది. కుకీలతో సమానంగా మైతీలకు గిరిజన హోదా ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదేమో! అనిపిస్తుంది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ హింసాత్మక ఘటనలపై నిర్లక్ష్యంగా మాట్లాడడం, 'అటువంటి ఘటనలు మామూలే' అన్నట్లుగా వ్యాఖ్యానించడం మరింతగా అశాంతి పెరగడానికి కారణమవుతోందని చెప్పవచ్చు. ఆదివాసీ యువతులు ప్రాణరక్షణ కోసం పారిపోతుండగా పోలీసులే వారిని మరోవర్గం వారికి పట్టుకొని అప్పగించారనే ఆరోపణలు కూడా అతిదారుణం.ఇటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాతనైనా ముఖ్యమంత్రి తగిన విధంగా స్పందించకపోవడం చూస్తే మణిపూర్‌లో అసలు ప్రభుత్వమన్నది ఉన్నదా?అనే సందేహంకూడా కలుగుతుంది.అసలు మణిపూర్‌లో ఏంజరుగుతోంది? అనే ప్రశ్నకు సరైనసమాధానమే అందడం లేదు. నిజంగా రెండు తెగలమధ్య పోరాటమేనా? లేక అంత కంటె రాజకీయం ఏదైనానడుస్తున్నదా? అనేసందేహం కూడా కలుగుతుంది. ఆదివాసీల భూములను హస్తగతం చేసుకొనడానికి రాజకీయ నేతలే ఇటువంటి అశాంతి వాతావరణం సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏదైతేనేం! సాధారణ గిరిజనులు అత్యాచారాలకు గురవుతున్నారు.ప్రాణాలు కోల్పోతున్నారన్నది మాత్రంనిజం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లుతెరచి ఈ దారుణ మారణ కాండను ఆపవలసి ఉంది. సమస్యకు మందువేయకుండా సైనికులను పంపితే మాత్రంప్రయోజనం ఏం ఉంటుంది. మరికొన్ని ప్రాణాలు గాలిలో కలవడంతప్ప! మొదట రెండుతెగల మధ్యపోరుగా మొదలైనా,తర్వాత మతం రంగు కూడా పులుముకొంటోంది. ఒకవర్గం ప్రార్థనా మందిరాలు ధ్వంసంకావడం చూస్తే, వాటివెనుకచాలా రాజకీయంనడుస్తున్నదనే అభిప్రాయమే కలుగుతుంది. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలపై సుప్రీం కోర్టు తక్షణమేస్పందిస్తూ కేసును సుమోటోగా స్వీకరించి 'మీరు తగినచర్యలు తీసుకొంటారా,లేక మమ్మల్నే రంగంలోకి దిగమంటారా' అని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించింది.ప్రధాని మోడీకూడా దోషులను కఠినంగా శిక్షిస్తామంటూ ప్రకటన చేశారు. విపక్షాలు కూడా పార్లమెంటులో ధ్వజమెత్తాయి. ఇప్పుడు దేశంలోనే కాదు, ప్రపంచం అందరిదృష్టి కూడా మణిపూర్ పైనే ఉంది. 2003నాటి హింసాకాండలో 120మంది మరణిస్తే,ఇప్పుడు 200దాటారు.అందుకే అటుకుకీ, ఇటుమైతీలు ఇద్దరికి న్యాయం జరిగేలా కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవలసిఉంది.ఇప్పటికేచాలాఆలస్యమైంది.ఇంకా ఆలస్యంచేస్తే మణిపూర్‌లో మంటలే మిగులుతాయి.ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే ఏప్రభుత్వానికి ఇది మంచిదికాదన్నది గ్రహించాలి. ●



హింసాకాండ

# రిషి గ్రాఫ్‌కు ఉప ఎన్నికలు బ్రేక్!

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్‌లోని మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండుస్థానాలు లేబర్‌పార్టీ విజయం సాధించుకోవడంతో అధికారంలోని కన్సర్వేటివ్‌లకు కొంత ఝలక్ ఇచ్చినట్లయింది. ప్రజల్లో అధికారంలో ఉన్న టోరీపార్టీపట్ల విశ్వాసం సన్నగిల్లుతోందా? ఇదే విజయాలు వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటుఎన్నికల్లో కన్సర్వేటివ్ ఓటుబ్యాంకుపై ప్రభావం పడుతుందా అన్నది ఇపుడు అధికార పార్టీలో నలుగుతున్న చర్చ. ఒకవిధంగా చెప్పాలంటే ప్రధాని రిషిసునక్‌కు ఇదొక తలనొప్పి సమస్యేనని చెప్పాలి.రాజకీయంగా బలపడాలంటే సునక్ పార్టీ ఓటుబ్యాంకును ముందు పరిరక్షించుకోవాలి. మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడంద్వారా కన్సర్వేటివ్స్‌కు తిరుగులేదని చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపైనే ఉంది. ఇప్పటికే ముగ్గురుప్రధానులు మారి అస్తవ్యస్త రాజకీయ వ్యవస్థతో నడుస్తున్న బ్రిటన్‌లో ప్రధానిగా రిషి సునక్ వచ్చినప్పటినుంచి ఆర్థిక సుస్థిరత, రాజకీయ సుస్థిరత ఏర్పడుతుందని అందరూ భావించారు. అందుకు తగినట్లుగానే సునక్ తన శక్తిమేరకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బ్రెగ్జిట్ తర్వాత స్వతంత్ర బ్రిటన్‌కు సొంత ఆర్థికవ్యవస్థ, విదేశాలతోను, అటు యూరోప్ తోను కొత్తసంబంధాలు పటిష్టం చేసుకోవడం, పెట్టుబడులు,వాణిజ్యపరంగానే కాకుండా కొత్త దౌత్యబంధాలు పెంచుకోవాల్సిన గురుతరబాధ్యత పడింది. డేవిడ్ కామెరూన్, థెరిస్సామే, ఆతర్వాత బోరిస్ జాన్సన్ తర్వాతమరలా లిజ్‌ట్రస్‌లు ప్రధానులుగా పనిచేసారు. రాజకీయ అనిశ్చితితో కొనసాగిన బ్రిటన్‌లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ ఇపుడు తనసమర్థతను చాటిచెప్పే సమయంవచ్చింది. తనదైన సంస్కరణలతో వచ్చే ఎన్నికలకు బాటలువేయాలి. అందుకోసంఇప్పటి నుంచే పనిచేయాల్సిన తరుణంలో ఈఉప ఎన్నికలు కొత్త సునక్ ప్రతిష్టను దెబ్బతీసాయనే చెప్పాలి. మూడింట మూడూకూడా ఇతర పక్షాలకుపోకుండా బోరిస్ జాన్సన్‌సీటును కైవసంచేసుకుని టోరీపార్టీ కొంత వైట్ వాష్‌నుంచి నిలదొక్కుకోగలిగింది.ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ముఖ్యంగా బోరిస్‌జాన్సన్ రాజీనామాచేసిన ఉక్స్‌బ్రిడ్స్ స్థానం. ప్రతిపక్ష లేబర్ అభ్యర్థి గెలవాలంటే 7.5శాతంఓట్లు సాధించాలి. అయితే తనపార్టీకి 15 శాతం ఓట్లు లభించడంతో టోరీ అభ్యర్థిగెలిచారు. అదే సమయంలో లేబర్‌పార్టీ సెల్బీ ఐన్‌స్టీ స్థానాన్ని 23.7శాతం ఓట్లతో చేజిక్కించుకుంది. గతంలో కన్సర్వేటివ్స్ చేతిలో ఉన్న ఈ స్థానం ఇపుడు లేబర్‌పార్టీకి వెళ్లిపోయింది. గతంలో జరిగిన ఉపఎన్నికల్లో లేబర్ పార్టీ గెలిచిన సందర్భాలు లేవు. అటువంటిది ఈసారి లేబర్‌పార్టీ అభ్యర్థి గెలిచారు. ఇక సోమర్టన్ అండ్ ఫ్రోమ్ స్థానంలో లిబరల్ డెమొక్రాట్లు 29శాతం ఓట్లు సాధించి గెలిచారు.ఈ ఎన్నికలను బట్టిచూస్తే కన్సర్వేటివ్‌పార్టీకి మిశ్రమ ఫలితాలు వచ్చినట్లే భావించాలి. ఇప్పటివరకూ జరిగిన ఉప ఎన్నికల్లో నార్త్ షాప్‌షైర్, టివర్టన్,హానిటన్ స్థానాల్లో జరిగిన ఉపఎన్నికల్లో కూడా లిబరల్ డెమొక్రాట్లు గెలుపొంది తమ పట్టునిలుపుకున్నారు. ఈ ఉపఎన్నికతో ప్రధాన ప్రతిపక్షం లేబర్ పార్టీకి అధికారపక్షం స్థానం ఇచ్చినట్లయింది. ఇదే టోరీ ఎంపిలు జీర్ణించుకోలేకపోతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇదే తీరు కొనసాగితే అధికార కన్సర్వేటివ్స్‌కు మరింత కష్టకాలం ఎదురవుతుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.అదే సమయంలో ప్రధానిగా రిషిసునక్‌కు సైతం గట్టిపోటీ ఎదురవుతుంది. అంతేకాకుండా ఓటుబ్యాంకును పరిరక్షించుకోవడం సునక్‌కు అతిపెద్ద సవాలుగా మారుతుంది. తాజాగా ఉపఎన్నికల్లో స్థానిక సమస్యలే ప్రభావంచూపించాయి. లండన్‌మేయర్ సాదిక్‌ఖాన్ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలే దోహదంచేసాయి. మేయర్ తన ప్రతిపాదనల్లో లండన్‌లోని తక్కువ ఉద్గారాల జోన్‌పరిధిని రాజధాని ఔటర్‌వరకూ విస్తరించడం వంటివి కన్సర్వేటివ్స్‌కు మేలుచేసాయి. ఇక సెల్బీ, సోమర్టన్ ఎన్నికల్లో సోమర్టన్‌లో 30శాతం కన్సర్వేటివ్‌పార్టీకి ఓటుబ్యాంకు గండిపడింది. సెల్బీలో అయితే 26 పాయింట్ల తేడా కనిపిస్తోంది. అయితే అంతమాత్రాన టోరీపార్టీకి కష్టకాలం ఉంటుందని చెప్పలేమని కూడా రాజకీయ నిపుణులు చెపుతున్నారు. వాస్తవానికి గత రెండేళ్లలోజరిగిన ఉప ఎన్నికల్లో ఓటర్లు కన్సర్వేటివ్స్ పట్ల అసంతృప్తితో ఉన్నారు. అందువల్లనే ప్రతిపక్షం వైపు మొగ్గుచూపించారు. స్థానిక సమస్యలే ఈ ఉప ఎన్నికల్లో కీలకం అయినట్లు చెప్పాలి.ఉక్స్‌బ్రిడ్, సెల్బీ స్థానాల్లో లిబరల్ డెమొక్రాట్ ఓట్లు భారీగా తగ్గాయి. సోమర్టన్‌లో లేబర్‌పార్టీ ఐదోస్థానానికి పడిపోవడం కన్సర్వేటివ్స్‌కు కొంత కలిసొచ్చింది.ఉక్స్‌బ్రిడ్జ్‌లో లేబర్ అభ్యర్థి సర్‌కొఐర్ స్టార్మర్ ఎన్నికల వ్యూహం పని చేయలేదనే చెప్పాలి.ఇక లిబరల్ డెమొక్రాట్లకుమాత్రం నాలుగో ఉపఎన్నిక కూడా తమకే దక్కడంతో పార్టీ చీఫ్ సర్ ఎడ్ డేవీ సంతోషంతో ఉన్నారు. అయితే జాతీయ ఎన్నికల్లో మాత్రం లేబర్‌పార్టీ భారీస్థాయిలో ఎంపిలను దక్కించుకుంటున్నది. లిబరల్ డెమొక్రాట్లకు ఆశించినంతగా ఓటుబ్యాంకు పెరగడంలేదు. మొత్తం ఉపఎన్నికల్లో ఒకే ఒక్కస్థానం గెలుచుకోవడంతో టోరీ నాయకుడికి ఇపుడు కొత్తవ్యూహాలుఅవసరమయ్యాయి. పౌరసేవలు సతమతం, ఆర్థికవృద్ధిలో మందగమనం, జీవన ప్రమాణాలు పడిపోవడంవంటి వాటిని రిషి సునక్ సమర్థవంతంగా ఎదుర్కొనాల్సి ఉంటుంది. సంస్కరణలు, కొత్త విధానాలతో ప్రజలను ఆకట్టుకోగలుగుతామని టోరీ నేతలు భావించడం కూడా కొంత కష్టమే అయినప్పటికీ సంక్షేమ తాయిలాలు అమలు చేయకపోతే బ్రిటన్‌లోకూడా కన్సర్వేటివ్స్‌కు వచ్చే ఎన్నికల్లో కొంత కష్టకాలం తప్పదన్నది నిర్వివాదాంశం. తన అద్వితీయ ఆర్థిక సంస్కరణలతోను, కొవిడ్ ప్యాకేజిలతోను పేరుతెచ్చుకున్న రిషిసునక్ ఈ గ్రేస్ పీరియడ్‌ను దాటుకుని రావాలి. పార్టీగేట్ కుంభకోణంతో రాజీనామా చేసిన బోరిస్ వల్ల కన్సర్వేటివ్స్‌కు వచ్చిన అపప్రదను తొలగించే బాధ్యత కూడా రిషిసునక్ దేనని నిష్కర్షగా చెప్పాల్సిందే. ●




రిషిసునక్

# అసైన్డ్ చట్ట సవరణ సమంజసమేనా?

**బొల్లిముంత సాంబశివరావు**

వైసీపీ ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు చేసి భూముల లబ్ధిదారులకు అన్ని చట్టబద్ధత కలిగిన హక్కులు కల్పిస్తామని, దీనివలన భూముల క్రయవిక్రయాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని మంత్రివర్గ అవసరానికి అసైన్డ్‌దారులు భూములు అమ్ముకోవచ్చని పేర్కొంది. చట్ట సవరణ పేదలకు ఉపకారమా లేక అపకారమా! చట్టబద్ధత కల్పించడం అసైన్డ్ భూములు అమ్ముకోవడానికా, అసలు అసైన్డ్ చట్టం ఏమి చెబుతున్నది అన్నది మరోసారి చూద్దాం.ఆంధ్రప్రదేశ్‌లోని పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో పోరాటం ద్వారా బంజరు భూములు ఆక్రమించుకుని సాగుచేశారు. పట్టాల కోసం మిలిటెంట్ ఆందోళన చేశారు. ఇంకా దేశంలోని అనేక ప్రాంతాల్లో భూ పోరాటాలు ముందుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఆందోళనల ఫలితంగా,వారి స్వాధీనంలో ఉన్న భూములకు మరికొన్ని ప్రభుత్వ భూములకు, ప్రభుత్వం డిఫాపట్టాలు ఇవ్వడం జరిగింది.వీటినే అసైన్డ్‌పట్టా భూములంటారు. పట్టాలు ఇచ్చిన పాలకులు, భూముల సేద్యానికి కావాల్సిన ఆర్థిక సహాయం, నీటిపారుదల సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో సేద్యానికి ఆర్థిక వనరులు లేని పేదలు వాటిని సాగు చేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో కుటుంబ అవసరాల కోసం కొందరు లోపాయికారిగా వారి పట్టాలను భూస్వాముల, పెత్తందార్లకి ఇచ్చి,వారిచ్చిన డబ్బులు తీసుకుని భూములు కోల్పోయారు. ఆ విధంగా 25లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనాయి. అన్యాక్రాంతమైన భూములు అత్యధికం భూస్వాముల, సంపన్న వర్గాల చేతుల్లోకి వెళ్లగా, కొద్దిమంది పేద రైతులు కూడా కష్టపడి కూడబెట్టుకొన్న డబ్బులలో భూములు పొందటం జరిగింది. పేదల అసైన్డ్ భూములు కోల్పోవటంపై పాలకులపై తీవ్ర విమర్శలు చెలరేగడంతో పాటు కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వాన సాగిన నక్సల్‌బరి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటాల ప్రభావంతో పేదల భూ పోరాటాలు తిరిగి ఉధృతం కావడంతో భయపడి 9/1977 అసైన్డ్ చట్టాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం జరిగింది. ఈ చట్టంప్రకారం అసైన్డ్ భూములు అమ్మటం, కొనడంనేరం. భూమి అన్యాక్రాంతమైతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి భూమికోల్పోయిన వానికి ఇవ్వాలి లేదా ఆ అవకాశం లేకపోతే అర్హత కలిగిన మరో వ్యక్తికి ఇవ్వాలి. కాని ఈ చట్టం అలంకారప్రాయంగానే ఉండిపోయింది. అన్యాక్రాంత భూముల స్వాధీనం చేసుకోవడంలో పాలకులు విఫలమయ్యారు. పాలకులు చట్టాన్ని నీరుగార్చే విధా నాలు అనుసరించారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని అసైన్డ్ భూములను సంపన్న వర్గాలకు కట్టపెట్టడానికి సిద్ధమయ్యారు. 2004 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్‌పార్టీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. పేదలకు మిగులు భూములు పంచుతానని చెప్పి రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పంపిణీ యోగ్యమైన భూ వివరాల సేకరణ కోసం కోనేరు రంగారావు నేతృత్వంలో భూ కమి షన్‌వేశారు. పంపిణీ యోగ్యమైన భూముల వివరాలతో కమిషన్ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టి పేదల భూములను స్వాధీనం చేసుకునేందుకు 2005లో 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. చట్టంలోని సెక్షన్ నాలుగులో సవరణలు చేశారు. అసైన్డ్ భూములు ఆక్రమించుకొన్న వారు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ఉద్యానవనాలు నిర్మించుకుంటే, ఈ సవరణ వాటిని రెగ్యులర్ చేస్తుంది. పేదల భూములు అన్యాక్రాంతమైతే, ఆ భూములను తిరిగి లబ్ధిదారులకు ఇవ్వాలన్నదాన్ని ఈ సవరణ నిరాకరిస్తుంది. తన ఇష్టమైన పద్ధతుల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని వినియోగించవచ్చని సవరణ పేర్కొంది. 2014 లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అసైన్డ్ భూముల క్రయవిక్రయాలకు చట్టంలో సవరణలు ప్రతిపాదించినా ఆచరణలో మిన్నకుండిపోయారు. ఎపిలో 63,19,184 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు తెలుపుతున్నాయి. ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా చేసేందుకు చేసిన 9/77 అసైన్డ్ చట్టానికి ప్రతిపాదించిన సవరణలు 12.7.23న జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. చట్టసవరణ ద్వారా 20 సంవత్సరాలుగా అసైన్డ్ భూమి కలిగిన ఒరిజనల్ దరఖాస్తు దారునికి లేదా అతని వారసులకు మాత్రమే భూమిపై చట్టబద్ధ హక్కులు లభిస్తాయి. ఈ సవరణ సుదీర్ఘ కాలంగా అసైన్డ్ భూముల



క్రయవిక్రయాలకు ఉన్న అడ్డును తొలగించింది. 1954 నుండి 1977 వరకు, ఆ తర్వాత ఇటువంటి భూములతోపాటు చుక్కల భూములకు సంబంధించి కూడా ఈ సవరణ వర్తింప చేశారు. క్రయవిక్రయాలకు చట్టంలో అవకాశం లేనప్పుడే పెద్ద ఎత్తున భూములు అన్యాక్రాతమైనాయి. నేటి వ్యవసాయ సంక్షోభం రీత్యా చట్టసవరణ వలన అసైన్డ్ భూములు పేదల నుండి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అసైన్డ్ భూముల లబ్ధిదారులకు చట్టబద్ధత హక్కులు కల్పించడం మంచిదే కాని, ఆదివారు భూములు కోల్పోయే విధంగా ఉండకూడదు. అన్యాక్రాంతమైన భూములపై అసలు లబ్ధిదారులకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం సంపన్న వర్గాలపరమైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోగలుగుతుందా, పేదలు కొనుక్కున్న భూముల సమస్యను ఎలా పరిష్కరిస్తుంది. చట్టసవరణ తర్వాత పేదల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మనది ఇప్పటికీ వ్యవసాయక దేశమే. నూటికి 68శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వ్యవసాయానికి ఆధారమైన భూమి ఇప్పటికీ కొద్దిమంది వద్దే అత్యధికంగా ఉంది. పాలకులు తెచ్చిన భూ సంస్కరణల చట్టాల వలన భూ సంబంధాల్లో వచ్చిన పెద్దమార్పు ఏమీ లేదు. 2020జాతీయ శాంపిల్ ప్రకారం 84.2శాతం ఉన్న చిన్న, సన్నకారు రైతాంగం రెండు హెక్టార్ల కన్నా తక్కువ భూమి కలిగి ఉన్నారు. 13.8 శాతం ఉన్న పెద్ద రైతాంగం పంటభూమిలో 47.3శాతం కలిగి ఉన్నారు. భారత దేశంలో 4.9 శాతం ఉన్న భూస్వాములు 32 శాతం భూమిని తమ ఆధీనంలో పెట్టుకున్నారు. 2018 జాతీయ శాంపిల్ సర్వే దేశంలో ఒక పెద్ద రైతు, ఒక సన్నకారు రైతు కంటే 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. గ్రామీణ కుటుంబాల్లో 56.4 శాతం మందికి అసలు భూమే లేదు. దేశంలో పేదలకు భూ పంపిణీ చేయకుండా పారిశ్రామిక, దేశాభివృద్ధి జరగదు.పేదలకు పంచడానికి భూములే లేవని పాలక ప్రభుత్వాలు చెప్పే మాటలు ప్రజ లను మోసం చేయడమే. లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయడానికి యోగ్యమైనవిగా ఉన్నాయి. 1973 భూ సంస్కరణల చట్టం ప్రకారం రాష్ట్రంలో 16,62,881 ఎకరాల మిగులు భూమిగా ప్రభుత్వం ప్రకటించి, దాన్ని 8,62,991 ఎకరాలకు ఎందుకు కుదించింది. ఈ భూమిలో కూడా 5,10,989 ఎకరాలను మాత్రమే స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేసింది. ఈ భూములు కూడా పేదల సాగులో ఉన్న భూములే. ఇంకా పంపిణీ చేయవలసినవి 2,29,338 ఎకరాలు ఉన్నాయి. మొదట ప్రకటించిన దాని ప్రకారం అయితే 11 లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ప్రస్తుత మార్పులను గమనించి భూసంస్కరణల సీలింగ్‌ను తగ్గిస్తే ఎన్నోలక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేయవచ్చు. కాఫీ,తేయాకు, పరిశ్రమల పేరుతో బడాపారిశ్రామికవేత్తల వద్ద ఉన్న లక్షలాది ఎకరాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి.ఇవికాక 60 లక్షలపైగా ఉన్న అసైన్డ్ భూముల్లో 25 లక్షల ఎకరాలపైగా భూములు అన్యాక్రాంతమైన భూములను పంపిణీ చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల రికార్డుల ప్రకారం ఆరులక్షల ఎకరాల దేవాలయ భూములున్నాయి. వీటిని పేదలకు పంపిణీ చేస్తే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతోపాటు ఆహార ఉత్పత్తులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది.ఇప్పటికే 41వేల ఎకరాలు ఆక్రమణలకు గురైనాయి. వాటిని స్వాధీనం చేసుకోవాలి.4,45,511 ఎకరాలు వక్ఫ్‌భూములు ఉన్నాయి. వీటిల్లో 31వేల ఎకరాలు అన్యాక్రాంతమైనాయి. వీటినికూడా స్వాధీనం చేసుకుని మొత్తం భూములను గ్రామీణ పేదలకు పంపిణీచేయాలి. కోనేరు రంగారావు భూ కమిషన్ నివేదికప్రకారం రాష్ట్రంలోని ప్రతిగ్రామీణ పేద కుటుంబానికి ఒక ఎకరం భూమిపంపిణీ చేయవచ్చు.దేవాలయాలకు చర్చీలకు, మసీదుల నిర్వహణ బాధ్యతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలి. దేశంలో భూసంస్కరణలు సక్రమంగా అమలు జరగకపోవడానికి, ఇప్పటికీ కొద్దిమంది వద్దే భూమి కేంద్రీకరణ జరగడానికి, సగానికిపైగా గ్రామీణ కుటుంబాలకు సాగు భూమి లేకపోవడానికి ఇప్పటివరకు పాలించిన పాలిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వర్గ స్వభావమే కారణం. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం, తిరిగి అసైన్డ్ భూ ములు అన్యాక్రాంతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలి. ●

# అమెరికాలో బియ్యం కొరత అల్లాడిపోతున్న భారతీయులు

**వాషింగ్టన్, జులై 22:** భారతీయులు ఎక్కడ ఉన్నా ప్రధానంగా తీసుకునే ఆహారం అన్నమే. ముఖ్యంగా దక్షిణ భారయుతీలు బియ్యాన్ని ఎక్కువగా తింటారు. అయితే మనదేశంలో బియ్యం నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. విదేశాల్లో ఉండే భారతీయులు కూడా ఎక్కువగా బియ్యాన్ని వండుకుని తింటారు. అమెరికాలో ఉన్న దాదాపు 90 శాతం మంది భారతీయులు అన్నమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. అయితే అలాంటి ప్రవాస భారతీయులకుఇప్పుడు కొత్త కష్టం వచ్చి



పడింది. బియ్యం కోసం సూపర్ మార్కెట్లకు ఎగబడిపోతున్నారు. దొరికిన వారు దొరికినన్ని బస్తాల బియ్యాన్ని తీసుకుని ఇంట్లో పెట్టుకుంటున్నారు. ఇందుకు మన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ప్రధాన కారణం. దేశంలో బియ్యం ఎగుమతులపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాస్మతి, ఉప్పుడు బియ్యం మినహా మిగతా ఏ రకమైన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయవద్దని నిర్ణయించింది. దేశంలో పెరుగుతున్న బియ్యం ధరలను అదుపు చేసేందుకు మోడీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణమే ప్రస్తుతం అమెరికాలో ఉన్న భారతీయులకు కొత్త తలనొప్పి తీసుకువచ్చింది. బియ్యం ఎగుమతిపై భారత్ విధించిన నిషేధంతో అమెరికాలోని ప్రవాస భారతీయులు ముందు జాగ్రత్తగా భారీగా బియ్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో వెంటనే సూపర్ మార్కెట్ల బాట పట్టారు. దీంతో అక్కడ గందరగోళం తలెత్తింది. ఒక్కక్కరు నెలలకు సరిపోయే బియ్యాన్ని ఇప్పుడే తీసుకువెళుతున్నారు. దీంతో కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో సూపర్ మార్కెట్ల వద్ద జనం భారీగా బారులు తీరారు. దీంతో సూపర్ మార్కెట్ల యజమానులు ఆంక్షలు విధిస్తున్నారు. ఒక్కొక్కరికి కేవలం 5 బస్తాలే ఇస్తామని కొంత మంది చెబుతున్నారు. మరికొంతమంది మాత్రం ఒక్కరికి ఒకే బ్యాగ్ అని బోర్డులు పెడుతున్నారు. దీంతో ప్రవాస భారతీయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం కొరత ఏర్పడుతుందని భావించి ముందుగానే కొందామని వెళుతున్న ప్రవాస భారతీయులకు సూపర్ మార్కెట్లు షాక్ ఇస్తున్నాయి. ఇదే అదనుగా భావించిన సూపర్ మార్కెట్లు ఎన్నారైల నుంచి వస్తున్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటూ బియ్యం ధరలను అమాంతం పెంచేస్తున్నాయి. ఇప్పటివరకు 10 కిలోల బియ్యం ధర 18 డాలర్లు ఉండగా ప్రస్తుతం వాటిని 50 డాలర్లకు పెంచినట్లు కొందరు ట్వీట్లు చేస్తున్నారు. 15 డాలర్ల విలువ గల కిరాణా సామాన్లు కొంటేనే బియ్యం బ్యాగు కొనేందుకు అనుమతి ఇస్తూ కొత్త నిబంధనలు పెడుతున్నాయి. బియ్యం ధరలు, కొనుగోళ్లపై ఆంక్షలు, పెంచుతున్న ధరలపై అమెరికాలో ఉన్న భారతీయులు సోషల్ మీడియా ద్వారా పరిస్థితిని వెల్లడిస్తున్నారు. ఇందుకు సంబంధించి చాలా ట్వీట్లు చేస్తున్నారు.

# మణిపూర్‌లో ఆగని మారణకాండ



## మరో ఇద్దరు యువతులపైనా గ్యాంగ్‌రేప్
## ఇప్పటివరకూ ఆరువేల కేసులు, 40 వేలమంది నిరాశ్రయులు
## 200కు చేరిన మణిపూర్ మృతులు

**ఇంపాల్, జులై 22:** మణిపూర్ హింసాకాండ రెండోరోజు కూడా యధేచ్ఛగా కొనసాగింది. పోలీసుల కళ్లదుటే రెండుతెగలకు చెందిన వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడులకు దిగుతున్నారు.ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను విధ్వంసానికి గురిచేస్తున్నారు. మహిళల నగ్న ఊరేగింపు సంఘటనకు తోడుగా మరికొన్ని సంఘటనలు బయటపడుతున్నాయి. మరో ఇద్దరు యువతులను కూడా అత్యాచారంచేసి చంపివేసినట్లు తెలుస్తోంది. కారు ఢీకొట్టిన ప్రమాదానికి సంబంధించిన కేసులో పెద్దసంఖ్యలో వచ్చిన గ్రూపు మహిళలతోపాటే అక్కడకు చేరుకుని ఇద్దరు యువతులపైనా దాడిచేసి ఆపై అత్యాచారంచేసినట్లు ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. కాంగ్‌పోక్పి జిల్లాలో ఈ ఇద్దరు యువతుల సంఘటన వెలుగులోకి వచ్చింది. యువతుల వయసు 21, 24 ఏళ్లుగా ఉంటాయని తేలింది. కార్‌వాషింగ్ కేంద్రంలో వారుపనిచేస్తున్నారు. ఇంపాల్ తూర్పు జిల్లాలో 40 కిలోమీటర్ల దూరంలో కౌంగ్ మమంగ్ ప్రాంతంలో పనిచేస్తున్న వీరిని ఈడ్చుకుంటూ వెళ్లి హింసించి ఆపై అత్యాచారంచేసినట్లు తేలింది. ఈ గుంపులో వచ్చిన మహిళలే ఇద్దరు యువతులను అక్కడినుంచి లాక్కొని గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పురిగొలిపినట్లు కార్‌వాష్ కేంద్రంలో మరో యువకుడు తెలిపారు. గంటన్నరపాటు ఇద్దరు యువతులపైనా సామూహిక అత్యాచారంచేసినట్లు తేలింది. ఆతర్వాత వారిని బయటకు ఈడ్చుకుంటూ వచ్చి పక్కనే ఉన్న సామిల్ ప్రాంతంలో పడేసారు. వారి దుస్తులు చిరిగిపోయాయి. జుట్టుపట్టి లాక్కుంటూ వెళ్లడంతో వారి జుట్టుకూడా రాలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. యువతుల్లో ఒకరి తల్లి సైకుల్ పోలీస్‌స్టేషన్‌లో మే 17వ తేదీనే ఫిర్యాదుచేసినట్లు తేలింది. ఆమెచేసిన ఫిర్యాదునుత ర్వాత పోరోంపట్‌పోలీస్‌స్టేషన్‌కు బదలాయించారు. వారి మృతదేహాలు ఇప్పటికీ కనిపించలేదు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని ఆమె తల్లి వాపోయింది. మణిపూర్ హింసలో ఇప్పటివరకూ మృతిచెందిన వారి సంఖ్య 200కు పెరిగింది. ఇదే పోలీస్‌స్టేషన్‌లోనే ఇద్దరు మహిళలనున నగ్నంగా ఊరేగించిన ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. మణిపూర్ హింసకు సంబంధించి ఇప్పటివరకూ ఆరువేలకేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ పోలీసులు స్టేషన్ల వారీగా విభజించి పరిశీలనచేస్తున్నారు. వివిధ చట్టాలకింద సెక్షన్లకిందక ఏసులునమోఎదుచేసారు. ఆయుధచోరీ, అరాచకం, దోపిడీ, హత్యలు, మహిళలపై హింస వంటివి ఉన్నాయి. మణిపూర్ హింసకారణంగా సుమారు 40 వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు. 200 మందివరకూ చనిపోయినట్లు తెలుస్తోంది. మైన్మార్‌కు సరిహద్దులోనే రాష్ట్రం ఉంది. కుకీ గిరిజన తెగ గిరిజనేతర తెగతో ఘర్షణలకు దిగుతోంది. మైతీకులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఈ హింస మొదలయింది. 32 లక్షల మంది జనాభా ఉన్న రాష్ట్రంలో హింసను అణిచి వేసేందుకు వేలాది మందిని ఆ ప్రాంతాలకు పంపించి నప్పటికీ ఎక్కడా హింస చల్లారినట్లు కనిపించడం లేదు.



## రూ.2 కోట్లు చెల్లించాలి: పరువు నష్టం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ!

**న్యూఢిల్లీ, జులై22:** పరువు నష్టం కేసులో తెహల్కా పత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ తరుణ్ తేజ్‌పాల్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెహల్కా పత్రిక, తరుణ్‌తేజ్‌పాల్‌తో పాటు మరో ఇద్దరు పాత్రికేయులు రెండు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. 2002లో మేజర్ జనరల్ ఎంఎస్ అహ్లూవాలియాకు పరువు నష్టం కేసు వేశారు. రక్షణరంగానికి సంబంధించిన కొనుగోలు ఒప్పందంలో అహ్లూవాలియా మధ్యవర్తిగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డారంటూ 2001లో తెహల్కా పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ కేసుకు సంబంధించి వాదనలు విన్న కోర్టు రూ.రెండు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. అలాగే ఈ తీవ్రస్థాయి అవినీతి ఆరోపణలతో అహ్లువాలియా ప్రతిష్ట దారుణంగా దెబ్బతిన్నదని వాఖ్యానించింది. ఆయనపై వచ్చిన వార్తలు తప్పని తేలినప్పటికీ ఆయన అనుభవించిన వేదనను మాత్రం నయం చేయలేమంటూ పేర్కొంది.

# బొగ్గు రవాణా కుంభకోణంలో ఇడి కస్టడీకి మహిళా ఐఎఎస్

**రాయ్‌పూర్, జులై 22:** ఛత్తీస్‌ఘర్ ఐఎఎస్ అధికారిణి రాణు సాహును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టుచేసింది. మనీలాండరింగ్ అభియోగాలపై ఆమెను అరెస్టుచేసినట్లు ప్రకటించింది. బొగ్గు సుంకం కుంభకోణంలో ఈ ఐఎఎస్ అధికారిణి అవినీతికి పాల్పడ్డారని, నిధులను బదలాయించారన్న అభియోగాలున్నాయి. వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా ప్రస్తుతం ఉన్న ఆమెను అరెస్టుచేసిన ఇడి అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. విచారణకోసం ఆమెను మూడురోజులపాటు ఇడి కస్టడీకి కోర్టు అనుమతించింది. ఆ రాష్ట్రంలో వరుసగా కుంభకోణానికి సంబంధించి రెండోఐఎఎస్ అధికారి అరెస్టు అయ్యారు. కేంద్ర దర్యాప్తుసంస్థ ఆమె నివాసాల్లో దాడులుచేసిన తర్వాత ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. శనివారం ఉదయమే ఇడి అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. మూడురోజుల కస్టడీకి ఇచ్చారని ఇడి న్యాయవాది సౌరభ్ పాండే తెలిపారు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జిఅజయ్‌సింగ్ రాజ్‌పుత్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. రాయ్‌ఘర్, కోర్బా కలెక్టర్‌గా ఉన్న కాలంలో బొగ్గుసుంకం వసూళ్లకు సంబధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈసొమ్ముతోనే ఆమె స్థిరాస్తులు 5.52కోట్లమేర కొనుగోలుచేసినట్లు ఇడి గుర్తించింది.



ఇడి అధికారులు ఆమెను 14రోజుల కస్టడీకి కోరినా కోర్టు మాత్రం కేవలం 25వరకూ మాత్రమే కస్టడీకి అనుమతించింది. అవాస్తవ ఆరోపణలపై సాహును అరెస్టుచేసారని ఆమె కౌన్సెల్ ఫైజల్ రిజ్వి అన్నారు. దర్యాప్తు ఏజెన్సీకి పూర్తిగా సహ కరించారని, ఆమెకు ఆస్తులు, జనవరిలో సమన్లు జారీచేసినపుడల్లా హాజరయ్యారని గుర్తుచేసారు. అయితే సాహు ఆస్తుల జప్తు చేసినవి ఆమె తల్లిదండ్రులకు చెందినవని తేలింది. ఈ ఆస్తులను 2019కి ముందునుంచే వారికి ఉన్నాయని, ఇడి మాత్రం అవినీతిసొమ్ముతోకొన్నారని ఇడి పిస్తోందన్నారు. ఆమెపై కేసులు రాజకీయంగా నమోదయినవేనని ఆరోపించారు. అంతేకాకుండా ఇడికస్టడీకి పంపించవద్దని ఆమె కోర్టును అభ్యర్థించారు. 2010 ఛత్తీస్‌ఘర్‌కేడర్ ఐఎఎస్ అధికారి అయిన సాహు ప్రస్తుతం వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఉన్నారు. అంతకుముందు ఆమె బొగ్గు నిల్వలు అధికంగా ఉండే కోర్బా, రాయ్‌ఘర్ జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేసారు. అంతకుముందు సమీర్ విష్ణోయిని కూడా అరెస్టు చేసారు. అక్రమంగా టన్నుకు 25 రూపాయలు సుంకం విధించడంద్వారా భారీ సొమ్ము అవినీతికి పాల్పడ్డారని ఇది పెద్ద కుంభకోణం అని ఇడి వాదిస్తోంది. సీనియర్ అధికారులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, దళారులు అనేకమంది ఉన్నారని ఇడి చెపుతోంది. ఇప్పటి వరకూ ఈ కేసులో ఇడి 10 మందిని అరెస్టుచేసింది. అలాగే అక్రమ మద్యం కేసును కూడా విచారిస్తోంది. ఈకేసులో రాయ్‌పూర్ మేయర్ ఐజాజ్ ధేబర్ సోదరుడు అన్వర్ ధేబర్, మార్కెటింగ్ కార్పొరేషన్ ఎండి అరుణపతి త్రిపాఠి మరో ముగ్గురినిఅరెస్టుచేసింది. రెండువేల కోట్ల విలువైన లిక్కర్ స్కామ్‌లో మనీలాండరింగ్ జరిగిందని ఇడి ఆరోపిస్తోంది.

# రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసిన ప్రధాని మోడీ

**జైపూర్, జులై 22:** మణిపూర్ సంఘటనపై వ్యాఖ్యలుచేసిన రాజస్థాన్ మంత్రిని వెంటనే తొలగించిన ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై ఆ ఎమ్మెల్యేకూడా తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గెహ్లోత్ తనవద్ద ఉన్న హోంశాఖను మరొక సమర్థుడైన ఎమ్మెల్యేకు కేటాయించాలంటూ ఎద్దేవాచేసారు. దీనితో ముఖ్యమంత్రి గెహ్లోత్ ఏకంగా ప్రధానిపైనే గురిపెట్టి విమర్శలు సంధించారు. రాష్ట్ర పర్యటనలో రాజస్థాన్‌పై ప్రధానిచేసిన వ్యాఖ్యలు తమ రాష్ట్రప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లయిందని అన్నారు. మణిపూర్‌పై వ్యాఖ్యలుచేసిన ఎమ్మెల్యేలను మంత్రివర్గంనుంచి తొలగించడంతో ఆ మంత్రికూడా ఘాటుగా




రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్

స్పందించారు. హోంశాఖను ముందు సీఎం వదిలేయాలని డిమాండ్‌చేసారు. దీనిపై సిఎం చేసిన వ్యాఖ్యలకు ధీటుగా కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. కాంగ్రెస్ బాస్, ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై మంత్రివర్గంనుంచి తొలగించిన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సాకుగా తీసుకున్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి మణిపూర్ ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్రంలో అత్యాచారాలుపెరిగాయని, సుమారు వందకుపైగా సంఘటనలు జరిగాయని అంగీకరించారని, అలాగే నాలుగువేలకుపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లుచెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానినరేంద్రమోడీమాట్లాడుతూ రాజస్థాన్,ఛత్తీస్‌ఘర్, మణిపూర్‌రాష్ట్రాల్లో శాంతిభద్రతలు పరిరక్షణకు గట్టిచర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో ఏంజరుగుతోంది. 140 కోట్ల ప్రజలు సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశంగా చెప్పారని ఎన్నికలకోసం రాష్ట్రాల్లో పర్యటిస్తున్న మోడీ హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను మాత్రం సందర్శించడంలేదని, రాజకీయ ప్రయోజనాలకోసమే అల్లర్లను రెచ్చగొడుతున్నారన్నారు. మంత్రివర్గం నుంచి తొలగించిన ఎమ్మెల్యే రాజేంద్రసింగ్ గుధాఅసెంబ్లీలో మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలను ప్రస్తావిస్తూ రాష్ట్రంలోకూడా మహిళలపై లైంగిక హింస పెరుగుతోందని, ముఖ్యమంత్రి తన హోం శాఖను మరొక సమర్థుడైనవారికి కేటాయించాలని సూచనలుచేసారు. ముఖ్యమంత్రి అసెంబ్లీకి రారని, ప్రశ్నలకు జవాబివ్వరని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రంలో మన ఆడబిడ్డలకు భద్రత లేదని, ముందు వారి భద్రతకు కృషిచేయాలని గెహ్లోత్‌కు సూచించారు. తనను తొలగించినా లేక జైలులోపెట్టినా అదే మాట్లాడతానని చెప్పారు.

# భారీ కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** కాంగ్రెస్ నేతృత్వంలో గల యూపిఎ పాలనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వం



స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. ఆ కుంభకోణాల కారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్యాంకులు మళ్లీ కోలుకున్నాయని ఇప్పుడు ఈ రంగం మరింత బలోపేతమైందని చెప్పారు. రోజ్‌గార్‌మేళలో భాగంగా శనివారం మరో 70 వేలకు మందికి పైగా ప్రధాని మోడీ వర్చువల్‌గా నియామక పత్రాలు అందచేశారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. గత యుపిఎ హయాంలో బ్యాంకింగ్ రంగం తీవ్రంగా నాశనమైంది. గత ప్రభుత్వాలు పాల్పడిన అతిపెద్ద కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి. ఇది బ్యాంకింగ్‌వెన్నుముక విరిచేసింది అని మోడీ విమర్శించారు.

ఫోన్‌బ్యాంకింగ్‌తో ఆ ప్రభుత్వం రూ.వేల కోట్ల రుణాలను వారికి అనుకూలంగా ఉన్న కొందరు శక్తిమంతమైన నేతలు, కుటుంబాలకు మంజూరు చేయించింది. ఆ రుణాలు తిరిగి రాలేదు. దీంత ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయి. నిరర్థక ఆస్తులు విపరీతంగా పెరిగాయి అని మోడీ ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్యాంకింగ్ రంగంలో దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు ఈ సంరద్భంగా తెలిపారు. బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచడంతో ఈ రంగం కోలుకోందన్నారు. తమ ప్రభుత్వం చేపట్టాన చర్యలతో ఇప్పుడు బ్యాంకులు రికార్డు లాభాలు నమోదు చేస్తున్నాయన్నారు. ముద్రా స్కీమ్ వంటి పథకాలతో పేద, అసంఘటిత రంగ కార్మికులకు రుణాలు అందుతున్నాయన్నారు.

# ప్రత్యక్ష సాక్షి లేకపోతే నేరానికి గల కారణమే కీలకం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 22:** ఒకనేరం జరిగితే దాన్ని నిరూపించడానికి ప్రత్యక్ష సాక్షులు లేని సమయంలో కనీసం ఆ ఘటనను ప్రేరేపించడానికి కారణాన్నైనా రుజువు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నాటి హత్య కేసులో దోషిగా తేలిన ఓ వ్యక్తితన శిక్షను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి తన మేనల్లుడిని హత్య చేశారంటూ 2008లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.



విధుల నుంచి ఇంటికి తిరిగివసునతన్న తన మేనల్లుడిని అతడి స్నేహితుడు దాడి చేసి చంపేశాడని తాను ఘటనస్థలికి వెళ్లేసరికి నిందితుడు పారిపోయాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఘటనాస్థలంలో ఆయుధం దొరికింది. కేసు నమోదు చేసి పోలీసులు మృతుడి స్నేహితుడుని అరెస్టు చేశారు. ఆ తర్వాత విచారణ చేపట్టిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అతడిని దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీనిపై ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది ఈ కేసులో మృతుడి మామ చెప్పిన వాంగ్మూలాన్ని నమ్మలేం. నేరారోపణకు అది సరైన ఆధారం కాదు. ఈ కేసులో నేరాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరు. సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు నేరానికి గల కారణం కీలకంగా మారుతుంది. దాన్ని ప్రాసిక్యూషన్ నిరూపించాలి. ఇక మృతుడికి నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు. అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నిరూపించాలి. ఇక మృతుడికి, నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నివేదికలో తేలినట్లు ధర్మాసనం గుర్తించింది. నిందితుడు ఏ కారణం లేకుండా తన స్నేహితుడిని ఎందుకు చంపుతాడన్నది ప్రాసిక్యూషన్ రుజువు చేయలేదు అని కోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తున్నట్లు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# రాజస్థాన్ రాజకీయాల్లో పెను తుఫానుగా మణిపూర్ ఘటన , మంత్రికి ఉద్వాసన

**జైపూర్, జులై 22:** ఈ యేడాది చివరలో ఎన్నికలు జరగనున్న వేళ రాజస్థాన్‌లో రోజురోజుకు రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే సొంత పార్టీలో సచిల్ పైలట్ వర్గంతో అంతర్గత పోరు ఎదుర్కొంటున్న సిఎం అశోక్ గెహ్లోట్ తాజాగా ఓ మంత్రిని పదవి నుంచి తొలగించారు. మణిపూర్ ఘటనపై రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు నిరసనలు తెలిపారు. అదే సమయంలో కలగచేసుకున్న మంత్రి రాజేంద్ర గుడా రాజస్థాన్‌లోనే మహిళలకు రక్షణ లేదని అలాంటి వారు మణిపూర్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మణిపూర్ ఘటనలపై మాట్లాడే కాంగ్రెస్ నేతలు రాజస్థాన్‌లో జరుగుతున్న ఘటనలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని సొంత పార్టీ నేత అనడంతో రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే రాజేంద్రగుడాను మంత్రి పదవి నుంచి సిఎం అశోక్ గెహ్లోట్ తొలగించారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని వ్యాఖ్యలు రాజస్థాన్ ప్రజల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. అదే సమయంలో రెండున్నర నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా ప్రధాని స్పందించలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌లో అంత హింస జరిగితే కొన్ని సెకన్లలో మాత్రమే మోడీ మాట్లాడారని అందులో కూడా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అంటూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పేరు చెబుతూ రాజకీయం చేశారని విమర్శించారు. ఇలాంటి ప్రధానమంత్రిని తానెప్పుడూ చూడలేదని ఆక్షేపించారు.

# అదుపు తప్పి చెరువులో పడిపోయిన బస్సు 17 మంది మృతి, మరో 12 మందికి తీవ్రగాయాలు

**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని జలఖాతిసదర్ ఉపజిల్లా ప్రాంతంలోని ఛాద్రకాంద ప్రాంతంలో రోడ్డుపై వెళుతున్న బస్సు పక్కనే ఉన్న చెరువులోకి పడిపోవడంతో 17 మంది చనిపోయారు. మరో 12 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు మైనర్లు, ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. బరిషాల్



ప్రాంతానికి చెందిన బస్సు హండారియా ఉపజిల్లానుంచి పిరోజ్‌పూర్‌ప్రాంతానికి వెళుతోంది. మార్గమధ్యంలో బస్సు అదుపు తప్పడంతో చక్రాలు రోడ్డుచివరికి వెళ్లిపోయి బస్సు ఒరిగిపోవడంతో చెరువులో పడిపోయింది. శనివారం ఉదయం 9.55 గంటలకు ఈప్రమాదంజరిగింది. ప్రమాదానికి ముందు ఒక ఆటోరిక్షాకు సైడ్ ఇచ్చేందకు యత్నించాడని, దీనితో అదుపు తప్పి చెరువులోపడిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు గాయాలపాలయ్యారు. వీరందరిని ఝలఖాతి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చెరువులోనుంచి మృతదేహాలనుప్రస్తుతం వెలికితీస్తున్నారు. బషర్ స్మృతి పరిభన్‌కు చెందిన ఈ బస్సు 60 నుంచి 70 మందితో వెళుతున్నట్లు తేలింది. ఇప్పటివరకూ 13 మృతదేహాలను వెలికితీసారు. మరో నలుగురు ఆసుపత్రిలో చనిపోయినట్లు జిల్లాసివిల్ సర్జన్ డా.జహీరుల్ ఇస్లామ్ తెలిపారు. ఈప్రమాదంతో ఖుల్నా, జలఖతి హైవేపై ట్రాఫిక్‌ను మూసివేసారు. దీనితో ఇరువైపులా వందలాది వాహనాలు చిక్కుకుపోయాయి.

# కోర్టు అనుమతిలేకుండా మాలిక్‌ను తెచ్చినందుకు నలుగురు సస్పెన్షన్

**న్యూఢిల్లీ,జులై 22:** జమ్ముకాశ్మీర్ లిబరేషన్‌ఫ్రంట్ ఛైర్మన్ యాసిన్‌మాలిక్‌సుప్రీంకోర్టులో హాజరు అయిన సంఘటనకు సంబంధించి ఢిల్లీ జైళ్లశాఖ నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసింది. వీరిలో ఒక డిప్యూటి సూపరింటెండెంట్‌కూడా ఉన్నారు. ఢిల్లీలోని తీహార్‌జైలులో జీవితఖైదు శిక్షను మాలిక్ అనుభవిస్తున్న సంగతి



తెలిసిందే. మాలిక్ హటాత్తుగా క్రిక్కిరిసిన కోర్టురూమ్‌లో హాజరుకావడంపై జైలు అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఉగ్రవాదులకు నిధుల సమీకరణ, సాయం కేసులో అత్యంతభద్రత కలిగిన తీహార్‌జైలులో జీవితఖైదుశిక్షను అనుభవిస్తున్నారు. కోర్టు అనుమతి లేకుండా మాలిక్‌ను జైలు నుంచి బయటకు తీసుకురావడంపై జైలు అధికారులు నలుగురినీ సస్పెండ్‌చేసారు. కోర్టు హాలులోకి ప్రవేశించి మాలిక్ అందరినీ ఆశ్చర్యపరిచారు. డిఎస్‌పితోపాటు ఇద్దరు ఎఎస్‌పిలు, ఒక హెడ్ వార్డర్‌ను అప్పటికప్పుడు సస్పెండ్‌చేసారు. బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించినందుకుగాను వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. డిఐజి రాజీవ్‌సింగ్ ఈ సంఘటనపై విచారణనిర్వహిస్తారని ప్రకటించారు. మూడురోజుల్లో జైళ్లశాఖ డిజిపికినివేదిక అందించాల్సి ఉంటుంది. హైరిస్క్ ఉన్న నిందితులను కోర్టురూమ్‌లోకి అనుమతించేముందు కోర్టు అనుమతులు అవసరమని సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహాతా వాదించారు. అయితే కోర్టు బెంచ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్‌దత్తాలు మాట్లాడుతూ కోర్టు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అలాగే తనకేసును మాలిక్ వాదించుకునేందుకు కూడా కోర్టు ఎలాంటి ఉత్తర్వులివ్వలేదని వెల్లడించారు. 1989లో కేంద్ర మంత్రిమ ఉఫ్తీ మహ్మద్‌సయీద్‌కుమార్తె రుబైయా సయీద్‌ను కిడ్నాప్‌చేసిన కేసులో సిబిఐ చేసిన అప్పీలు కేసులో వాదించేందుకు మాలిక్ సుప్రీంకోర్టుకు వచ్చాడని తేలింది.అయితే కోర్టు మాలిక్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని బెంచ్‌స్పష్టంచేసింది. దీనితో బాధ్యతారాహిత్యం కింద ముందు నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసారు.

# సుదీర్ఘకాలం పనిచేసిన మూడో సిఎంగా నవీన్ పట్నాయక్

**భువనేశ్వర్, జులై 22:** దేశంలో అత్యధిక పర్యాయాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన మూడో ముఖ్యమంత్రిగా ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రికార్డు సాధించారు. వరుసగాఐదోసారి ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకూ సిక్కిం సిఎం పవన్ కుమార్ చామ్లింగ్ అత్యధిక కాలం సిఎంగాపనిచేసారు. అలాగే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు కూడా అత్యధిక పర్యాయాలు సీఎంగాపనిచేసారు. 1994నుంచి సిక్కింకు ముఖ్యమంత్రిగా పవన్‌కుమార్



2019 వరకూ కొనసాగారు. సిక్కిం డెమక్రటిక్ ఫ్రంట్‌కు అధ్యక్షుడుగా కూడా పవన్‌కుమార్ పనిచేసారు. ఆయనే వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఉన్నారు. అదేవిధంగా శ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రిగామార్క్సిస్టు పార్టీ నాయకుడు కమ్యూనిస్టు కార్యకర్త జ్యోతిబసు సుదీర్ఘకాలం పనిచేసారు. 1977 నుంచి 2000వ సంవత్సరం వరకూ జ్యోతిబసు ఏకధాటిగా ముఖ్యమంత్రిగాపనిచేసారు. భారత కమ్యూనిస్టుపార్టీకి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగాపనిచేసిన జ్యోతిబసు తన వామపక్ష సిద్ధాంతాలతో బెంగాల్‌ను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పాలించారు. ఇపుడు ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కూడా మూడో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఐదుసార్లుముఖ్యమంత్రిగా కొనసాగిన పట్నాయక్ రాష్ట్రంలో బిజెడి ప్రతిష్టను ఇనుమడింపచేసుకుంటూ రాష్ట్రావసరాలకే ప్రాధాన్యం ఇస్తూ కొనసాగారు. ముఖ్యమంత్రిగా పట్నాయక్ 23 ఏళ్ల 138 రోజులపాటు ముఖ్యమంత్రిగాపనిచేసారు. బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసును కూడా అధిగమించారు. అయితే సిక్కింనుంచి ఎన్నికైన పవన్ కుమార్ చామ్లింగ్ 24 ఏళ్ల 166 రోజులపాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు. భారత దేశంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ముఖ్యమంత్రుల జాబితాలో ఇపుడు నవీన్‌పట్నాయక్‌కూడా చేరారు. బిజెపితో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూనే నవీన్ అవసరసమయాల్లో బిజెపికి బయటినుంచి మద్దతిస్తూ ప్రాధాన్యం ఇచ్చారు.

# బంగ్లాదేశ్‌లో దుర్గా విగ్రహాలధ్వంసం - నిందితుడి అరెస్టు

**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని బ్రహ్మాన్‌బరియా జిల్లాలో హిందూ దేవాలయాన్ని ఒక 36 ఏళ్ల వ్యక్తిధ్వంసంచేసాడు. మూడురోజులక్రితమే ఈసంఘటన జరిగినా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనితో స్థానిక హిందూ మతస్థుల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. నియామట్‌పూర్‌దుర్గా మందిరంలోని విగ్రహాలను ధ్వంసంచేసారు. ఖలీల్‌మియాగా నిందితుడిని గుర్తించారు. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు రంగ ప్రవేశం చేసి పోలీసులకు సహకరించి నిందితుడిని వెంటాడిపట్టుకున్నారు. జిల్లా ఎసనఈప వమ్మద్ శకావత్ హుస్సేన్ నిందితుడు మియాను అరెస్టుచేసినట్లు వెల్లడించారు. ఈ దుశ్చర్యకు కారణాలు దర్యాప్తులో వెల్లడి అవుతుందన్నారు. నిమత్‌పూర్ సర్వజనీన్ దుర్గా మందిర అధ్యక్షుడు జగదీష్ దాస్‌మాట్లాడుతూ హటాత్తుగా జరిగిన ఈ విధ్వంసం స్థానికుల్లో తీవ్ర ఉద్రిక్తతలను రేకెత్తించిందని చెప్పారు. నిమట్‌పూర్‌గ్రామంలో తన సోదరి ఇంటికి ఖలీల్‌మియా వచ్చాడని, స్థానికులతో వాగ్వాదం జరిగిందని, క్రమేపీ వివాదంపెరిగి చివరకు విగ్రహాలను ధ్వంసంచేసేస్థాయికి వెళ్లిందని,మందిరంలో విగ్రహాలను ధ్వంసంచేసాడని తెలిపారు.

# ఆహారోత్పత్తుల గిడ్డంగులపై రష్యా బాంబుల వర్షం

**మాస్కో, జులై 22:** ఐక్యరాజ్యసమితిమధ్యవర్తిత్వంతో కుదిరిన ధాన్యం ఒప్పందంనుంచి వైదొలిగిన రష్యా ఉక్రెయిన్‌రేవుపట్టణాలపై విరుచుకుపడింది. ముఖ్యంగా ఓడెసా నగరంలో ఎగుమతికి సిద్ధంగా ఉన్న



ఆహారధాన్యాల గిడ్డంగులే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. శత్రువు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నదని ఉక్రెయిన్ రక్షణశాఖప్రకటించింది. ధాన్య ఒప్పందానికి సంబంధించిన మౌలిక సదుపాయాలనే లక్ష్యంగాచేసుకుందని ఉక్రెయిన్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధంలో పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని రష్యా సైనికదళాల సమర్థతను ఎప్పటికప్పుడు విమర్శిస్తున్న రిటైర్డ్ భద్రతా అధికారి ఇగోర్‌ను మాస్కో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై ఉగ్రవాద ఆరోపణలు నమోదుచేసారు. ఇగోర్ చెచెన్ వేర్పాటువాదులకు వ్యతిరేకంగా రష్యా గతంలోజరిపిన యుద్ధాల్లో పాల్గొన్నారు. సైన్యం నుంచి రిటైర్ అయిన తర్వాత వాగ్నర్ ముఠా అధినేత ప్రిగోజిన్‌లాగే ప్రత్యేక కిరాయి సైన్యం ఏర్పాటుచేసారు. ఈ ముఠా 2014లో క్రిమియా ఆక్రమణల్లో పాల్గొంది.

# భక్తులతో పోటెత్తిన చిన్న తిరుపతి ఆలయం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయం భక్తలతో పోటెత్తింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడం తో వేకువజాము నుండి భక్తులు క్యూ లైన్ లో క్యూలు కట్టారు. శేషాచల కొండ భక్తుల వాహనాలతో కిక్కిరిసింది. కేశఖండన క్యూలైన్లు,టికెట్ కౌంటర్లు దర్శనం క్యూలైన్లు,అల్టిమేట్ కళ్యాణమండపం ఆవరణ, ప్రసాదం కౌంటర్లు, భక్తులతో పోటెత్తాయి. ఆలయ అధికారులు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆలయ ఈ ఓ వేంద్ర త్రినాథరావు భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు, అలాగే 10 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# పెరుగుతున్న గోదావరి





ప్రభాతవార్త నరసాపురం: వేలేరుపాడు కుక్కునూరు ప్రాంతాలలో ఎగువన భారీ వర్షాలు కురవడంతో గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. పోలవరం వద్ద దాదాపు 7 లక్షల క్యూసెక్కుల నీరు ను శనివారం సాయంత్రం విడుదల చేశారు. దీంతో గోదావరికి వరద పోటు పెరుగుతోంది . నరసాపురం వద్ద శనివారం పంటి ప్రయాణం యధావిధిగా సాగిన రానున్న రోజుల్లో వరద ప్రభావం పెరిగి గోదావరిపై ప్రయాణం ఆగిపోయే అవకాశం లేకపోలేదు . భద్రాచలం వద్ద విజేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది .దీంతో అధికారులు పూర్తిగా అప్రమత్తమయ్యారు.

# లంకల్లో అప్రమత్తత

## - అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు
## - కలెక్టర్ ప్రశాంతి కాజ్ వే పరిశీలన



పాలకొల్లు /ఎలమంచిలి ప్రభాతవార్త : వరద ముంపునకు గురయ్యే గ్రామాల్లో అవసరమైన వరద సహాయక చర్యలలో పాల్గొనే అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు . శనివారం యలమంచిలి మండలం కనకాయలంక గ్రామంలో కాజ్ వే, గోదావరి ఉధృతిని జిల్లా కలెక్టరు పరిశీలించి, అక్కడ ఉన్న ప్రజలతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. గోదావరి ఉధృతి నిలకడగా ఉండి తగ్గు ముఖం పడుతుందని మాకు ఏమీ పర్వాలేదని ప్రజలు జిల్లా కలెక్టరుకు తెలిపారు. జిల్లా కలెక్టరు స్పందిస్తూ అప్రమత్తంగా ఉండాలని పుకార్లు వదంతులు నమ్మవద్దని, అధికారులు సూచనలు, సలహాలు పాటించి అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టరు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులను ఎదుర్కోవటానికైనా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, అవసరమైతే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు రావడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు వరద సహాయ, పునరావాస కార్యక్రమాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్వర్తించాలన్నారు. వరద ప్రభావానికి గురయ్యే గ్రామాలలో నిత్యావసర వస్తువులు, కాయకూరలు, గ్యాస్ బండలు, వాటర్ ప్యాకెట్స్ తదితర వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖాధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. తుఫాన్ రక్షిత భవనాలు, ప్రభుత్వ భవనాలు, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికిన రిపేర్లు ఉంటే పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల మందులను, అలాగే పాముకాటు విరుగుడు మందును ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట మండల ప్రత్యేక అధికారి,గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి. వెంకటరమణ, తహశీల్దారు సునీల్ కుమార్, యంపిడివో సి హెచ్ త్రిశూల పాణి, మత్స్యశాఖ అధికారి ఏ డి ఏడుకొండలు, సంబంధిత అధికారులు, పోలీసు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న సురక్షే అక్కా చెల్లమ్మల సంరక్ష ఎమ్మెల్యే తలారి హితవు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలంలోని నారాయణ పురం గ్రామపంచాయతీలో శనివారం ఉదయం జగనన్న సురక్ష కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 3648 కిలోమీటర్లు పాదయాత్రలో మీలాంటి అక్కాచెల్లెళ్లకు రైతులకు విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం అధికారం వచ్చిన వెంటనే సమస్యలను వంద రోజుల్లో పరిష్కరించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై 3 లక్షల15 వేల కోట్లు వ్యత్యాసించి డిబిటిలు ద్వారా నేరుగా పథకాలను మీ అకౌంట్లోనే వేయడం జరిగింది అన్నారు. అనంతరం గ్రామంలో అర్హులైన ప్రజలకు సచివాలయ వ్యవస్థ ద్వారా కావలసిన ధ్రువపత్రాలను అర్హులైన వారికి అందజేశారు. మీ సమస్యలు తెలుసుకోవడం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఈ కార్యక్రమంలో అందరూ లబ్ధి పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ జగనన్న సురక్షే అక్క చెల్లెమ్మల సంరక్ష అని హితువు పలికారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వివిధ శాఖల డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# డ్వాక్రా నిధులు జమ చేయకపోవడంపై ఫిర్యాదు

ఆగిరిపల్లి జూలై 22 ప్రభాతవార్త. :ఆగిరిపల్లి యూనియన్ బ్యాంకు పరిధిలో మూడు గ్రామాల్లో డ్వాక్రా మహిళల జమ చేసిన సొమ్మును బ్యాంకులో కట్టకుండా ఉండిన వారిపై యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం జగన్ మోహన్ రావు శనివారం స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశారు. డ్వాక్రా మహిళలకు సంబంధించి రుణ ఖాతాలను వివిధ గ్రామాల్లో యూనియన్ బ్యాంకు చెందిన ప్రైవేటు వ్యక్తులు అయిన బిజినెస్ కరస్పాండెంట్లు డ్వాక్రా మహిళల వద్ద గ్రూపు డబ్బులను సేకరించి ప్రతి నెలలో బ్యాంకు నందు జమ చేయుటకు నియమించడం జరిగింది. నరసింగపాలెం లో 35 డ్వాక్రా గ్రూపులకు చెందిన 76,43,775 రూపాయలు, సద్గురులో 23 డ్వాక్రా గ్రూపులకు చెందిన 30,21,420 రూపాయలు, తోటపల్లిలో 10 డ్వాక్రా గ్రూపులకు చెందిన 2,28,100 రూపాయలు మొత్తం 1,08,93,295 రూపాయలు బ్యాంకు నందు జమ చేయకుండా నిధులు దుర్వినియోగం చేసినట్లుగా మేనేజర్ ఫిర్యాదు చేశారు. కేసును ఎస్సై నమోదు చేశారు.

# దమ్ము చక్రాలతో తిరిగితే చర్యలు



చాట్రాయి, జులై 22, ప్రభాతవార్త : ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను పెట్టుకుని రోడ్లపై తిరిగితే చర్యలు తీసుకుంటామని చాట్రాయి ఎస్ఐ స్వామి హెచ్చరించారు. బూరుగు గూడెం నుంచి పోతనపల్లి వెళ్లే రోడ్డులో దమ్ము చక్రాలతో తిరుగుతూ రోడ్డును గుల్ల చేస్తున్న ట్రాక్టర్ను ఆపారు. ఈ విధంగా మండలంలో అన్ని గ్రామాలలో దమ్ము చక్రాలను రోడ్లపై తిరుగుతూ రోడ్డును గుల్ల చేస్తున్నారని దీనిపై పూర్తి స్థాయిలో నిఘా పెడుతున్నట్టు చెప్పారు. రోడ్డుపై తిరిగితే ట్రాక్టర్లు సీజ్ చేసి జరిమానాలు విధిస్తామని చెప్పారు. నిత్యము కానిస్టేబుల్ గ్రామాల్లో తిరుగుతారని టాక్టర్ యజమానులు దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్తికి నష్టం చేకురిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలి



కోటపాడు(చాట్రాయి), జులై 22, ప్రభాతవార్త : అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్ర బోయిన వెంకటేశ్వరావు అన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం కోటపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అవినీతి పెచ్చుమీరి పోయిందని ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. అవినీతి సొమ్ముతో తిరిగి ఎన్నికలకు సమయత్వం అవుతున్నారని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు ఆగడాలు నాలుగేళ్లలో పెరిగిపోయాయని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేసి పాలన సాగించాలనే లక్ష్యంతో ఉన్నారని చెప్పారు. ప్రజలకు తాయిలాలు చూపిస్తూ తిమింగలాలలా రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం అవినీతిపై తెలుగుదేశం పార్టీ పోరాటాలు సాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, ఏలూరు పార్లమెంటరీ తెలుగు రైతు ఉపాధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, బెనర్జీ, మోరంపూడి జయరాం, కృష్ణారావు పాలెం సర్పంచ్ చిమటబోయిన పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అత్యాచారం కేసులో నిందితులు అరెస్ట్

మండవల్లి జూలై 22 (ప్రభాతవార్త) : పదేళ్ల బాలికపై పెద్దమ్మ కుమారుడు, మరో ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారం చేసిన కేసులో ఇద్దరు ముద్దాయిలను శనివారం మధ్యాహ్నం మండవల్లి ఎస్ఐ టి.రామకృష్ణ అరెస్టు చేసినట్లు ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఈ అగాయిత్యానికి పాల్పడిన నిందితులు చంద్రాల అబ్రహం ,భైరవపట్నం గ్రామానికి చెందిన పఠాన్ ఖాదర్ లను ఈరోజు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి, వీరిపై అత్యాచారం , ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు వివరించారు. అనంతరం కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. స్థానిక పోలీసుల కథనం మేరకు ఫిర్యాది అయిన బడుగు మేరీ ఆమె భర్త కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఉంటూ చేపల చెరువుల మీద కాపలాగా ఉండటంతో వారి కూతురు చదువుకు ఇబ్బంది కలగకూడదు అనే ఉద్దేశ్యముతో వారి అమ్మాయి ని మండవల్లి గ్రామంలో బాలిక హాస్టల్ లో జాయిన్ చేశారని, ఇప్పుడు ఆ అమ్మాయి 5వ తరగతి చదువుతుంది. మేరీ అక్క అయిన చంద్రాల జోజమ్మ అను ఆమె కూడా ఆమె భర్త తో గొడవ పడి మండవల్లి గ్రామంలో సాంఘిక సంక్షేమశాఖ బాలిక హాస్టల్ దగ్గర లో ఆమె కొడుకు రాంబాబు (అబ్రహం )అద్దెకు ఉంటుంది. అయితే చంద్రాల జోజమ్మ హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన చెల్లెలు కూతురును సెలవు రోజులలో తన ఇంటికి తీసుకు వచ్చి ఒక రోజు ఉంఛి మరలా హాస్టల్ కి పంపించేస్తూ ఉంటుంది. దానిని అదునుగా భావించిన చంద్రాల జోజమ్మ దగ్గర ఉండే ఆమె రెండోవ కుమారుడు రాంబాబు,అబ్రహం జోజమ్మ ఇంటి దగ్గర లేని సమయములో హాస్టల్ దగ్గరకు వెళ్ళి తన చెల్లెలు ఆయిన బడుగు మేరీ యొక్క కూతురును వాళ్ళ ఇంటికి తీసుకు వచ్చి బలవంతముగా, శారీరకంగా అనుభవించడం మొదలు పెట్టాడు. ఆ క్రమములో ఈనెల 16వ తేదీన మేరీ కూతుర్ని హాస్టల్ దగ్గర నుండి తీసుకుని వచ్చి తాను శారీరకంగా కోరిక తీర్చుకుని తనతో పాటు తనకు తెలిసిన ఖాదర ఖాన్ మరొక అతనితో కలిసి మూకుమ్మడి గా మానభంగం చేశాడని తెలిపారు. ఈ విషయమై మేరి 21వ తేదీ సాయంత్రం 5 గంటలకు మండవల్లి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేస్ నమోదు చేశామన్నారు. ఈ కేస్ ను ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు దర్యాప్తు చేసి 24 గంటల లోపు పైన పేర్కొన్న ఇద్దరు ముద్దాయిలను మండవల్లి గ్రామములో ఉన్న రైల్వే స్టేషన్ లో శనివారం మధ్యాహ్నం అరెస్ట్ చేసినట్లు వివరించారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అదేవిధంగా హాస్టల్ వార్డెన్ లు విద్యార్థులను ఎవ్వరి వెనకాల పడితే వారి వెనకాల పంపకుడదన్నారు. విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్పి శ్రీనివాసులు కోరారు.

# చిన్న వెంకన్నను దర్శించుకున్న దేవాదాయ కమిషనర్



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి శనివారం సాయంత్రం దేవాలయ శాఖ కమిషనర్ యస్ సత్యనారాయణ ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ ఈ ఓ వేంద్ర త్రినాథరావు పండితులు పూర్ణ కుంభం స్వాగతం పలకగా స్వామివారిని అలివేలుమంగా పద్మావతి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించి వేద ఆశీర్వచనాలు అందించి ప్రసాదాలను అందజేశారు. ఈ ఓ త్రినాథరావు స్వామివారి జ్ఞాపకను అందించారు. ఈ క్రమంలో ఆలయ సిబ్బంది ఉన్నారు.

# వై ఎన్ కళాశాలలో ఘనంగా జరిగిన స్నాతకోత్సవం



ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో నేడు 11,12 మరియు 13 వ సంవత్సర స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజమహేంద్రవరం ఆది కవి నన్నయ విశ్వ విధ్యాలయ ఉప కులపతి, ఆచార్య కె. పద్మరాజు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఈయన ప్రసంగిస్తూ, 'చేతిలో డిగ్రీ పట్టా ఉన్నా, ఉద్యోగం ఉన్నా, నీతి, నిజాయితీ లేకుంటే అభివృద్ధి చెందలేమని, యువత జీవిత లక్ష్యాన్ని యేర్పరచుకుని కృషి, పట్టుదలతో దానిని సాధించి ,సమ సమాజ నిర్మాణంలోప్రముఖ పాత్ర పోషిస్తూ, భావితరాల వారికీ మార్గ దర్శకంగా ఉండాలని' అన్నారు. నర్సాపురం సబ్ కలెక్టర్ మరియు వై ఎన్ కళాశాల ఎక్స్ ఆఫీషియో ప్రెసిడెంట్ శ్రీ. మల్లవరపు సూర్య తేజ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, మాట్లాడుతూ , 'విధ్యార్థిని, విధ్యార్థులు ఉధ్యోగ మరియు వ్యాపార నిర్వహణా నైపుణ్యాలను పె%శీ%పొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, తద్వారా మీ క్రింది తరాల వారికి ఆదర్శంగా ఉండాలని' అన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమములో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు, కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.పి.వి.అప్పారావు పాల్గొని ప్రసంగించారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కొప్పినీడి రమణ రిపోర్ట్ ను అంధించారు. తదనంతరం విశ్వ విధ్యాలయ ఉప కులపతి ఆచార్య కె. పద్మరాజు చేతుల మీదుగా కళాశాల మేగజైన్ ను విడుదల చేశారు. అటుపిమ్మట మేనేజ్ మెంట్ వారు అతిధులను ఘనంగా సన్మానించారు. విధ్యార్థినీ, విధ్యార్డులకు బంగారు, వెండి మరియు డిగ్రీ పట్టాలను పంపిణీ చేశారు. కళాశాల పూర్వ వైస్ ప్రెసిడెంట్ జి.వి.కె.రామారావు, కళాశాల ఏకడమిక్ మరియు రీసర్చ్ ఎడ్వైజర్, ఆర్.వి. సుబ్బారావు, కళాశాల వైస్-ప్రిన్సిపల్స్ డా.చింతపల్లి కనకారావు, బెజవాడ వెంకటరత్నం, పి జి డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, ఎడిషనల్ కంట్రోలర్ జి రంగబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విధ్యార్థిని విధార్థులు పాల్గొన్నారు.





## వరి సాగు పై శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం



పెనుమంట్ర, జులై-22, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నందు "శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం సహ పరిశోధన సంచాలకులు డా.ఎం.భరతలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా డా.ఎం.భరతలక్ష్మి మాట్లాడుతూ పరిశోధనా స్థానం నుండి ఎం.టి.యు 1271 అనే ఒక నూతన రకం విడుదల చేయబడటం మన పరిశోధనా స్థానానికే కాకుండా, మన జిల్లాకు కూడా గర్వకారణమని అన్నారు. ఈ రకం రూపకల్పనలో కృషి చేసిన శాస్త్రవేత్తలందరికీ సభాముఖంగా అభినందనలు తెలియజేశారు. ప్రస్తుత లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు లక్ష హెక్టార్లలో ఎం.టి.యు 1318 వరి రకం సాగుచేయబడుతుంది కనుక, వ్యవసాయ శాఖ వారు ఈ రకం సాగులో పాటించవలసిన ప్రత్యేకమైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేయవలసిన అవసరం ఎంతైన ఉన్నదని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో లోని పంటలు, వాతావరణ పరిస్థితులు మరియు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ వరి పంట ప్రస్తుతం నారుమడి దశ నుండి నాటువేసే దశ లో ఉన్నదని, ఒక్క తాడేపల్లిగూడెం డివిజన్ లో మాత్రం ముందుగా నాట్లు పడటం వల్ల పంట పిలకలు కట్టే దశలో ఉన్నదని తెలిపారు. గత సంవత్సరం ఎదురైనా అనుభవాల దృష్ట్యా వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న పొలం బడి కార్యక్రమంలో డివిజన్ కి ఒకరు చొప్పున తప్పనిసరిగా శాస్త్రవేత్తలు హాజరు కావాలని కోరారు. ప్రధాన శాస్త్రవేత్త (వరి) డా. టి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సార్వాలో చాలా చోట్ల రైతులు స్వర్ణ రకానికి ప్రత్యామ్నాయంగా ఎం.టి.యు- 1318 ని సాగుచేసినట్లుగా తెలియజేశారు. ఈ రకం సాగుచేసే రైతులు ఎకరాకు సిఫారసుచేసిన 36 కిలోల నత్రజనికి బదులుగా 24 కిలోల నత్రజని మాత్రమే మూడు దఫాలుగా కాక కేవలం రెండు దపాలుగా నాటి సమయంలోనూ, చిరుపొట్ట దశలోనూ వేసుకోవాలని తెలిపారు. లేని పక్కలో పంటకాలం పెరిగే అవకాశం తో పాటూ, ఎండు తెగులు, మానుకాయ ఆశించే అవకాశం ఉన్నదని తెలిపారు. అంతే కాక నూతనంగా విడుదలచేయబడిన ఎం.టి.యు 1271 రకం యొక్క గుణగణాలను గురించి విస్తరణ అధికారులకు వివరించారు. ఇతర శాస్త్రవేత్తలు డా. ఎం. శ్రీనివాస్, డా. వి. భువనేశ్వరి, డా.ఎన్., శ్రీనివాస రావు, డా.ఎ.ఆనంద్ కుమార్ లు ప్రస్తుతం వరి పంటలో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, ఎలుకల నివారణ, సస్యరక్షణ వంటి సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా. తెలియజేసారు. కార్యక్రమం లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా. ఎం.వి. కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) వారు సమన్వయకర్తగా వ్యవహరించి కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.



భీమవరం జులై 22 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్టణంలో శనివారం పదో వార్డు, 23వ వార్డు, 36వ వార్డులలో జరిగిన జగనన్న సురక్ష సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఈ నాలుగేళ్ల పాలనలో 98 శాతానికి పైగా అమలు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు నేరుగా మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాలకు మూడు లక్షల కోట్లకు పైగానే నగదును జమ చేయడం జరిగిందని అన్నారు. అయితే పేదలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేలు చేస్తుంటే సహించలేని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏదో విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దించేయాలని చూస్తున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో ఏనాడైనా పేదలకు ఒక సెంటు స్థలం ఇచ్చారా అని ప్రశ్నించారు, జీతాలు పెంచాలని అంగన్వాడీలు హైదరాబాద్ వెళ్లి ఆందోళన చేసిన సమయంలో వారిని గుర్రాలతో తొక్కిన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని రైతులు ఆందోళన చేస్తున్నప్పుడు వారిని తుపాకీతో కాల్చారని ఆ విషయాన్ని కూడా రైతులు ఇంకా మర్చిపోలేదని అన్నారు. 2014 ఎన్నికలలో 600 పైగానే హామీలను ఇచ్చి చంద్రబాబు రైతులను, మహిళలను, విద్యార్థులను మోసం చేశారని విమర్శించారు. ఇటువంటి ప్రజా ద్రోహి చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ జతకట్టి ఇద్దరూ కలిసి పేదలకు మేలు జరగకుండా కుట్ర చేస్తున్నారని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలంతా ఆయన వైపే ఉన్నారని మరోసారి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో లక్ష నుండి 5 లక్షల వరకు వారికి మేలు చేసేందుకు నవరత్న పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇల్లు లేని పేదలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మొదటి విడత గృహ నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. జగనన్న సురక్ష పథకంలో 11 సర్టిఫికెట్లను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు సేవలు అందిస్తున్న వలంటీర్లపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు దారుణంగా మాట్లాడుతున్నారని, ప్రజలు ఆ వ్యాఖ్యలను తిప్పి కొట్టాలని సూచించారు. ప్రతి నెల ఒకటో తేదీన తెల్లవారుజాము ఐదు గంటలకి వృద్ధుల ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడంతో పాటుగా వారికి కేటాయించిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వాలంటీర్లు పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు, ప్రజలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

## జగనన్న సురక్ష గ్రామసభ కార్యక్రమం



లింగపాలెం జులై-22, ప్రభాతవార్త: శంషాబాద్ విలేకరి లింగపాలెం మండలం లింగపాలెం మండలం నరసన్న పాలెం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష గ్రామసభ తాసిల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం జరిగింది ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్ట సురేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉచితంగా ధ్రువ పత్రాలు అందజేయటం రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా దేశంలోని కూడా లేదని అన్నారు ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి గంగాధర్ రావు నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు రావి కొండయ్య ఎలమంచి సత్యనారాయణ మండల అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు

## చింతలపూడి నుండి విజయవాడకు బస్ సౌకర్యం కల్పించండి మహా ప్రభో.

... లింగపాలెం ప్రభాతవార్త జూలై 22.... చింతలపూడ నుండి విజయవాడకు బస్సు సౌకర్యం కల్పించాలని చింతలపూడి మండల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు అలాగే రద్దు చేసిన సర్వీసును పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు ఏలూరు నుండి భద్రాచలం మణుగూరు ఖమ్మం ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు గురవుతున్నామని ఇటీవల చింతలపూడికి బస్సు డిపో ఏర్పాటు చేస్తామని అన్నారు డిపో ఏర్పాటు చేస్తే ఎటువంటి సమస్యలు ఇబ్బందులు ఉండవని ముక్తకంఠంగా ప్రయాణికులు కోరుతున్నారు

## మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం



భీమవరం జులై 22 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భీమవరం పట్టణం చినరంగనిపాలెం 6,7 వార్డులలో మహాశక్తి కార్యక్రమం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మహిళలను కలిసి చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా షబీనా మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని చదువుకునే పిల్లలకు ఎంతమంది ఉన్నా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకంతో ఏడాదికి 15 వేల రూపాయలను అందించనున్నారని తెలియజేశారు. తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నుండి 59సంవత్సరాల మహిళలందరికీ నెలకు 1500 రూపాయలు అందించనున్నారని తెలిపారు. తెలుగు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమాబేగం మాట్లాడుతూ భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలతో మహిళలు పుల్లలపొయ్యలపై ఆధారపడ్డారని చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందించనున్నారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి.పద్మ ప్రధానకార్యదర్శి గూడూరి సుబ్బారావు భీమవరం నియోజవర్గ ఐటీడీపీ చాంపియన్ మరపట్ల శ్యాంబాబు మహిళా విభాగ సభ్యులు స్థానిక మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పునరావాసం పూర్తిగా కల్పించనందువల్లే ఈ వరద ముంపు
### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి విమర్శ



కుక్కునూరు, జూలై-22, ప్రభాతవార్త: ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం పూర్తిగా కల్పించనందువల్లే ఈ వరద ముంపు వలన ప్రమాదం వస్తున్నాయని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తీవ్రంగా విమర్శించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరావాసం పరిహారాన్ని పూర్తిగా చెల్లించి అక్కడి ప్రజలను పునరావాసం కేంద్రాలకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గోదావరికి వరద వచ్చినప్పుడల్లా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గ్రామాలు ముంపుకు గురై తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలకు ఇంత వరకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదని, ఇప్పుడు మరల ఈ సంవత్సరం వరదలతో ముంపు గ్రామాల ప్రజలు నష్టపోయారని పేర్కొన్నారు. కుకునూరు, వేలేరుపాడు మండలాలకు చెందిన 6941 కుటుంబాలకు నష్టపరిహారం అందాల్సి ఉందన్నారు. సాక్షత్తు జిల్లా కలెక్టరే గత సంవత్సరం వరద నష్టపరిహారం ఒక్క వేలేరుపాడు మండలంలోనే ఇంకా 1000 మందికిపైగా ఇవ్వాల్సి ఉందని ప్రకటన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కుక్కునూరులో వందల మందికి బకాయలున్నాయన్నారు. గ్రామాలను ఖాళీ చేయించేటప్పుడు సామాగ్రి తరలింపు విషయంలో ప్రభుత్వమే వాహనాలు ఏర్పాటు చేసి నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని లేదా తరలింపుకు అయ్యే రవాణాఖర్చులు అయినా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం వరదల వల్ల ఇప్పటికే కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో కలిపి దాదాపుగా 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల ప్రజల మౌలిక అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వారు కొండలు, గుట్టలపై నివాసం ఉంటున్నారని అందుకు వారికి గుడారాలు ఏర్పాటు చేయాలని, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, కొవ్వత్తులు, అగ్గిపెట్టేలు, సరిపడే త్రాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. గత సంవత్సరం వరదల సందర్భంగా రేషన్ కార్డుపై ఒక మంచినీటి ప్యాకేట్ ఇచ్చారని, ఇది అమానుషమని, ఈ సంవత్సరమైనా వరదల్లో చిక్కుకున్న బాధితులకు సరిపడే మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు. వరద పెరుగుతున్న తరుణంలో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమగు పడవలు సిద్ధం చేసుకొని ఉంచుకోవాలని ప్రభుత్వానికి సూచన చేశారు.

## నాగిరెడ్డి గూడెం గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జూనియర్ సివిల్ జడ్జి...



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త జూలై 22....చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల హాస్టల్ ను చింతలపూడి మండల న్యాయ సేవల కమిటీ ఛైర్మెన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి సి.మధు బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ , అమరావతి వారి ఉత్తర్వులు మరియు జిల్లా న్యాయ సేవల కమిటీ సంస్థ ఆదేశ ముల మేరకు వెల్ఫేర్ హాస్టల్స్ విజిట్ లో భాగంగా ఈ రోజు నాగిరెడ్డి గూడెం లో వున్న రెసిడెన్షియల్ స్కూల్ మరియు వసతి గృహాన్ని సందర్శించి పిల్లలకు అందుచున్న విద్య, ఆహార, వసతి సదుపాయాలు గురించి అడిగి తెలుసుకుని ఇక్కడ వున్నవారు అందరూ పేద పిల్లలని ,ప్రభుత్వము అందించు వనరులను అనుభవించు చూ కష్టపడి చదువుకోవాలన్నారు . సమస్యలు వుంటే తెలియ చేయమన్నప్పుడు సరిపడినన్ని లావెట్రీస్ లేవని, ఉన్నవాటిలో కొన్నింటిలో నీళ్ళు రావని మరి కొన్నింటికి తలుపులు లేవని,. తినుటకు భోజన శాల సరిపోవుట లేదని, చుట్టూ వున్న ప్రహరీ గోడ యెత్తు పెంచాలని జడ్జి గారిని కోరారు. తరువాత వంట గదిని, స్టోర్ రూం, స్టాక్ రిజిష్టర్ పరిశీలించారు, వంట వండే వారిని, దానికి సంబందించిన ఉపాధ్యాయులను ఉద్దేశించి పిల్లలకు అందించు ఆహారం నాణ్యత తో కుడినదిగా వుండాలని, బియ్యం, పప్పులు శుభ్రంగా కడగాలి అని పురుగు పట్టకుండా చూడాలని, వంటగది పరిసర ప్రాంతాలు శుభ్రంగా వుంచుకోవాలి అని వర్షాకాలంలో పరిసరాలు మరింత శుభ్రంగా ఉంచుటకు ఎవరికి వారు తమవంతు ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి పిల్లలకు మంచి చదువు నేర్పాలని కోరారు, ఇందులో న్యాయవాదులు శ్రీ పట్నల శ్రీనివాసు, వెంకట చైతన్య, ఏసు పాదం, ఉమర్ ఫరూఖ్, పార లీగల్ వాలంటీర్ అక్బర్ ఆలి, స్కూల్ ఇంఛార్జి ప్రిన్సిపాల్ శ్రీదివ్య మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు..

## కలిగొట్ల లోభవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ



ఉండి. జులై22. ప్రభాతవార్త : మండల పరిధిలోని కలిగొట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తు కుగ్యారెంటీ కరపత్రాలను నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెగంటి రూత్ కలఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు వాత్సవాయి సుజాత నేతృత్వంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలనుశనివారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా రూత్ కళ, సుజాత ,అనంతలక్ష్మి మాట్లాడుతూ మేనిఫెస్టోలో నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్ద పీట వేసారన్నారు . తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు . 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ:1500 ,అమ్మకు వందనం కింద సంవత్సరానికి రూ 15000 ,దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు తో పాటుగా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగులందరికి 20 లక్షలు ఉద్యోగాలతో పాటుగా యువగళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు 3000 చొప్పున ఇవ్వటం జరుగుతుందన్నారు . రైతన్నలకు రైతు పథకం కింద సంవత్సరానికి 20000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు . అలాగే బీసీలకు రక్షణ చట్టం ప్రతి ఇంటింటికి మంచినీరు కొళాయి ఇవ్వటంతో పాటుగా మహిళలకు రక్షణ చట్టం తీసుకురావడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సూరి నారాయణరాజు పద్మ ,శ్రీనివాసు ,తదితరులు పాల్గొన్నారు .

## మణిపూర్ నగ్న ఘటన మాయని మచ్చ



నరసాపురం ప్రభాతవార్త : భారత జాతి సిగ్గుతో తలదించుకుంది. మానవత్వం మంటగలిసింది. మణిపూర్ లో కుకీ గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను నగ్నం గా ఊరేగించి ఆ తర్వాత వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనను చూస్తుంటే భారతదేశంలో మహిళల పరిస్థితి ఎంత దిగజారి పోయిందో అర్థమవుతోందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి ఆవేదన చెందారు. అసలు సభ్య సమాజం తలదించుకోవాల్సింది ఈ దారుణమైన అమాననీయమైన సంఘటన గురించి కాదు . మే 4 న ఈ సంఘటన జరిగితే 77 రోజుల తర్వాత కూడా స్పందించని ప్రధాన మంత్రిని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ని, రాష్ట్ర మహిళా కమిషన్ ని, జాతీయ మహిళా కమిషన్ చూసి సభ్య సమాజం తలదించుకోవాలని రాజ్యలక్ష్మి అభిప్రాయ పడ్డారు. ఆ మహిళల లో ఒకామె భర్త కార్గిల్ యుద్ధంలో దేశం కోసం పోరాడారు. శాంతి పరిరక్షక దళ సభ్యుడిగా శ్రీలంక లోను పనిచేశారు. కానీ స్వదేశంలో స్వంత ఊరి వారిని భార్యను కాపాడుకోలేక పోయారు. పోలీసులు కూడా ఆ అత్యాచార మూకకు స్వేచ్ఛ ఇచ్చారంటే శాంతి భద్రతల పరిస్థితులు ఎంత దిగజారి పోయాయో అర్థమవుతుందని డా. రాజ్యలక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళా కమిషన్ వైసిపి కమిషన్ గా ఎలా మారి పోయిందో అదే విధంగా జాతీయ కమిషన్ బిజెపి కమిషన్ గా మారి పోయిందని చెప్పడానికి ఒక మహిళా కమిషన్ మాజీ సభ్యురాలిగా సిగ్గుపడు తున్నాను, బాధపడుతున్నానని రాజ్యలక్ష్మి అన్నారు. 2019 లో రాహుల్ గాంధీ చేసిన రాజకీయ వ్యాఖ్యలకు వెంటనే స్పందించి జాతీయ కమిషన్ తరఫున ఛైర్ పర్సన్ రేఖా శర్మ నోటీసులు ఇచ్చారు. ఇంతకీ ఆయన అన్న మాట ఏంటంటే పార్లమెంటు లో తనను తాను సమర్ధించు కోవడానికి భయపడిన మోదీ యి బాధ్యత నుంచి దాక్కున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు నోటీసులు ఇచ్చి రాహుల్ సమాధానం ఇచ్చేవరకు వదలని రేఖా శర్మ మణిపూర్ విషయంలో మాత్రం తనకు ఏం బాధ్యత లేనట్లు వ్యవహరించడం చాలా దారుణమైన విషయం అని రాజ్యలక్ష్మి మండిపడ్డారు. మహిళా కమిషన్ ప్రభుత్వాలకి ఊడిగం చేయడానికి కాదు అన్యాయం జరిగిన మహిళలకు న్యాయం చేయడానికి అని ఆ బాధిత మహిళలకు న్యాయం చేసి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు గుర్వాయిగూడెంలో సచివాలయ భవనం ప్రారంభం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో ఆదివారం ఉదయం నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయ భవనానికి చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రారంభోత్సవ చేయనున్నారని మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

## పారిజాత గిరిలో విశేష పూజలు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం గోదాదేవి తిరు నక్షత్ర ఉత్సవం సందర్భంగా విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకాలు, అష్టోత్తర పూజ, తిరు నక్షత్ర తనియన్ విన్నపం తదితర పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. జంగారెడ్డిగూడెం వికాస తరంగిణి సభ్యులు శ్రీరామ్మూర్తి, తులసి, నరసవేణి తదితరులు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పేరిచర్ల జగపతిరాజు, వాసవి నగేష్, దండు ధనరాజు, రెడ్డి రంగప్రసాదరావు, ఉప్పల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. శనివారం కావడంతో భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తాతా వెంకటేశ్వరరావు (నరసన్నపాలెం), పారేఉపల్లి సత్యనారాయణ (అక్కంపేట) సహకారంతో అన్నప్రసాద వితరణ జరిపించామని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యాన గ్రామీణ క్రీడల గ్రామోత్సవం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడల గ్రామోత్సవం నిర్వహణలో భాగంగా సంస్థ నిర్వాహకులు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆగస్టు 12, 13వ తేదిల్లో జంగారెడ్డిగూడెంలోని సీఎస్టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాలీబాల్ (పురుషులకు), త్రోబాల్ (మహిళలకు) జిల్లా స్థాయిలో మ్యాచ్లను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి సహకారంతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వికాస్, పిఎస్ఆర్.చరణ్లు జిల్లా కలెక్టర్కు వివరించారు. విజేతలు ఖేలో ఇండియా సర్టిఫికెట్, ప్రైజ్ మనీని అందుకుంటారని తెలిపారు. జట్టు సభ్యులందరూ ఒకే గ్రామ పంచాయతీకి చెందిన వారై ఉండటం ఈ కార్యక్రమం ప్రాముఖ్యత అని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, నమోదు చేసుకోవడానికి నియమాలు నిబంధనలు తెలుసుకోవడానికి ఈశా ఫౌండేషన్ వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు. లేదంటే 8300030999, 8050453299ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## అలంపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ లీడ్ క్యాప్ డైరెక్టర్ సందీప్ ని సన్మానించిన
### తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల సహవాస కూడిక సంఘం



లింగపాలెం ప్రభాతవార్త జూలై 21: దగ్గర శుక్రవారం అలంపురం గ్రామం లోని క్రీస్తు సంఘం నిర్వహించు 20 వ వార్షికోత్సవ తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల సహవాస కూడిక కు ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ ని ముఖ్య అతిధిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో దైవజనులు ఆనంద్ గారు, డేనియల్ గారు, వెంకట్రావు గారు మరియు మరికొంతమంది పాస్టర్లు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రాష్ట్రానికి మరలా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన రావాలని ప్రార్ధనలు చేశారు .

## ప్రజల వద్దకు పాలనకు వలంటీర్ల నియామకం



పట్టన సచివాలయాల కన్వీనర్ చనమాల శ్రీను, కౌన్సిలర్లు ఎల్వీఆర్, తడికమళ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చేందుకు సీఎం జగన్మోహన్రెడ్డి వలంటీర్లను నియమించారని విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాలపద్మ అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఎనిమిదవ సచివాలయం పరిధిలోని వార్డుల ప్రజలతో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. వందనపు సాయిబాలపద్మ మాట్లాడుతూ వలంటీర్ల సేవల వల్లనే ఈ రోజు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ధృవీకరణ పత్రాలు వస్తున్నాయన్నారు. వలంటీర్ల వ్యవస్థపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. మున్సిపల్ వైస్చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి) మాట్లాడుతూ గత నాలుగేళ్లలో జంగారెడ్డిగూడెం ఏ విధంగా అభివృద్ధి చెందిందో వివరించారు. 2207 మందికి ఇళ్ళు, ఇళ్ళస్థలాలు, సమకూర్చిన ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రెసిడెంట్ వందనపు వెంకటేశ్వరరావు,

## అంగన్వాడీ ల ద్వారా పౌష్టికాహారం

మండవల్లి జులై 21 (ప్రభాతవార్త) అంగన్వాడీ ల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని సర్పంచ్ ఝాన్సి అన్నారు. శుక్రవారం మండవల్లి అంగన్వాడి -4 వ సెంటర్ సర్పంచ్ మెండ ఝాన్సీ సందర్శించారు. ఈ సందర్భం పిల్లలకు, బాలింతలకు జగనన్న కిట్స్ అందించారు. పిల్లలకు ఐరన్, సిరప్ డ్రాప్స్ వేశారు. ఈ కార్యక్రమంలో మెండ సురేష్ బాబు, 11వ వార్డు మెంబర్ నాగ స్వాతి, ఆశ వర్కర్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి ..

ఉండి .జులై21. ప్రభాతవార్త : మండల పరిధిలోని యండ గండి, వాంద్రం గ్రామాలలో పేకాట స్థావరాలపై ఎస్ ఈ బి స్పెషల్ పోలీసులు ,స్థానిక పోలీసులు ఏకకాలంలోశుక్రవారం దాడులు నిర్వహించారు . ఈ దాడుల్లో 15మంది పేకాటరాయుళ్లనుఅరెస్టు చేశారు . వారి వద్ద నుండి రూ 29,900నగదును స్వాధీనపరుచుకోవటమే కాకుండా వారి నుండి 9 సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు . వీరిపై కేసు నమోదు చేసి దయ్యపు చేపట్టినట్లు స్థానిక ఎస్సై కే.గంగాధర్ రావు తెలిపారు . ఈ సందర్భంగా ఎస్సై గంగాధర్ రావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కావటం చాలా బాధాకరమన్నారు. చెడు వ్యసనాలకు బానిస అయితే ఇల్లు ,ఒళ్ళు గుల్ల అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాల నుఅందుపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు . జుధా క్రీడలను ఎవరు నిర్వహించిన ,ప్రోత్సహించిన సహించేది లేదని హెచ్చరించారు. బాల్యం నుంచేయువత భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని పిలుపునిచ్చారు . ఈ దాడుల్లో స్థానిక పోలీసులతోపాటుగా స్పెషల్ పోలీసులు పాల్గొన్నారు .

## రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు వార్వలేక పోతున్నాయి



కొయ్యలగూడెం, జూలై 22 ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని, చూడలేని ప్రతిపక్షాలు వాటికి వంత పాడుతున్న కొన్ని మీడియా సంస్థలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారాయి అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. రామానుజపురం గ్రామంలో శనివారం ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నీతి అయోగ్ వంటి జాతీయ అత్యున్నత సంస్థ ఆంధ్రప్రదేశ్ లో పేదరిక నిర్మూలన గణనీయంగా తగ్గింది అని సర్వేలతో సహా పేర్కొంటే దానిని ప్రతిపక్షాలు గాని అనుకూల మీడియా గానీ ఎక్కడ ప్రస్తావించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నాలుగు సంవత్సరాల క్రితం ఉన్న పేదరిక శాతం సగానికి తగ్గింది అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వ రాష్ట్ర అభివృద్ధిని ఇతర రాష్ట్రాల వారు గుర్తించగలిగారే కానీ కళ్ళుండి చూడలేని కబోదులుగా కొందరు మారారని ఎద్దేవా చేశారు. సుదీర్ఘ కాలంగా పరిష్కారం లేకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం చక్కని వేదికగా నిలిచింది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా 33 లక్షల రూపాయల నిధులతో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన తాగునీటి వాటర్ ట్యాంకు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన కార్యక్రమంలో నిర్వహించారు. అదేవిధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంత కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించారు. ఎంపీపీ గంజి మాల రామారావు, జడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి,వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, సర్పంచ్ అడప నాగలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు చిల్లర రామారావు, ఎంపీటీసీ సుంకర రాజేష్, పోల్నాటి రమణ, చిల్లర వీర నాగు, మల్ల బత్తుల వెంకటేశ్వరరావు, కాట్రు వీర్రాజు, సుంకర మధు, మైరెడ్డి గోతియ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో వాలంటీర్లను వినియోగిస్తే బీఎల్ఓలపై చర్యలు తప్పవు : కలెక్టర్ వెంకటేష్ హెచ్చరిక



ప్రభాతవార్త–ఏలూరు : ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ కార్యక్రమంలో వాలంటీర్ల సేవలను ఉపయోగించరాదని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులకు స్పష్టం చేశారు. ఒకవేళ వాలంటీర్ల సేవలను వినియోగిస్తే సంబంధిత బూత్ లెవల్ అధికారులపై మరియు వాలెంటీర్లపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం స్థానిక ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బావిశెట్టివారి పేట, నల్లదిబ్బ ప్రాంతాల్లో జులై 21వ తేది నుండి ప్రారంభించిన బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల లిస్ట్ స్వచ్ఛీకరణ చేసే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల లిస్ట్ స్వచ్ఛీకరణ చేసే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఒకే ఇంటిలో పది మంది ఓటర్లు ఉన్నట్లయితే అటువంటి ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతిపాదించిన బూత్ లెవల్ ఏజెంట్లను మీతో పాటు వస్తే అనుమతించాలన్నారు. సర్వేకి వెళ్ళినప్పుడు 18 సంవత్సరములు నిండిన వారు ఆ ఇంట్లో ఉన్నట్లైతే వారిని ఓటరుగా నమోదు చేయాలని, ఓటు ఉన్న వ్యక్తి మరణించి ఉంటే వారి ఓటును ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలన్నారు. ఓటు నమోదులో పేర్లు, లింగము, చిరునామా తప్పులు లేకుండా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలన్నారు. వాస్తవానికి సంబంధిత ఓటర్లు ఆ ఇంట్లో లేకపోతే ఫారం 8 ద్వారా తొలగించాలని, ఒకవేళ వారు వేరే ఇంటికి మారినట్లయితే వారి చిరునామా మార్పు చేయాలని జిల్లా కలెక్టర్ వారు బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు.

## బెదిరింపులకు పాల్పడిన బ్లాక్ మెయిలర్స్ అరెస్ట్




కైకలూరు జూలై 22 (ప్రభాతవార్త) ఫోన్ చేసి 2 కోట్లు డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తాం అని బెదిరించిన బ్లాక్ మెయిలర్స్ ను కైకలూరు టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 18వ తేదీ నాడు కైకలూరు పట్టణానికి చెందిన ప్రసాద రాజు (వజ్రం రాజు) కైకలూరు టౌన్ పోలీసు స్టేషన్ కి వచ్చి తనని సుమారు నెల రోజుల నుంచి అనేక ఫోన్ నెంబర్ల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి రూ 2 కోట్లు డబ్బులు ఇవ్వాలని లేదంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు ఇవ్వగా సదరు ఫిర్యాదు పై కేసు నమోదు చేశామన్నారు. కేసుని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏలూరు జిల్లా ఎస్పి మేరి ప్రశాంతి ఆదేశాల మేరకు, డిఎస్పీ ఈ శ్రీనివాసులు సూచనల ప్రకారం కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు దర్యాప్తు ని వేగవంతం చేసి వారి దర్యాప్తులో భాగంగా మండవల్లి మండలం చావలిపాడు గ్రామానికి చెందిన తోకల యేసేబు, శీలం హేమంత్ కుమార్, చిన్నంబారంబాసు , దారా మాణిక్ రావులు ముగ్గురు ఫిర్యాది ఇంటి సమీపం లో రెక్కి చేస్తున్నట్లు గా వచ్చిన సమాచారం మేరకు వారి స్టేషన్ ఎస్ఐ మరియు సిబ్బంది ని అక్కడికి పంపించి వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పై ముద్దాయిలు నలుగురు కలిసి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే వుద్దేశ్యంతో, ఎవరైన బాగా డబ్బులు వున్న వారికి ఫోన్ చేసి బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుందాం అని నిర్ణయించుకున్నారు. అందుకు తోకల యేసులు మరియు మాణికావు లు గతం లో కైకలూరు కి చెందిన ఐ వి కె వి ప్రసాద్ రాజు (వజ్రం) రాజు వద్ద డ్రైవరులు గా పని చేయడం వల్ల అతని వద్ద ఎక్కువ డబ్బులు వుంటాయి అని అతన్ని బెదిరించి డబ్బులు వసూలు చేద్దామని కుట్రపన్నారు. వారితో పాటుగా చావలిపాడుకి చెందిన చిన్నం బారంబాసు (పెదబాబు) కి ఇక్కడ నాలెడ్జ్ వుంటుందని అతన్నికూడా కలుపుకుని, మాణిక్ రావు తన ఫ్రెండ్ అయిన హేమంత్ ద్వారా రెండు కొత్త సీమ్ లు తెప్పించుకుని, వీళ్ళు నలుగురు కలిసి హైదరాబాద్ శివారు రింగ్ రోడ్ వద్ద మాట్లాడుకుని ప్రసాద రాజుకి ఫోన్ చేసి బెదిరించి రూ 2 కోట్లు డబ్బులు తీసుకుందాము, వచ్చిన మొత్తాన్ని 4గురు పంచుకుందాం అని డిసైడ్ అయ్యారు. సుమారు నెల రోజుల నుంచి సదరు కొత్త నంబర్స్ నుంచి ప్రసాద రాజు కి ఫోన్ చేసి కామ్రేడ్స్ మాట్లాడుతున్నాం, మీ గురించి మాకు అంతా తెలుసు మాకు రెండు కోట్లు డబ్బులు ఇవ్వలేదంటే నిన్ను నీ కొడుకుని చంపేస్తామ్ అని బెదిరించారు. అలా నాలుగైదు సార్లు ఫోన్ చేసి బెదిరించారు. వజ్రం రాజు నేను అంత డబ్బులు ఇవ్వలేనని చెప్పినా మరలా ఫోన్ చేసి బెదిరించనట్లు వివరించారు.కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు దర్యాప్తు ని వేగవంతం చేసి ముద్దాయిలలో ముగ్గురు ని అరెస్ట్ చేసి వారు నేరానికి ఉపయోగించిన సెల్ ఫోన్ మరియు సిమ్ కార్డ్ లను సీజ్ చేశారు. ఈ కేసు ఛేదించడం లో ప్రతిబ కనబరిచిన కైకలూరు టౌన్ అధికారులు మరియు సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ అభినందించారు.


## వయ్యేరు వంతెనను బాగుచేయండి





తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మండలం దువ్వ గ్రామం వయ్యారు లాకులును తణుకు నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వయ్యేరు లాకులు వంతెన 1931న సంవత్సరం నాడు బ్రిటిష్ కాలంలో నిర్మించారని ఈ వంతెన పాడైపోయి గేట్లు ఊడిపోయి మరమ్మత్తులకు సిద్ధంగా ఉన్నాయన్నారు. వయ్యారు వంతెన కాలువ ద్వారా ఒక లక్ష 20వేల ఎకరాల ఆయకట్టుకి నీరు దువ్వ గ్రామం నుండి రావిపాడు కొండేపాడు ఉండి, భీమవరం మీదుగా వెళుతుందని. దీని పై ప్రభుత్వం వెంటనే స్పందించి వయ్యేరు వంతెన కు మరమ్మత్తులు చేసి రైతులు న్యాయం చేయాలని కోరారు. తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, తణుకు టౌన్ యూత్ ప్రెసిడెంట్ గరే తులసీరామ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ తామవరపు చిన్న, దువ్వ గ్రామ అధ్యక్షులు శ్రీరాములు చిన్ని, మరియు వార్డ్ మెంబర్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడుగా మారిన కలెక్టర్ వెంకటేష్



**ప్రభాతవార్త–ఏలూరు,** : స్థానిక గాంధీనగర్ లోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సందర్శించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మారిపోయారు. విద్యార్థులకు ఆహారం తీసుకొనే విధానం, జీర్ణక్రియ పాఠ్యాంశాలను భోదించారు. పాఠశాలకు ఇచ్చిన ఇండివిడ్యులైజ్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (ఐఇపి ) ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి కూర్చొని వారి విద్యా విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రభుత్వం విద్యపై చూపుతున్న శ్రద్ధను చేపడుతున్న కార్యక్రమాలను సవివరంగా విద్యార్థులకు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, డిఇఓ పి.శ్యామ్ సుందర్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మణిపూర్ లో మహిళలపై దాడులను అరికట్టాలి.



వీరవాసరం, ప్రభాతవార్త, జూలై 22 : మహిళలపై మణిపూర్లో జరుగుతున్న దాడులను అరికట్టాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం వీరవాసరంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దాడులను అరికట్టాలని, మణిపూర్లో శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ బీజేపీ పాలనకు మణిపూర్ మరొక మచ్చుతునకని అన్నారు. కేంద్ర బిజెపి, రాష్ట్ర బిజెపి ప్రభుత్వం వారి రాజకీయ ప్రయోజనాల కోసం రిజర్వేషన్ల పేరుతో అక్కడున్న తెగల మధ్య చిచ్చు రేపారని ఆ కారణంగా ప్రారంభమైన అల్లర్లు దేశాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. గత 70 రోజులుగా మణిపూర్ రగిలిపోతుంటే చేతలుడిగి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిక్కులు చూస్తున్నాయని దానివల్ల అరాచక శక్తులు బరితెగించి మహిళలపై దాడులు ప్రారంభించారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అల్లర్లను అదుపు చేయాలని శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించిన భక్తులు



నిడమర్రు, జులై 22, ప్రభాతవార్త : ఉంగుటూరు గ్రామ దేవత శ్రీభద్రకాళీ అమ్మవారిని శనివారం ఏలూరు అశోక్‌నగర్ ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు ధూళిపాళ పవన్‌కుమార్ శర్మ నిర్వహించారు. అనంతరం వారికి వేదాశీస్సులు అందజేశారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



నిడమర్రు, జులై 22, ప్రభాతవార్త : నిడమర్రు మండలం చానమిల్లి గ్రామవాసి బేతు సతీష్, తల్లి, భీమడోలు గ్రామవాసి రామకృష్ణారావు ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలను జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు శనివారం పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గౌతు వెంకన్న, సీహెచ్.నరేష్, ప్రత్తి మదన్, తాటిమళ్ల రామ్మూర్తి, అజయ్ తదితరులు ఉన్నారు.

## మోటార్ సైకిల్ వేలం

గణపవరం జూలై 22 ప్రభాతవార్త: 24.7.23వ తేదీ 10 గంటలకు గణపవరం పోలీస్ స్టేషన్ నందు యాక్సెస్ కేసుల్లోని 4మోటార్ సైకిళ్లను వేలం పాట పెడుతున్నారు యమహా ఎఫ్ జెడ్,టీవీఎస్ ఎక్సెల్,హెచ్ఎఫ్ డీలక్స్,బజాజ్ ప్లాటినా, మోటార్ సైకిల్ కావున ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొనగలని గణపవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలియ చేశారు

## ప్రజలు కష్టాలు పడాలన్నదే ప్రతిపక్షాల ధ్యేయం

అత్తిలి – ప్రభాత వార్త : వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయించటం ద్వారా గతంలో లా ప్రజలు కష్టపడాలన్నది ప్రతిపక్షాల నేతల ధ్యేయమని అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్ అన్నారు .పాలూరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న భరణి మాట్లాడారు .వాలంటీర్లు ఇంటివద్దకే వచ్చి సంక్షేమ పథకాలు అందచేయటం ప్రతి పక్షాలకు ఇష్టం లేదని అందుకే ఆ వ్యవస్థను రద్దు చేయాలంటూ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు .వాలంటీర్లు బైటవారు కాదన్న విషయం వారికి తెలియదా అని విమర్శించారు .పాలూరు గ్రామానికి 4 సంవత్సరాలలో 12 కోట్లతో సంక్షేమ పథకాలు, 6 కోట్లతో అభివృద్ధి పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కు దక్కుతుందన్నారు .అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు మాట్లాడుతూ గ్రామం లో 800 మందికి వివిధ పత్రాలు అందచేస్తున్నట్లు చెప్పారు. అత్తిలి మండలానికి చెందిన మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చేస్తున్న సేవలను గుర్తించామన్నారు. తణుకు సభలో పవన్ కళ్యాణ్ తణుకు లో డంపింగ్ యార్డ్ లేదని అబద్ధాలాడారని మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. తణుకు లో 8.80 ఎకరాల డంపింగ్ యార్డ్ ఉన్న విషయం తెలుసుకోకపోవటం ఆయన అజానాన్ని తెలియజేస్తోందన్నారు .కార్యక్రమంలో సర్పంచి తానుకొండ దయా మణి , ఉప సర్పంచ్ రాపేటి సింహాచలం , ఎంపిటిసి శరకడం రామలింగ విష్ణుమూర్తి, జేసీఎస్ కన్వీనర్ పెన్మెత్స రామరాజు , సొసైటీ అధ్యక్షుడు మంతెన శ్రీనివాసరాజు, జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , రంభ సూరిబాబు , కంకటాల సతీష్ , మద్దాల శ్రీనివాస్ , అమ్మిరెడ్డి, ఎంపిడిఓ వివిఎస్ .రామారావు , స్పెషల్ ఆఫీసర్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సురక్షా రాష్ట్ర ప్రజలకు ఒక వరం: జెడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ



ప్రభాతవార్త–ఏలూరు : పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిలో నిలిచారని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. పెదపాడు మండలం అప్పనవీడు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ చిన్నాల ఝాన్సి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కుల, మత, ప్రాంత, వర్గ బేధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపచేయడంలో వైయస్ఆర్సీపి ప్రభుత్వం ముందంజలో ఉందని ఛైర్పర్సన్ తెలిపారు. దెందులూరు మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ అప్పన్న ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు ఘంటాప్రసాదరావు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలు అందించేందుకు రూపొందించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 2073 మందికి వివిధ రకాల ధృవపత్రాలను అందించారు. అనంతరం సచివాలయం పరిధిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ బుదే రామసిత,డిప్యూటీ తాహసీల్దార్ ప్రసాద్, ఈఓ (పీఆర్ , ఆర్ డి) సూర్యకుమార్, పంచాయతీ కార్యదర్శి శివయ్య, విఆర్ఓలు కరిం, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మండవల్లి ఎస్సీ బాలికల వసతిగృహం సంక్షేమాధికారిణి నాగమణి సస్పెన్షన్

**ప్రభాతవార్త–ఏలూరు :** జిల్లాలోని మండవల్లి సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహంలో బాలికపై జరిగిన సంఘటన విషయంలో వసతిగృహ సంక్షేమాధికారిణి కె. నాగమణిని బాధ్యురాలిని చేస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ శనివారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వసతి గృహంలో సంఘటనపై స్పందిస్తూ సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ను విచారణకు ఆదేశించగా జెడి అందజేసిన విచారణ నివేదిక ఆధారంగా నాగమణిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా నాగమణి స్థానంలో కోరుకొల్లు సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ మరియు మండవల్లి సోషల్ వెల్ఫేర్ బాలికల వసతిగృహం నిర్వహణ పూర్తి అధనపు బాధ్యతలను ముదినేపల్లి సోషల్ వెల్ఫేర్ కళాశాల బాలికల వసతి గృహం సంక్షేమాధికారిణి కె.అనితకు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

## విద్య తోనే మంచి భవిష్యత్తు



నిడదవోలు జూలై 22 (ప్రభాతవార్త) : ఏదైనా లక్ష్యం సాధించాలంటే ప్రణాళిక బద్దంగా అడుగులు వేయడం, కష్ట పడి చదవడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ డా, కె. మాధవీలత అన్నారు. శనివారం నిడదవోలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కార్యక్రమం లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ కు ఘనంగా విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఉచితంగా పుస్తకాలను అందిస్తూ స్కూల్ బ్యాగులు, డ్రెస్, షూస్ కూడా స్కూల్స్ తెరిచిన మొదటి రోజే అందించడం జరుగుతోందన్నారు. ఈ సదుపాయాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేటు స్కూల్స్ విద్యార్థుల ను చూసి గతంలో మేము కూడా అక్కడ చదువుకోవాలని అనుకుంటూ ఉండేవారని, నేడు ప్రభుత్వ స్కూల్స్ అంతకు మించి విద్యను అందిస్తున్నరని అన్నారు. నేడు ప్రవేటు స్కూల్స్ నుంచి ప్రభుత్వ స్కూల్స్ కోసం రావడం చూస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్, కలెక్టర్, ఎస్పీ, ఉపాధ్యాయులు ఏదైనా అవ్వాలంటే లక్ష్యం నిర్దేశించుకున్న తరువాత ప్రణాళిక ప్రకారం అడుగులు వేయడం ముఖ్యం అన్నారు. మా తాత గారు రైతు, ఆయన మా తండ్రిని చదించారు కాబట్టి మమ్మల్ని ఆయన చదించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, జగనన్న వసతి దీవెన , విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలు అమలు చేస్తూ మీ ఉజ్వల భవిష్యత్ కోసం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.అనంతరం సెమిస్టర్ 2 పాఠ్య పుస్తకాలను కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి,డి ఈ వో ఎస్. అబ్రహం, హెచ్ఎం సిహెచ్ పద్మ , ఎంఈఓ లు కే ఎన్ వి గణేష్ , గురుస్వామి , విద్యార్థినీలు పాల్గొన్నారు.

**జగనన్న కాలనీ పరిశీలన**

నిడదవోలు పట్టణ పరిధిలోని తీరు గూడెంలో జగనన్న కాలనీ నిర్మాణాలను ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడుతో కలిపి కలెక్టర్ డాక్టర్ కే మాధవి లత పరిశీలించి హౌసింగ్ కార్యక్రమాలు ద్వారా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## ఆటోలో మహిళ బ్యాగ్ లో నగలు మాయం

గణపవరం జూలై 21 ప్రభాతవార్త: గణపవరం మండలం ఏ గోపవరం గ్రామ నివాసి అడపా దుర్గాభవాని తన కుమార్తెతో చానమిల్లి తన బంధువుల ఇంటికి వెళ్ళుటకు ది 19-7-2023 వ తేదీన సుమారు 11.30 ని లకు పిప్పర నుండి గణపవరం వచ్చుచున్న ఆటోలో ఏ గోపవరం లో ఎక్కినట్లు గణపవరం బస్టాండ్ వద్దకు వచ్చి ఆటో దిగి తన హ్యాండ్ బ్యాగ్ లో పెట్టుకున్న రెండున్నర కాసుల బంగారు నల్లపూసల తాడు ను చూసుకొనగా హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న సదరు నల్లపూసల తాడు కనిపించకపోవునట్లు హ్యాండ్ బ్యాగ్ యొక్క జిప్పు కూడా తీసి ఉన్నట్లు సదరు నల్లపూసల తాడు కోసం ఈరోజు వరకు వెతికినట్లు దొరకనందున గణపవరం పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసినారు సదరు ఫిర్యాదు పై ఎస్ ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## స్వర్ణకారుల వృత్తి ప్రదాత అనిల్ బోస్ వర్ధంతి .


తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :తణుకు వాసాభక్తుల వారి వీదిలో పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులు పొడుగు రామాచారి అధ్యక్షతన 1966 ఆగస్టు 19వ తేదీన ఢిల్లీ పార్లమెంటు ముందు గోల్డ్ కంట్రోల్ గురించి 23 రోజులు నిరాహార దీక్ష చేసి స్వర్ణకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన నాయకుడు అనిల్ బోస్ 31వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వర్ణకార కుటుంబాలకి చేసిన సేవ మరువు రానిదిని వక్తలు ఉద్ఘాటించారు . కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గొల్తి హరికృష్ణ ప్రసాద్ జిల్లా స్వర్ణకార సంఘ కోశాధికారి రామకృష్ణ, పట్టణ గౌరవాధ్యక్షులు కీర్తి శివప్రసాద్, పట్టణ మాజీ కోశాధికారి కోరుమిల్లి సుబ్బారావు, నాగమల్లి సాంబశివరావు, తమీరిశ్రీనివాసరావు, అనుపోజునాగు, పట్టణ ఉపాధ్యక్షులు టేకి రాజు, మాజీ ప్రధాని కార్యదర్శి గుర జాపుశ్రీనివాసరావు, వెండి శ్రీను ,నాగమల్లి సాయి, పొన్నాడపూర్ణచంద్రరావు. తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి టీడీపీ కార్యాలయం వద్ద అన్నదానం



అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్న కాంటీన్ 312 వ రోజుకు చేరుకుంది.తణుకు నకు చెందిన నక్కా కుమార్ కుమారుడు చంద్రహాస్ పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిశెట్టి చంటి,ఆనాల ఆదినారాయణరావు,ఆల్తి సత్యనారాయణ, పోలిశెట్టి రంగారావు,చేకూరి రవి, పూతినిడి శ్రీనివాస్,మన్యం దానయ్య,కాసా వీరభద్రుడు,ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారి సందర్శించారు




మొగల్తూరు. జూలై 22 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పాతపాడు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం మండల ప్రత్యేక అధికారి వి విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో చేస్తున్న నాడు నేడు పనులను ఆమె పరిశీలించారు మధ్యాహ్న భోజన పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలోని జగనన్న లేఔట్ లో నిర్మించిన ఇల్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఆమె వెంట హౌసింగ్ ఏఈ పనింద్ర తదితరులు ఉన్నారు.

## గోదాదేవి తిరునక్షత్ర మహోత్సవం



కాళ్ల జూలై 22 (ప్రభాతవార్త) : మండలంలోని కాళ్ళకూరులో స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ ఆండాళ్ (గోదాదేవి)తిరు నక్షత్రం మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు.. సాయంత్రం 6:30 ని:కు శ్రీ గోదాదేవి అమ్మవారికి తిరుప్పావై సేవా కాలం. గోదాదేవి అమ్మవారికి అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామముల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ తగు ఏర్పాట్లు చేసినారు. ఈ కార్యక్రమంలో భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మకు బంగారం విరాళం



భీమవరం జులై 22 ప్రభాతవార్త : శనివారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి భీమవరం కి చెందిన కె సాయి విశాల్ వర్మ 10 గ్రాముల బంగారం అందచేసినారు. ఆలయ ప్రధానర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ వారికి పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ ఈఓ యర్రంశెట్టి భద్రాజీ వారికి ప్రసాదాలు శేషవస్త్రం అందించారు.

## జిల్లాస్థాయిలో విద్యార్థులకు దేశ భక్తి పోటీలు



భీమవరం జులై 22 ప్రభాతవార్త : జిల్లాస్థాయిలో విద్యార్థులకు ఆగస్టు 15న పురస్కరించుకుని భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కమిటీ ఆధ్వర్యంలో దేశ భక్తి పోటీలను నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలియజేశారు. లయన్స్ క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 36 ఏళ్లుగా మండల స్థాయిలో పోటీలను నిర్వహించామని, ఇప్పుడు జిల్లాస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. "భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ యోధుల త్యాగాలు, ఫలించాయా?, గాంధీజీ కలలు గన్నా నవభారత నిర్మాణంలో యువతగా నీ బాధ్యత ? అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని, ఆగస్ట్ 8వ తేదీ లోపు ఈ వ్యాసాలను మూడు పేజీలను నింపకుండా రాసి పోస్టు ద్వారా బ్యాంక్ కాలనీలోని సంస్కార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అనే చిరునామాకు అందించాలని అన్నారు. మరిన్ని వివరాలకు 99123 22269 నెంబర్ కు సంప్రదించవచ్చునని అన్నారు. ఆగస్ట్ 17న క్విట్ ఇండియా స్థూపం వద్ద జరిగే ముగింపు వేడుకల్లో సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అడపా సత్యవతి, వి కుమారి, రాయుడు హేమలత, ఐ లలితా, కే ఇందు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న ఐటి ఐ విద్యార్థి .

అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి మండలం కొమ్మర గ్రామానికి చెందిన సిర్రా కార్తీక్ అనే ఐటి ఐ విద్యార్థి ఆత్మహత్య చేసుకొన్నట్లు గా పోలీసులు తెలిపారు .పోలీసుల కథనం ప్రకారం ప్రతాప్ కుమారుడు కార్తీక్ అత్తిలి లో ఐటీ ఐ చదువుతున్నాడు .ఈ నెల 21 సాయంత్రం భోజనం చేసిన తర్వాత నిద్రించటానికి వేరే గదిలోకి వెళ్ళిపోయాడు .రాత్రి 10 గంటల సమయం లో ప్రతాప్ బంధువు వచ్చి తన కుమారునికి వాట్స్ యాప్ వాయిస్ మెసేజ్ లో బై బై అని పెట్టినట్లు సుధాకరరావు తెలిపారు. దీనితో కార్తీక్ గది తలుపు తట్టగా తెరవక పోవటంతో తలుపులు బద్దలుకొట్టి లోనికి వెళ్లారు. కార్తీక్ చీరను ఇనుప ఉచకు కట్టుకుని ఉరివేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని దించగా అప్పటికే కార్తీక్ మృతి చెందినట్లుగా గుర్తించారు. అత్తిలి ఎస్ ఐ వి . రాంబాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి.



గణపవరం జూలై 18 ప్రభాతవార్త.: గణపవరం మండలం పిప్పర గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు సర్టిఫికెట్ లు పంపిణీ చేసిన ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ అర్హత వుండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకొనేటట్లు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుంది అని అన్నారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్య మంత్రిగా చేసుకోవాలని అప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరుతాయి అని చెప్పారు. నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# పళ్లనీ పట్టించుకోండి ..



అందంలో చిరునవ్వుదే ప్రధాన పాత్రే! ఆత్మవిశ్వాసాని నవ్వు ప్రతీకే. అది సహజంగా కనిపించాలంటే దంతాలు ఆరోగ్యంగా ఉండాలి కదా? అంతేకాదు ఆరోగ్యంగా లేని నోరు ఎన్నో అనారోగ్యాలకీ దారితీస్తుంది. సంరక్షించుకోవాలా.. అయితే కొన్నింటికి వీలైనంత దూరంగా ఉండమంటున్నారు నిపుణులు. .

**పుల్లటివి:** ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ సి పండ్ల నుంచి పుష్కలంగా లభిస్తుంది. కానీ అందులో ఉండే యాసిడ్ గుణాలతోనే దంతాలకు ఇబ్బంది. ఇవి పిహెచ్ స్థాయులు తగ్గేలా చేస్తాయి. దాంతో ఎనామిల్ పొర దెబ్బతింటుంది. అలాగని తీసుకోకుండానూ ఉండలేం. కాబట్టి, వీటిని తీసుకున్నాక వెంటనే నీటితో పుక్కిలించండి. జ్యూస్‌లైతే స్ట్రాతో తాగితే పళ్లపై ప్రభావం తక్కువ.

**చల్లపదార్థాలు :** వేసవిలోనే కాదు కాలమేదైనా ఐస్‌క్రీమ్ అంటే మనసు పారేసుకుంటారు. అమ్మాయిలు. చల్లటి నీరు సరేసరి! కానీ చల్లదనం పళ్లపై దుష్ప్రభావాలు పడేలా చేయగలదు. చక్కెరలూ పళ్లకు శత్రువులే, క్యారమెల్, టాఫీ, గమ్మీలూ ఈ కోవకే చెందుతాయి. ఎప్పుడో ఒకసారి అయితే సరే తరచూ తీసుకుంటోంటే కళ్లెం వేయడమే మేలు.

**బ్రెడ్, బిస్కెట్లు :** వండుకునే ఓపిక లేకపోతే.. మన చూపు మళ్లేది బ్రెడ్, బిస్కెట్ల వైపే వీటిల్లోని కొన్ని రకాల కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారి, పళ్లకి చేటు చేస్తాయి. బ్యాక్టీరియా ఉత్పత్తికీ కారణమవుతాయి. వీలైనంత దూరంగా ఉండటమే మేలు.

**కార్బొనేటెడ్ పానీయాలు:** విందులు, స్నేహితులతో ముచ్చట్లు. ఏదైనా చేతిలో చల్లగా సోడానో కూల్‌డ్రింకో ఉండాల్సిందే. వీటిల్లోని యాసిడ్లు పళ్లలో పుచ్చు, నోటిఅనారోగ్యాలకీ కారణమవుతాయి. కాఫీ.. ఉదయాన్నే **తలనొప్పిగా ఉన్నా..** ఏమీ తోచకపోయినా గుర్తొచ్చేది కప్పు కాఫీనే! మనసు ఉత్తేజపరిచే పానీయం దంతాలకు శత్రువే దీనిలోని కెఫిన్, చక్కెరలే కాదు. యాసిడ్ గుణాలు అన్నీ దంతసరికి చేటు చేస్తాయి. వీలైనంత తగ్గించాలి. తాగిన వెంటనే నోరు శుభ్రం చేసుకోవాలి. ❑

# క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించొచ్చు..

మిస్ ఒరెగాన్ యూఎస్ఎ అందాల పోటీల ఫలితాలు ప్రకటిస్తున్నారు! అందరూ అనుకున్నట్లు ఇంగ్లీష్ పేరు కాకుండా మంజు అనే భారతీయ పేరు వినిపించే సరికి అంతటా ఆశ్చర్యం. అంతకంటే ఆసక్తికరం.. ఆమె అంతరిక్ష శాస్త్రవేత్త కావడం. సామాజిక కార్యకర్తగానూ ఎన్నో సేవలందిస్తోందిమె.

మంజుకి నాలుగేళ్లప్పుడు బెంగళూరు నుంచి అమెరికాలోని ఒరెగాన్‌కు వచ్చి స్థిరపడింది ఆమె కుటుంబం. అమ్మ గీత, నాన్న ఫణి, వీళ్ల విత్తన పరిశోధన ల్యాబ్‌ని నిర్వహించేవారక్కడ. చిన్న తనంలో తండ్రితో కలిసి అంతరిక్ష ప్రదర్శనశాల కెళ్లినప్పుడు. కల్పనా చావ్లా కథ వింది. అప్పట్నుంచీ మంజు కలలన్నీ నింగిలోని నక్షత్రాల చుట్టే తిరిగేవి. అంతరిక్షంపై ప్రేమతో ఒరెగాన్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ చేసింది. చేస్తే నాసాలోనే ఇంటర్న్‌షిప్ చేయాలన్నది నా కల. కానీ నాసా నుంచి అనుమతి దొరకలేదు. ఒకటి కాదు వంద సార్లు దరఖాస్తు చేశాక.. సరిగ్గా వందోసారి ఒప్పుకొంది. అలబామాలోని మార్షల్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌లో పనిచేసే అవకాశం వచ్చింది. అది విజయవంతం కావడంతో నాసాకే చెందిన జాన్సన్ స్పేస్ సెంటర్‌లో మరో నాలుగు



అంతరిక్ష పరిశోధనల్లో పనిచేసే అవకాశం వచ్చింది. ఆ అనుభవంతో వైట్‌హౌస్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ విభాగంలో పనిచేశా అనే మంజు బయో ఆస్ట్రోనాటిక్స్ లో పిజి పూర్తి చేసింది. గతేడాది చంద్రుడిపైకి నాసా పంపిన ఆర్టెమిస్-1కు క్యాప్సుల్ డిజైన్ చేయడంలోనూ కాక్‌పిట్ రూపకల్పనలోనూ కీలకంగా పనిచేసింది. అంతరిక్షంలోకి అడుగుపెట్టడానికి కావాల్సిన శిక్షణా తీసుకుంది.

**మిస్ అమెరికా పోటీలకు...** మంజు ఆసక్తి పరిశోధనల వరకే అనుకుంటే పొరపాటు. టీనేజీ వయసు నుంచే అందాల పోటీల్లోనూ పాల్గొనేది. చాలాసార్లు ఓటమి ఎదురైంది. కానీ ఆ వైఫల్యాలకు భయపడలేదామె. ఆ పోరాటతత్వం ఫలితమే 2017లో మిస్ బెంటన్ కౌంట్ యూఎస్ఎ, మిస్ వరల్డ్ కాలిఫోర్నియా-2019 పోటీల్లో విజేతని చేశాయి. తాజాగా మిస్ ఒరెగాన్ యుఎస్ఎ2023 కిరీటాన్ని అందించాయి. ఈ ఏడాది చివర్లో జరిగే మిస్ అమెరికా-2023 పోటీలకు నుంచి పోటీ చేయడానికి అర్హతను సాధించా. ఆత్మవిశ్వాసం ఉంటే గెలుపు మనదే అవుతుందనే నమ్మకం నాది అనే మంజూ మరోవైపు సేవా కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తోంది.

**ఆపరేషన్ పీరియడ్...** కొన్ని దేశాల్లోని జైళ్లలో.. మహిళలకు నెలకు రెండు ప్యాడ్స్ మాత్రమే అందిస్తారట. ఇక గ్రామీణ ప్రాంతాల్లోని పేదపిల్లలు నెలసరి సమయంలో సరైన సదుపాయాల్లేక, ప్యాడ్స్‌కొనే స్తోమతలేక చదువుకు దూరమవుతున్నారు. అందరికీ సమానవిద్య ఎలా చేరడం లేదో, నెలసరిలో అందాల్సిన మౌలిక సదుపాయాలు కూడా మహిళలందరికీ సమానంగా చేరడంలేదు. దీనిపై అందరికీ అవగాహన కలిగించాలనిపించింది. అలా 2015లో ఆపరేషన్ పీరియడ్ ప్రారంభించా. దాతల సాయంతో ప్రపంచవ్యాప్తంగా మూడులక్షల నెలసరి ఉత్పత్తు లని అందించా. ఇదింకా విస్తృతం చేయాలన్నది నా కల. నాన్న పార్కిన్‌సన్ వ్యాధికి గురై, స్పర్శ కూడా



కోల్పోయారు. పరిష్కారం కోసం వెతికితే ఆర్ట్ థెరపీ గురించి తెలిసింది. చిత్రలేఖనంతో దీని తీవ్రతను తగ్గించొచ్చని తెలిసింది. నాన్న ఈ కళతో కోలుకున్నారు. ఆ స్ఫూర్తితో 2020లో పెయింటింగ్ విత్ పార్కిన్‌సన్స్ ఎన్జీవో స్థాపించా. ఈ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఏడాదిపాటు 12 కాన్వాస్‌లున్న పెయింటింగ్ కిట్ ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఆన్‌లైన్‌లో మా వాలంటీర్లు సలహాలు, సూచనలిచ్చి పెయింటింగ్స్ వేయడంలో శిక్షణనిస్తారు. దీంతో ఏకాగ్రత పెరిగి క్రమేపీ నరాల పనితీరు మెరుగుపడుతుంది. అనే మంజు.. సిటిజన్ స్కల్ ప్రొడక్షన్స్ సిరీస్‌లో నాలుగేళ్లుగా నటిస్తోంది. 'యు కెన్ బి ఆల్ ది థింగ్స్.. యు వాంట్ టు బీ' అనే పుస్తకం రాసింది. విద్యార్థులకు స్టెమ్. అంతరిక్ష పరిశోధనలపైఊ వర్క్‌షాపుల ద్వారా అవగాహన కలిగిస్తోంది. సమయపాలన, క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించొచ్చు అంటోంది మంజు. ❑

# కొత్త బంధంలోకి అడుగిడుతోంటే..



ఒకసారి పెళ్లయ్యాక ఎన్ని ఇబ్బందులెదురైనా అతనితోనే.. అన్న తత్వం కాదిప్పటి తరానిది. అవతలి వ్యక్తితో సమస్య ఉంటే విడిపోవడానికే మొగ్గు చూపుతున్నారు. మరో వ్యక్తితో కలిసి నడవడానికి సిద్ధమవుతున్నారు. అయితే.. ఈ పొరపాట్లు చేయొద్దు అంటున్నారు నిపుణులు.

❖ గత బంధం చేదు జ్ఞాపకాలను మిగిలిస్తే.. దాన్నుంచి త్వరగా బయటపడటం కష్టం. ఇంట్లో వాళ్ల కోసమో.. సమాజం కోసమో ఒకసారి 'సరే'నన్నాక ధైర్యంగా అడుగు ముందుకు వేయండి. మునుపటి వ్యక్తితో కొత్తవారిని పోల్చడం. అనుమానించడం లాంటివి వద్దు. సందేహాలుంటే లోలోపలే మదన పడొద్దు. ఊహించుకోవద్దు. ధైర్యంగా నివృత్తి చేసుకోండి. పర్లేదు అనుకున్నాకే నిర్ణయం తీసుకోండి.

❖ రెండో పెళ్లి ఇప్పుడు సహజం అని ఎవరెన్ని చెప్పినా.. కొంచెం భిన్నంగా చూడటం ఖాయం. దీనికి మానసికంగా సిద్ధమైపోండి. తప్పు అవతలి వారిదైనా ఆ ప్రభావం ఎంతో కొంత మీమీద తప్పక ఉంటుంది. అలాగని ప్రతి ఒక్కరి చూపునీ, మాటనీ తప్పు పడుతూ కూర్చుంటే మీ మనసే గందరగోళంగా మారుతుంది. ఇలాంటివి సహజం.. పట్టించుకోవద్దు అని మీకు మీరే చెప్పుకొంటూ మనసును స్థిమితపరుచుకోండి. వారి మాటలపై కాక మీ బంధంపై దృష్టి పెట్టండి.

❖ గతం గతః ఇది పాత బంధానికీ వర్తిస్తుంది. 'వద్దు' అనుకున్నాక దాని గురించి ఆలోచించొద్దు. ఆ వ్యక్తి గురించిన ప్రస్తావనా వద్దు. బాధైనా, జ్ఞాపకమైనా అతని గురించి చర్చించొద్దు. ఎంత గొప్ప భావాలున్న వ్యక్తికైనా అది అన్నిసార్లూ మింగుడు పడదు. పాత జీవితాన్ని, మనిషినీ వదిలేశా అని నిర్ణయించుకున్నాకే కొత్త వ్యక్తిని స్వాగతించండి లేదంటే ఇద్దరికీ అశాంతే.

❖ రెండో బంధంలోకి అడుగు పెడదా మనుకోగానే ఎదుటివారిని మెప్పించాలని మిమ్మల్ని మీరు మార్చుకోవడంపై దృష్టి పెట్టొద్దు. అవతలి వ్యక్తిని గమనించండి. మీకు ఎంతవరకూ సరిపోతారో చూసుకోండి. ఎక్కడెక్కడ సర్దుకుపోవాలో అంచనా వేసుకోండి. పర్లేదు. కలిసి నడవొచ్చు అన్నాకే నిర్ణయం తీసుకోండి. దీనికి సమయం పడుతుంది. అది మీకు మీరు కచ్చితంగా ఇచ్చుకోండి. అప్పుడు తర్వాత బాధ పడాల్సిన పనుండదు. ❑

**చెలి చిట్కా**

పులిహోర కోసం అన్నం వండుతున్నప్పుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది. ❑

# తరగడం తేలిక !



జ్యూసులు, సలాడ్లు.. ఇతరత్రా వంటకాల్లో అలంకరణ కోసం, రుచికోసం డ్రైఫ్రూట్స్ వాడకం బాగా పెరుగుతోంది. అయితే వీటిని సన్నగా పలుకుల్లా తరగడం అంత సులభం కాదు. చాకుతో తరగాలంటే చాలా ఓపిక ఉండాలి. ఏ మాత్రం అశ్రద్ధగా ఉన్నా వేళ్లు తెగుతాయి. మనకా కష్టం లేకుండా చేసేందుకు మచ్చిన పరికరమే డ్రైఫ్రూట్ స్లైసర్. సన్నగా గొట్టంలా ఉన్న ఈ పరికరంలో బాదం, జీడిపప్పులు వంటి వాటిని వేసి, అటూ ఇటూ తిప్పితే చాలు. సన్నని పలుకులు క్షణాల్లో సిద్ధమవుతాయి. ❑

# చినుకుల్లో పకోడీ రుచులు

వర్షంలో వేడివేడి పకోడీలు ఉంటే? ఆహా ఇంతకు మించిన కాంబినేషన్ ఏముంటుంది చెప్పండి. అలాగని ఎప్పుడూ ఒకేరకం తినలేం కదా. అందుకే కాస్త భిన్నంగా ఆలోచించి, ఇలాంటి వెరైటీ పకోడీలని ప్రయత్నించి చూడండి. రుచి, పోషకాలని సొంతం చేసుకోండి.

## వాక్కా చైనీస్ పకోడా...



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-900గ్రా. షెజువాన్ సాస్-3 చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి- చెంచా, వెల్లుల్లి పలుకులు- రెండు చెంచాలు, తరిగిన ఉల్లికాడలు-రెండు చెంచాలు, సోయాసాస్-రెండు చెంచాలు, ఉప్పు- రుచికి తగినంత, కొత్తిమీర తరుగు-పావుకప్పు, మొక్కజొన్న పిండి-అరకప్పు, మైదా-అరకప్పు, నీళ్లు-కప్పు, బేకింగ్‌సోడా-చెంచా, నూనె తగినంత.

**తయారీ :** శుభ్రం చేసిన చికెన్‌ని చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. ఇలా అయితే త్వరగా వేగుతాయి. వీటికి షెజువాన్ సాస్, పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి పలుకులు, ఉల్లికాడలు తరుగు, సోయాసాస్, ఉప్పు, కొత్తిమీర వేసి కలపాలి. సమయం ఉంటే రాత్రంతా మారినేట్ చేసి పెట్టు కోవచ్చు. వేయించడానికి ముందు మొక్కజొన్నపిండి, మైదా తగినన్ని నీళ్లు వేసి కలపాలి. పకోడీలు వేయడానికి ముందు మాత్రమే బేకింగ్ సోడా వేసుకోవాలి. ఆ తర్వాత నూనెలో చిన్నచిన్న పకోడీల్లా వేయించుకోవడమే ఎంత ఎక్కువ సేపు మారినేట్ చేసి ఉంచితే ముక్కకి ఉప్పు కారం అంతబాగా పట్టి రుచిగా ఉంటాయి.

## కార్న్‌పకోడీ..



**కావాల్సినవి :** స్వీట్‌కార్న్-రెండు కప్పులు, ఉల్లిపాయ, ఒకటి, సెనగపిండి-కప్పు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, పసుపు-పావు చెంచా, కారం-అర చెంచా, అల్లం, వెల్లుల్లి పేస్ట్-అరచెంచా, చాట్ మసాలా-పావు చెంచా, ఇంగువ-చిటికెడు, కరివేపాకు-రెబ్బ, ఉప్పు-తగినంత, నూనె-సరిపడ.

**తయారీ :** ఉడికించిన మొక్కజొన్న గింజలు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు. వీటిని మిక్సీలో కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. దీనికి సెనగపిండి, బియ్యప్పిండి, పసుపు, కారం,చాట్‌మసాలా, అల్లంవెల్లుల్లి పేస్ట్, ఇంగువ, ఉప్పు, కరివేపాకు వేసి నీళ్లు వేయకుండా ఈ మిశ్రమాన్ని కలపాలి. పచ్చగా అనిపిస్తే కాస్త సెనగపిండి కలపొచ్చు. తగినంత నూనెలో పకోడీలు వేయించుకోవడమే. ఇవి కరకరలాడుతూ చాలా రుచిగా ఉంటాయి.

## మొలకల పకోడి



**కావాల్సినవి :** మొలకొచ్చిన పెసలు-ఒకటింపావు కప్పు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, పుదీనా తరుగు-రెండు చెంచాలు, వెల్లుల్లిపేస్-పావుచెంచా, అల్లంముద్ద-పావుచెంచా, పచ్చిమిర్చి పేస్ట్-అరచెంచా, ఉప్పు, నూనె- తగినంత, కొత్తిమీర తరుగు-చెంచా, ఉల్లిపాయముక్కలు-పావుకప్పు.

**తయారీ :** పెసలని రాత్రంతా నానబెట్టి.. వస్త్రంలో మూటకడితే సాయంత్రానికి మొలకలొస్తాయి, వీటిని కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి, పుదీనా తరుగు, కొత్తిమీర తరుగు, ఉప్పు, అల్లంవెల్లుల్లి పచ్చిమిర్చి పేస్ట్, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని నీళ్లు ఎక్కువ వేయకుండాకలపాలి. తగినంత నూనెలో వేయించుకుంటే కరకరలాడే మొలకల పకోడీలు సిద్ధం.

## సోయా పకోడా..



**కావాల్సినవి :** సోయాచంక్స్ రెండు కప్పులు, నీళ్లు-2 కప్పులు, పచ్చిమిర్చి-మూడు, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు-ఐదు, కారం-2 చెంచాలు, ధనియాల పొడి-చెంచా, పసుపు-అర చెంచా, గరంమసాలా-అర చెంచా, ఉప్పు-తగినంత, చాట్‌మసాలా-చెంచా, పెరుగు-మూడు చెంచాలు, మొక్కజొన్నపిండి-మూడు చెంచాలు, మైదా-మూడు చెంచాలు, తరిగిన కొత్తిమీర-చెంచా, నూనె-వేయించడానిక సరిపడా.

**తయారీ :** ఒక పాన్‌లో రెండుకప్పుల నీళ్లు తీసుకుని సోయాచంక్స్ వేసి రెండు నిమిషాలపాటు ఉడికించుకోవాలి. చల్లారాక వడకట్టి సోయాచంక్స్‌లోని ఎక్కువగా నీళ్లని పిండేయాలి. పచ్చిమిర్చి, అల్లం, వెల్లులను వేసి కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని సోయాచంక్స్‌లో వేసి, కారం, ధనియాలపొడి, పసుపు, గరంమసాలా, ఉప్పు, చాట్‌మసాలా, పెరుగు, మొక్కజొన్నపిండి, మైదా, కొత్తిమీర తరుగు వేసి బాగా కలపాలి. చివరిగా కొద్దిగా ఫుడ్‌కలర్ వేసుకోవాలి. స్టౌ వెలిగించి కడాయిలో నూనె పోసి వేడెక్కాక సోయా మిశ్రమాన్ని చిన్న చిన్న పకోడీల్లా వేసుకోవడమే. టొమాటోసాస్‌తో తింటే చాలా బాగుంటాయి.

## మెంతి పకోడీ ...




**కావాల్సినవి :** మెంతాకు-ముప్పావుకప్పు, సెనగపిండి-కప్పు, కొత్తిమీర తరుగు-పావుకప్పు, పచ్చిమిర్చి- మూడు, నిలవునా, సన్నగా తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పసుపు-పావుచెంచా, ఇంగువ -పావుచెంచా, ఉప్పు-రుచికి తగినంత, నూనె-వేయించడానికి సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో కాడల్లేకుండా తరిగిన మెంతికూర, సెనగపిండి, కొత్తిమీర, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లిపాయలు, పసుపు, ఇంగువ, ఉప్పు అవసరమైతే కొద్దిగా కారం వేసుకుని ఈ మిశ్రమాన్ని నీళ్లు పోసుకుంటూ మరీ జారు కాకుండా కలపాలి. స్టౌ మీద కడాయి పెట్టి నూనె పోసుకుని, వేడెక్కాక అందులో పిండిని కావాల్సిన సైజులో పకోడీల్లా వేసుకోవాలి. వీటిని గ్రీన్ చట్నీతో తింటే రుచి అదిరిపోతుంది. ❑

# దేవుడి శిక్ష నుంచి తప్పించుకోలేరు..

**అంతర్వాణి**

'**అన్యాయము చేయువాడు** ఇంకను అన్యాయమే చేయనిమ్ము, అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడుగాను యుండనిమ్ము, నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్మి, పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము, ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది' (ప్రకటన 22:11,12). గత మేనెల మొదటివారంలో మణిపూర్‌లో ఇద్దరు మహిళలను దిగంబరంగా ఊరేగించి, వారిలో ఒక మహిళపై సామూహిత అత్యాచారానికి పాల్పడ్డారు. అడ్డొచ్చిన మహిళ తండ్రి, సహోదరుడిని సైతం హతమార్చారు. ఈ ఉదంతానికి సంబంధించిన ఒక వీడియో ఇటీవల సోషల్‌మీడియాలో రావడంతో దేశమంతా ఈ సంఘటనపై నిరసనలు జరుగుతున్నాయి. ఆ దారుణానికి పాల్పడిన వారిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వీడియో బయటికి రావడంతో నలుగురిని అరెస్టు చేసినట్లు అక్కడి పోలీసులు చెబుతున్నారు. గత మూడునెలలుగా మణిపూర్‌లో మైతీస్, కుకీస్, నాగాల మధ్య జాతుల విబేధాలతో హింసలు జరుగుతున్నాయి. ఇందులో అధికంగా నష్టపోయింది కుకీస్, నాగాలు. మైతీస్ 53శాతం ప్రజలు ఉండగా, కుకీస్, నాగాలు 40శాతం, మిగిలినవారు ముస్లిములు ఉన్నారు. నాగాలు, కుకీస్‌లు ఎస్టీలకు సంబంధించిన వారుమాత్రమేకాక వీరంతా ఇచ్చుమిచ్చు క్రైస్తవులుగా చలామణి అవుతున్నవారే. మైతీస్‌లను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు మణిపూర్ కోర్టులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. దీంతో గొడవలకు ఆజ్యం పోసినట్లుగా అయ్యింది. మైతీస్‌లు కుకీలు, నాగాలపై దాడులకు పాల్పడుతూ, వారి గృహాలను, చర్చిలను తగులబెడుతున్నారు. ఇద్దరు మహిళలపై చేసిన దాడులకు ప్రపంచమే నివ్వెరపోయేలా చేసింది. సిగ్గుతో తలదించుకునే విధంగా ప్రవర్తించిన తీరు, హృదయవిదారకం. దేవుడు ఎందుచేత మౌనంగా ఉన్నాడు అని చాలామంది ప్రశ్న. దేవుడి మౌనం వెనుక గొప్ప సంకల్పం, ప్రణాళికలు ఉన్నాయి. అన్యాయస్తులు, అపవిత్రులకు ఆయన తీర్పు తీర్చనై ఉన్నాడు. ఇలాంటి దారుణాలకు పాల్పడినవారిపై ప్రతీకార చర్యలకు మనం పూనుకోకూడదు. దేశంలో చట్టాలు, న్యాయస్థానాలు ఉన్నాయి. వీటి ద్వారా పోరాడవచ్చు. అంతిమంగా దేవుడే వారికి తీర్పుతీరుస్తాడు. జాతుల అహంకారంతో విర్రవీగేవారిని దేవుడు గమనిస్తున్నాడు. 'కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము' (రోమా 12:21). 'యెహోవా మనకు న్యాయాధిపతి, యెహోవా మన శాసనకర్త, యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును' (యెషయా 33:22) ఇలా చెప్పడం తేలిక, కాని భరించడం మాత్రం చాలాకష్టమే. బాధిత మహిళలకు జరిగిన అన్యాయం చాలా పెద్దది. వారిని నగ్నంగా వీధుల్లో తిప్పి, దాదాపు వందమంది పురుషులు వారిని చుట్టుముట్టి, అవమానించిన తీరు సిగ్గుచేటు. వారెంతటి మానసిక క్షోభకు గురై ఉంటారో ఊహించడం కూడా కష్టమే! తమకు అమ్మలు, అక్కచెల్లెళ్లు ఉన్నారనే వాస్తవాన్ని మర్చిపోయి, ఈ దారుణాలకు పాల్పడ్డారు. దేవుడి ఉగ్రత నుంచి ఎవరూ తప్పించుకోలేరు.



-పి.వాణిపుష్ప

# అందానికి మేలు చేసే గుడ్డు

గుడ్డు సంపూర్ణ పోషకాహారమనే విషయం మనకు తెలిసిందే. ఇందులో ప్రొటీన్లతో పాటు ఇతర పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ సంపూర్ణ ఆరోగ్యానికే కాదు. అందానికీ ఎంతో మేలు చేస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు.

- గుడ్డులోని తెల్లసొనను ముఖంపై పూతలా వేయడం వల్ల వయసు పెరిగే కొద్దీ ముఖ్యంపై వచ్చే ముడతలు, సన్నటి గీతలు రాకుండా ఉంటాయి. ఇలా చేయడం వల్ల చర్మం బిగుతుగా మారుతుంది. వారంలో రెండుసార్లు ఈ పూత వేసుకోవడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.
- కళ్ల కింద వాపును తగ్గించాలంటే గుడ్డలోని తెల్లసొనతో కంటి కింది భాగాన్ని నెమ్మదిగా మర్దన చేయాలి. అలా కాసేపు ఉంచి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత అక్కడ కొబ్బరినూనె రాయాలి. ఇలా తరచూ చేయడం వల్ల కంటి కింది వాపు క్రమంగా తగ్గుతుంది.
- గుడ్డులోని తెల్లసొనలో రెండుమూడు చుక్కల టీట్రీ ఆయిల్ వేసి మొటిమలు ఉన్న ప్రాంతంలో నెమ్మదిగా రాయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, వాటివల్ల వచ్చే మచ్చలు తగ్గిపోతాయి. అంతేకాదు జిడ్డు చర్మం ఉన్న వారు ఇలా చేయడం వల్ల చర్మంపై ఉడే జిడ్డు అదుపులో ఉంటుంది.
- ముందుగా గోరుమెచ్చటి నీటితో ముఖ్యం కడుక్కొని తెల్లసొన రాయాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మరంధ్రాలు శుభ్రపడతాయి. ❑

## కోహ్లీని కలిసి డిసిల్వ తల్లి భావోద్వేగం

**ట్రినిడాడ్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీకి ప్రపంచ వ్యాప్తంగా కోట్లలో ఫ్యాన్స్ ఉన్నారు. కోహ్లీని చూసేందుకే ఫ్యాన్స్ ఎంతోమంది వస్తారు. వెస్టిండీస్‌లోపర్యటిస్తున్న భారత్‌జట్టులో కోహ్లీని కలిసేందుకు వెస్టిండీస్ వికెట్‌కీపర్ తల్లి వచ్చి ఒక్కసారిగా ఉబ్బితబ్బిబ్బయిపోయింది. రెండో రోజు ఆటపూర్తయిన తర్వాత భారత ఆటగాళ్ల హోటల్‌కు వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా డిలిల్వా తల్లి కోహ్లీని కలిసారు. చాలాసేపటినుంచి విరాట్‌ను కలిసేందుకు ఎదురుచూసిన ఆమె కోహ్లీనిచూడగడానే భావోద్వేగానికి లోనయింది.

వికెట్‌కీపర్ డిసిల్వ తల్లి కూడా కోహ్లీకి వీరాభిమాని. డిసిల్వ మాట్లాడుతూ మా అమ్మ విరాట్‌నుచూసేందుకు మ్యాచ్‌కు వస్తున్నానని చెప్పింది. ఒక్కసారిగా షాక్‌అయ్యానని కానీ మా అమ్మ విరాట్‌ను చూసేందుకు వస్తున్నదనిగుర్తించినట్లు డిసిల్వా చెప్పాడు. కోహ్లీ రెండో రోజు మ్యాచ్‌ముగిసిన



తర్వాత హోటల్‌కువెళుతుండగానే డీసిల్వ తల్లికనిపించింది. ఆమెను చూడగానే కోహ్లీ ఆమెను హత్తుకుని ఆత్మీయంగా మాట్లాడాడు. విరాట్‌ను హత్తుకుని డిసిల్వ తల్లి ఒకింత భావోద్వేగానికి గురయింది.

ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. తాను కోహ్లీని చూసేందుకు ఇక్కడకు వచ్చానని, ఆతడిని కలవడం ఇదే మొదటిసారి అని మంచి మనసున్న వ్యక్తి అని నా కొడుకు డిసిల్వ కూడా విరాట్‌నుంచే నేర్చుకుంటాడని ఆమె ఆకాంక్షించింది.




## డ్రాగా ముగిసిన మహిళల వన్డేసిరీస్

**మీర్పూర్:** బంగ్లాదేశ్‌లోపర్యటిసున్తున్న భారత మహిళల జట్టు గెలిచే మ్యాచ్‌లో బోల్తాపడింది. సిరీస్‌ను గెలిచేచోట మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో డ్రాగా ముగించింద.ఇ స్థాయికి తగిన ప్రదర్శన చేయలేక వన్డే సిరీస్‌ను గెలవలేకపోయింది. వంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్ మూడో వన్డేలో స్వల్పలక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. చివరిలో స్వల్ప వ్యవధిలోనే వికెట్లు కోల్పోయి విజయానికి అడుగుదూరంలో నిలిచి మ్యాచ్‌ను టై చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 225 పరుగులుచేసింద.ఇచోపెనర్ ఫర్జానా హక్ 107,మరో ఓపెనర్ షమీమా సుల్తానా 52 అర్ధసెంచరీతోరాణించారు. భారత బౌలర్లలో స్నేహ్‌రాణా రెండు, దేవికా వైద్య ఒక వికెట్‌తీసారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. 32 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయింది. ఈదశలో స్మృతి మంధాన 59, హర్లీన్ డియోల్ 77 పరుగులతో రాణించింది. ఇద్దరూ మూడో వికెట్‌కు 107 పరుగులుజోడించారు.జట్టుస్కోరు 139 వద్ద మూడో వికెట్‌గా మందాన వెనుదిరిగింద.ఇ తర్వాత వచ్చిన హర్మన్‌ప్రీత్‌కౌర్ 14పరుగులేచేసి క్రీజును వదిఇంది. అయితే టీమిండియా స్కోరు 171/4గా ఉన్న సమయంలో వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. అప్పటికే భారత జట్టు విజయానికి కావాల్సింది 55 పరుగులే. అయితే వర్షం తర్వాత మ్యాచ్‌లో వరుస వికెట్లు నష్టపోయింది. తొమ్మిది ఫోర్లతో 77 పరుగులుచేసిన హర్లీన్ డియోల్ జట్టు స్కోరు 191 వద్ద రనౌట్ అయింది. ఆవెంటనే దీప్తిశర్మ కూడా పెవిలియన్ బాటపట్టింది. 46 ఓవర్లుముగిసేసరికి భారత్ 216/6తో నిలిచింద.ఇ నాలుగు వికెట్లు చేతిలో ఉండటం విజయానికి కావాల్సింది పది పరుగులేకావడం క్రీజులో జెమీమా రోడ్రిగ్స్ ఉండటంతో శిబిరం విజయంపై ధీమా ఉంది. కానీ ఈదశలో బంగ్లాదేశ్ అద్భుతంగా పుంజుకుంది. రబేయా ఖాన్‌వేసిన 47వ చివరి బంతికి అమంజోత్‌కౌర్ పది పరుగులతో ఔట్ అయింది. నహీదా అక్తర్‌వేసిన తర్వాత ఓవర్‌లో స్నేహ్‌రాణా, దేవికా వైద్య డకౌట్ అయ్యారు. మ్యాచ్ ఆతిథ్య బంగ్లాదేశ్ చేతికి వెళ్లిపోయింది. 217 పరుగులకు టీమిండియా 9 వికెట్లు నష్టపోయింది. విజయానికి మూడు పరుగులు అవసరం కాగా తొలిరెండు బంతులకు రెండు సింగిల్స్ వచ్చాయి. మూడో బంతికి మేఘనా క్యాచౌట్ కావడంతో బంగ్లాదేశ్‌చేసిన 225 పరుగులవద్దే భారత్ ఆలౌట్ అయింది. 34 పరుగుల వ్యవధిలోనే చివరికి ఆరువికెట్లు నష్టపోయింది. ఈమ్యాచ్‌ను వన్డేసిరీస్‌ను గెలిచే ఛాన్స్ వదులుకోవాల్సి వచ్చింది. సూపర్‌ఎఓవర్ లేకుండానే అంపైర్లు మ్యాచ్‌ను టైగా ప్రకటించారు. టి20 సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న భారత వమిళాజట్టు వన్డేసిరీస్‌ను 1-1తో డ్రాచేసుకుంది.

### ఎమర్జింగ్ ఆసియా టోర్నీలో

## పాక్ వర్సెస్ భారత్ ఫైనల్స్



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియా కప్‌ఓ 2023 సెమీఫైనల్‌లో గెలిచి భారత్‌ఏజట్టు ఫైనల్‌కు వచ్చింది. ఈటోర్నీలో సెమీఫైనల్ మ్యాచ్‌తో కలిసి నాలుగు మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించింది. తొలిమ్యాచ్‌లో యుఎఇపై ఎనిమిదివికెట్లు, రెండో మ్యాచ్‌లో నేపాల్‌పై తొమ్మిది వకిఎట్లతేడాతో గెలిచింది. లీగ్‌దశలో చివరిదైన మూడో మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింద.ఇ తాజాగా జరిగినసెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది.ఇపుడు కొలంబో వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన బంగ్లాఏజట్టు భారత్‌ను బ్యాటింగ్‌కు పిలిచింది. గత మ్యాచ్‌లో అజేయ సెంచరీతోమెరిసిన సాయిసుదర్శన్ బ్యాటింగ్‌ను ప్రారంభించి అదే ర్యాలీ కొనసాగించలేక పోయాడు. జట్టుస్కోరు 29పరుగులవద్దనే సాయిఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ 34 పరుగులతో పర్వాలేదనిపించాడు. అయితే తర్వాత వచ్చిన బ్యాటర్లలో కెప్టెన్‌యశ్‌ధుల్‌మినహా 667 పసరుగులు చేసాడు. ఆతడు మినహా ఎవ్వరూ రాణించలేకపోయారు. లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ జట్టు తనసత్తాఉ చూపించలేకపోయింది. 34.2 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌట్ అయింది. అర్ధసెంచరీతోరాణించిన ఏజట్టు కప్టెన్ యశ్‌ధుల్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది.



## రీఎంట్రీకి సిద్ధమవుతున్న క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయి రికవరీ అవుతున్న కీలక ఆటగాళ్ల మెడికల్ ఫిట్‌నెస్ అప్‌డేట్‌ను బిసిసిఐ సేకరించింది. జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎల్‌రాహురల్, శ్రేయస్ అయ్యర్, రిషబ్‌పంత్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించింది.బుమ్రా, ప్రసిద్‌లు పూర్తిగా కోలుకున్నారని, బౌలింగ్‌కూడా ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. బెంగళూరులోని ఎన్సీయే మెడికల్ టీమ్ వీరి ఫిట్‌నెస్‌ను నిర్ధారిస్తుందని బిసిసిఐ తెలిపింది. గత ఏడాది డిసెంబరులో రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ ప్రస్తుతం రికవరీ అవుతున్నాడు. 8నఎలలుగా క్రికెట్‌కు దూరం అయిన పంత్ ఇపుడు వేగంగా కోలుకుంటున్నాడు. ఎన్సీయేలోని క్రికెట్ అకాడమీలో ఉన్న 25 ఏళ్ల పంత్ బ్యాటింగ్ వికెట్‌కీపింగ్‌చేస్తున్నట్లు తెలిపింది. ఆతని కోసం ప్రత్యేకంగా సిద్ధంచేసిన స్ట్రెన్త్, ఫ్లెక్సిబిలిటీ, రన్నింగ్‌ప్రోగ్రామ్‌ను పంత్ ఫాలో అవుతున్నాడు. ప్రపంచకప్‌నాటికి మైదానంలోకి రాగలడా అన్నదే సందేహం. ఇక పేస్ హార్స్‌గా పేరున్న బుమ్రా పూర్తిగా కోలుకున్నట్లేనని బిసిసిఐ చెపుతోంది. రోజుకు ఎనిమిదినుంచి పది ఓవర్లుప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. ఐర్లాండ్ సిరీస్‌నాటికి బుమ్రాను సిద్ధంచేయాలనిచూస్తోంది. తొడకండరాలగాయంతో ఐపిఎల్ సీజన్‌నుంచి వెళ్లిపోయిన కెఎల్‌రాహుల్ సర్జరీ తర్వాత ఇపుడు ఎన్సీయేలో ఉన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేస్తున్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో రాహుల్ అవసరం ఎక్కువ ఉన్నందునఆతడి ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టింది. ఇక బుమ్రాతోపాటు ప్రసిద్‌కృష్ణ కూడా పూర్తిస్థాయిలో కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బౌలింగ్‌ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది.

## రెండోటెస్ట్ మూడోరోజు వర్షం అంతరాయం

### 352 పరుగుల ఆధిక్యంతో టీమిండియా

**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్‌తోజరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్‌మూడో రోజుకు వర్షం అంతరాయం కలిగించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరకుగులకు ఆలౌట్ అయింద.ఇ దీనితో ఆతిథ్య జగ్టు బ్యాటింగ్‌కు దిగింద.ఇ ఓవర్‌నైట్ స్కోరు 86/1తో మూడోరోజు ఆటను కొనసాగించింది. క్రీజులో బ్రాత్‌వైట్(37) మెకంజీ(14)పరుగులతో క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం విండీస్ 352 పరుగుల వెనుకంజలో ఉంది. ఉనద్కత్ బౌలింగ్‌లో విజృంభిస్తున్నాడు. విండీస్ బ్యాటింగ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు 20నిమిషాలు ముందుగానే లంచ్‌బ్రేక్‌ప్రకటించారు. మెకంజీ ఔట్ అయిన సమయంలోనే వర్షం రావడంతో ఆటగాళ్లు మైదానం వీడారు. ప్రస్తుతం ఆతిథ్యజట్టు రెండు వకిఎట్ల నష్టానికి 117 పరుగులుచేసింది. 321 పరుగులు వెనుకంజలో ఉంది. అరంగేట్రం మ్యాచ్‌లోనే ముకేశ్‌కు తొలి వికెట్ దక్కింది. 14 పరుగుల వ్యక్తిగత ఓవర్‌నైట్‌స్కోరుతో బ్యాటింగ్‌చేస్తున్న మెకంజీ 32 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. ముకేష్ వేసిన 52వ ఓవర్‌లో నాలుగోబంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌కు క్యాచౌట్ అయ్యాడు. ముకేష్‌కుమార్ వేసిన 48వ ఓవర్ మెయిడిన్ అయింది.49వ ఓవర్‌లో సిరాజ్‌వేసిన బంతి నోబాల్ కావడంతో అదనంగా నాలుగు పరుగులొచ్చాయి.

## గరిష్ఠస్థాయికి బియ్యం ధరలు

**న్యూఢిల్లీ, జులై 22:** ప్రపంచంలో అతిపెద్ద బియ్యం సరఫరాదారుగా ఉన్న భారత్ పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచేందుకు ఎగుమతులను నిషేధించింది. ఈ కారణంగా ప్రపంచంలోని చాలా దేశాల్లో బియ్యం ధరలు ఆకాశాన్నంటాయి. ముఖ్యంగా అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఈ ప్రభావానికి గురయ్యాయి. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో 40శాతం వాటా కలిగి ఉన్న ఇండియా ఎగుమతులను నిలిపివేయడంతో ధరలు గరిష్టస్థాయికి చేరాయి. ఒక మెట్రిక్ టన్ను ధరలు కనిష్టంగా 50 డాలర్లు నుంచి 100 డాలర్లు ఎక్కువ ఉండవచ్చని సింగపూర్‌కు చెందిన అంతర్జాతీయ వ్యాపార సంస్థల్లో ఒక వ్యాపారి వెల్లడించారు. కాగా ఈ ధరలు ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది ముున్ముందు తెలియాల్సి ఉందని మరొకరు అభిప్రాయపడ్డారు. బియ్యం ఎగుమతులను నిషేధించాలని భారతదేశం తీసుకున్న నిర్ణయం ప్రపంచ గోధుమ మార్కెట్‌లో బలమైన లాభాలను తీసుకువస్తోంది. ఈ కారణంగానే గోధుమ ధరలు కూడా ఈ వారంలో 10 శాతం కంటే ఎక్కువ పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచంలోని దాదాపు 3 మిలియన్‌ల కంటే ఎక్కువ మంది వరి మీద ఆధారపడి జీవిస్తున్నారు. సుమారు 90 శాతం నీటి ఆధారంగా పెరిగే ఈ పంట దాదాపు ఎక్కువ భాగం ఆసియా ఖండంలో ఉత్పత్తవుతుంది. ఇక ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఎగుమతిదారు అయిన థాయ్‌లాండ్, కొత్త ఒప్పందాలపై సంతకం చేయడానికి ముందు



ధరలను తెలుసుకోవడానికి సరఫరాదారులు వేచి ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే చాలా దేశాల్లో బియ్యం ధరలు అమాంతం పెరుగుతున్నాయి. వియాత్నం, సింగపూర్ వంటి దేశాల్లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.

## గూగుల్ ఉద్యోగుల జీతాల జాబితా లీక్ !

**వాషింగ్టన్, జులై 22:** ప్రపంచంలో ఎక్కువ శాలరీలు అందిస్తున్న సంస్థల్లో ఒకటి గూగుల్. చాలా మందికి ఈ విషయం తెలిసే ఉంటుంది. అయితే ఇప్పుడు తాజాగా లీక్ అయిన ఒక డేటా ప్రకారం, గూగుల్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్యాకేజ్ వంటి వివరాలు వెల్లడయ్యాయి. దీని గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం. నివేదిక ప్రకారం సంస్థ తన ఉద్యోగుల సగటు వేతనం 2022లో సుమారు 2,79,802 డాలర్లు అని తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఒక్కో ఉద్యోగి సుమారు రూ.2.30 కోట్లు వేతనంగా పొందుతున్నట్లు తెలిసింది. అదే సమయంలో 2022లో గరిష్ట ప్రాథమిక జీతం 7,18,000 డాలర్లుగా ఉంది. ఇండియన్ కరెన్సీ ప్రకారం ఇది సుమారు రూ.5.90 కోట్లు. అంటే ఉద్యోగి గరిష్ట వార్షిక వేతనం సుమారు రూ.6 కోట్లు వరకు ఉంటుంది. గూగుల్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఎక్కువ జీతం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఇంజినీరింగ్ మేనేజర్, డైరెక్ట్ సేల్స్ ఇలా మొదలన వారు ఉన్నారు. ఎక్కువ శాలరీ తీసుకున్న ఉద్యోగులు ఇంజినీరింగ్ మేనేజర్ రూ.3.28 కోట్లు, ఎంటర్‌ప్రైజ్ డైరెక్ట్ సేల్స్ రూ.3.09కోట్లు, లీగల్ కార్పొరేషన్ కౌన్సిల్ రూ.2.62 కోట్లు, సేల్స్ స్ట్రాటజీ రూ.2.62 కోట్లు, యుఎక్స్ డిజైన్ రూ.2.58 కోట్లు, గవర్నమెంట్ అఫైర్స్ అండ్ పబ్లిక్ పాలసీ రూ.2.56 కోట్లు, రీసర్చ్ సైంటిస్ట్ రూ.2.53 కోట్లు, క్లౌడ్ సేల్స్ రూ.2.47కోట్లు, ప్రోగ్రాం మేనేజర్ రూ.2.46 కోట్లుగా ఉన్నాయి.




## భారత్ కంపెనీల్లో తగ్గిన పిఇ పెట్టుబడులు

**ముంబై, జులై 22:** భారత్ కంపెనీల్లో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ కేపిటల్ పెట్టుబడులు (పిఇ, విసి) ప్రస్తుత యేడాది తొలి ఆరు నెలల్లో 23శాతం మేర తగ్గి 27.5 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. విలువపరంగా చూస్తే గతేడాది ద్వితీయ ఆరు నెలల కాలంలోని పెట్టుబడులు 20.6 బిలియన్ డాలర్లతో పోలిస్తే 33శాతం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది తొలి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడులు 35.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వివరాలను పరిశ్రమ మండలి అయిన ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేటివ్ కేపిటల్ అసోసియేషన్ (ఎవిసిఎ), కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా విడుదల చేశాయి. ఈ యేడాది మొదటి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడుల లావాదేవీలు క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే సంఖ్యాపరంగా 44 శాతం తగ్గాయి. మొత్తం 427 లావాదేవీలు నమోదయ్యాయి. మొత్తం మీద పిఇ, విసి పెట్టుబడుల ధోరణి సానుకూలంగానే ఉందని, ముఖ్యంగా స్టార్టప్‌ల్లోకి పెట్టుబడులు తగ్గినట్లు ఇవై పార్ట్‌నర్ వివేక్ సోని తెలిపారు. పిఇ, విసి సంస్థలు ఈయేడాది ఆరు నెలల్లో 10.2 బిలియన్ డాలర్లను సమీకరించాయి. ఇది రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులకు మద్దతుగా నిలుస్తుందని ఈ నివేదిక తెలిపింది. నెలవారీగా చూస్తే పిఇ, విసి పెట్టుబడుల విలువ జూన్‌లో 3.1బిలియన్ డాలర్లుగా ఉందని, మే నెలతో పోలిస్తే 9 శాతం తక్కువని పేర్కొంది.




## రెండేళ్లలో ఇథనాల్ కలిసిన పెట్రోల్: ప్రధాని



**గోవా, జులై 22:** భారత్ ఈ యేడాది నుంచి 20శాతం ఇథనాల్ కలిసిన పెట్రోల్‌ను విడుదల చేయడం ప్రారంభించిందని, 2025 నాటికి దేశం మొత్తానికి అందు బాటులోకి తేవడమే తమ లక్ష్యం అని ప్రధాని నరేంద్రమోడీ శనివారం తెలిపారు. గోవాలో జరిగిన జి20 ఎనర్జీ. మినిస్టీరియల్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. సాంకేతిక అంతరాలను తగ్గించి, ఇంధన భద్రతను ప్రోత్సహించడంతో పాటు సరఫరా మార్గాలను మరింత మెరుగుపరచాలని మోడీ అన్నారు. గత 9 సంవత్సరాలలో 190 మిలియన్లకు పైగా కుటుంబాలను ఎల్‌పిజితో అనుసంధానం చేశాము. 2015లో ఎల్ఇడి లైట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశాం. సౌర, పవన విద్యుత్‌లో గ్లోబల్ లీడర్‌గా భారతదేశం ఉంది అని ప్రధాని మోడీ అన్నారు. ఈ నెల ప్రారంభంలో కేంద్ర పెట్రోలియం మంత్రి హార్‌దీప్ సింగ్ పూరి కూడా 2025 నాటికి దేశం మొత్తం ఈ20 పెట్రోల్‌ను రిటైల్ చేసే ప్రత్యేక ఇంధన స్టేషన్‌లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ20 ఇంధనం అనేది పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలిగి ఉండే మిశ్రమం. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం 2013-14లో 1.53 శాతం నుంచి మార్చి 2023 నాటికి 11.2 శాతానికి పెరిగిందని హార్‌దీప్ సింగ్ అన్నారు.

## ఇన్ఫోసిస్‌పై జీతాలు, లేఆఫ్‌ల ఎఫెక్ట్!

**ముంబై, జులై 22:** కరోనా మహమ్మారి భారతదేశంలో వ్యాపించినప్పటి నుంచి ఐటి పరిశ్రమ ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంది. ఈ ప్రభావం ఇప్పటికి కూడా అలాగే ఉండడం విశేషం. కొన్ని కంపెనీలు ఇప్పటికీ తమ ఉద్యోగుల వేతనాలను పెంచకపోగా, మరికొన్ని సంస్థలు ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. తాజాగా 'ఇన్ఫోసిస్' ఈ ఆర్థిక సంవత్సరం త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఇందులో చాలా మంది ఎంప్లాయీస్ సంస్థను వీడి వెళ్లినట్లు తెలిసింది. నిజానికి కరోనా తగ్గుముఖం పట్టిన తర్వాత ఐటి సంస్థలు కొంత ఊపిరి పీల్చుకోగలుగుతున్నాయి. ఈ కారణంగానే స్వల్ప లాభాలను పొందగలుగుతున్నాయి. ఇన్ఫోసిస్ నికర లాభం, ఆదాయం వంటివి మునుపటి కంటే కూడా కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ 2023 ఏప్రిల్-జూన్ సమయంలో ఏకంగా 6.940 మంది ఉద్యోగులు కంపెనీ నుంచి వెళ్లినట్లు నివేదికలు చెబుతున్నాయి. కాగా ప్రస్తుతం సంస్థలో 3,36,294 మంది ఉన్నట్లు తెలిసింది.

# వాణిజ్యం

## నాలుగో వారంలోనూ పెరిగిన చమురు ధరలు

**న్యూఢిల్లీ, జులై 22:** చమురు ధరలు 2శాతం పెరిగి వరుసగా నాలుగో వారంలో లాభాలను నమోదు చేశాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర 1.8శాతం పెరిగి బ్యారెల్ 81.07 డాలర్ల వద్ద స్థిరపడింది. దీంతో వారానికి 1.2శాతం లాభాన్ని నమోదు చేసింది. అయితే రాబోయే నెలల్లో చమురు సరఫరా పరంగా తీవ్ర కొరతను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రైస్ ఫ్యూచర్ గ్రూప్ విశ్లేషకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా సముద్ర కారిడార్ ఒప్పందం నుంచి రష్యా వైదొలిగినప్పటి నుంచి సరఫరా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికే ఆహార ఎగుమతుల విషయంలో విపత్కర పరిస్థితులు వచ్చే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ధాన్యం మార్కెట్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇది చమురు ఉత్పత్తులతో మిళితం చేయబడిన ఇథనాల్, జీవ ఇంధనాల సరఫరాను దెబ్బతీస్తుంది. రష్యా గ్రెయిన్ కారిడార్‌ను మూసివేయడం వల్ల చమురు, ఇతర వస్తువుల ఎగుమతులకు ప్రమాదాలు పెరుగుతాయని కూడా అన్నారు.



## 30 బీమా కంపెనీలపై ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ దర్యాప్తు

**న్యూఢిల్లీ, జులై 22:** ఇటీవల గుజరాత్‌లో బయటపడిన జిఎస్‌టి రిజిస్ట్రేషన్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో వేలాదిమంది అక్రమంగా ఐటి రిఫండ్ పొందినట్లు ఆదాయ శాఖ అధికారులు గుర్తించారు. తాజాగా మరో భారీ పన్ను ఎగవేతను గుర్తించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) ప్రకటించింది. దేశంలో ఆపరేట్ చేయపడుతున్న 30 బీమా కంపెనీలపై డిజిజిఐ విచారణ జరుపుతోంది. వాటిలో 15 సంస్థల్లో ఇప్పటికే దర్యాప్తు పూర్తిచేసింది. అయితే ఇటీవల వరకు జరిపిన ఇన్వెస్టిగేషన్లో దాదాపు 3,500 కోట్ల మేర ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ వ్యత్యాసాన్ని గుర్తించినట్లు పేర్కొంది. మిగిలిన 15 కంపెనీలకు నోటీసులు పంపే పనిలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ సహా 15 కంపెనీలు 2,350 కోట్లు జిఎస్‌టి ఎగవేసినట్లు నివేదించింది. వీటి నుంచి 700 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది. ఈ అవకతవకల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థలు కూడా ఉన్నట్లు పేర్కొంది. అయితే వాటి పేరును మాత్రం వెల్లడించలేదు. జిఎస్‌టి ఎగవేత విషయంలో దాదాపు 6 ఆన్‌లైన్ గేమ్ కంపెనీలపైన విచారణ జరుగుతున్నట్లు డిజిజిఐ అధికారి ఒకరు తెలిపారు. ఇవికాక ఇప్పటివరకు సుమారు 11,140 అక్రమ జిఎస్‌టి రిజిస్ట్రేషన్స్ గుర్తించినట్లు, వాటిపై చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. మొత్తం 60వేల ఎంటిటిలకు ఈ స్కాంలో భాగమైనట్లు చెప్పారు. తమ దర్యాప్తులో 15వేల కోట్ల బోగస్ క్లైమ్స్ కూడా గుర్తించినట్లు పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.